

చంద్రబాబు కల్తీ ప్రభుత్వాన్ని నడుపుతున్నారు'

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక



రాహుల్ గాంధీతో దిగిన ఫోటోలు కూడా ఏఐ అంటావా?

ప్రచురణ : కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 06 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజీలు : 08 ఆదివారం 01-03-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## వేట్లపాలెంలో భారీ పేలుడు.. 20 మంది మృతి, పులువురికి తీవ్ర గాయాలు



- కాకినాడ జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది.
- సామర్లకోట మండలంలోని వేట్లపాలెం పరిధిలో గోదావరి కాలువ సమీపంలో ఉన్న సూర్యశ్రీ ఫైర్‌వర్క్స్ బాణసంచా తయారీ యూనిట్‌లో శనివారం మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో ఆకస్మికంగా భారీ పేలుడు సంభవించింది.
- ఈ ఘటనలో 20 మంది ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.

కాకినాడ జిల్లాలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. సామర్లకోట మండలంలోని మిగతా 2లో

## రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్‌ను

# ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దుదాం

### రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్‌పై రేపు కడపలో కీలక సమావేశం

రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల నాయకులతో వైఎస్సార్సీపీ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి టెలికాన్ఫరెన్స్

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాయలసీమ జిల్లాలు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు చెందిన ముఖ్య నాయకులతో పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి శనివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాయలసీమ జిల్లాలు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు చెందిన ముఖ్య నాయకులతో పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి శనివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మిగతా 2లో

## మానవత్వం ఉన్న ప్రభుత్వం మాది..

# ఖర్చుకు వెనుకాడేది లేదు

### చికిత్స పొందుతున్నవారికి మెరుగైన వైద్యం అందిస్తున్నాం

రాజమండ్రి కల్తీ పాల ఘటనలో అస్వస్థతకు గురైన వారిలో 15 మందికి వైద్యం కొనసాగుతోందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు, కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు.

ప్రస్తుతం 11 మందికి వైద్యులు వెంటిలేటర్ పై డయాలసిస్ చికిత్స అందిస్తున్నారని మంత్రి తెలిపారు.



రాజమండ్రి కల్తీ పాల ఘటనలో అస్వస్థతకు గురైన వారిలో 15 మందికి వైద్యం కొనసాగుతోందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మిగతా 2లో

## ఆవిష్కరణల స్ఫూర్తికి నీరాజనం



- 14 ఏళ్లు పైబడిన బాలికల కోసం దేశవ్యాప్త హెచ్‌పీవీ టీకా కార్యక్రమం ప్రారంభం
- రాజస్థాన్‌లో పలు కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు శంకుస్థాపన
- 21,800 మందికి పైగా కొత్త ఉద్యోగులకు నియామక పత్రాల పంపిణీ

న్యూఢిల్లీ: భారత గడ్డపై విజ్ఞాన శాస్త్ర వైభవాన్ని చాటిచెప్పిన మహోన్నత ఘట్టం 'రామన్ ఎఫెక్ట్' ఆవిష్కరణకు గుర్తుగా శనివారం దేశవ్యాప్తంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా మిగతా 2లో

అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రూ.2,300 కోట్ల పెట్టుబడితో బ్లూ జెట్ హెల్త్ కేర్ పరిశ్రమ ఏర్పాటు

ఉత్తరాంధ్ర పారిశ్రామికాభివృద్ధిలో ఇది కీలక మైలురాయిగా అభివర్ణించిన మంత్రి లోకేశ్

పరిశ్రమ ద్వారా 1,750 మందికి ప్రత్యక్షంగా, 250 మందికి పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు

దేశంలోనే ప్రముఖ ఔషధ తయారీ కేంద్రంగా ఏపీని తీర్చిదిద్దే దిశగా అడుగులు

వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ఏకైక అజెండాగా ప్రభుత్వం పని చేస్తోందని వెల్లడి

చౌధరీ అస్లాం భాయ్.. ధురంధర్-2 కోసం ఎదురుచూస్తున్నా: నారా లోకేశ్

సంజయ్ దత్ ట్వీట్‌కు స్పందించిన మంత్రి నారా లోకేశ్

ఏపీపై మీ విజన్, స్పష్టత అద్భుతమన్న సంజయ్ దత్

మీకు ఎల్లప్పుడూ నా మద్దతు ఉంటుందని నటుడి హామీ

ధురంధర్ 2 సినిమాను ప్రస్తావిస్తూ లోకేశ్ రిప్లయ్

## మాటలకే పరిమితం కాకుండా

# గ్రౌండింగ్‌కే మా ప్రాధాన్యత

### ఏపీలో పెట్టుబడులకు మూడు బలమైన కారణాలు

### ఒక సంభాషణ నుంచి సాకారమైన ప్రాజెక్ట్

### ఎకనామిక్ హబ్‌గా ఉత్తరాంధ్ర

### 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం

### రూ.2,300 కోట్ల పెట్టుబడి - 2,000 మందికి ఉపాధి



పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ 'జీరో లిక్విడ్ డిశ్చార్జ్' వంటి అత్యాధునిక సాంకేతికతను ఇక్కడ వినియోగించనున్నారు. విశాఖ ఎకనామిక్ రీజియన్‌ను ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యమని లోకేశ్ స్పష్టం చేశారు.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో, ముఖ్యంగా ఉత్తరాంధ్ర అభివృద్ధి ప్రస్థానంలో మరో కీలక అడుగు పడింది. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం సీతపాలెం ఇండస్ట్రియల్ పార్క్‌లో ప్రముఖ ఫార్మా దిగ్గజం 'బ్లూ జెట్ హెల్త్ కేర్ లిమిటెడ్' (బీజేహెచ్‌ఎల్) గ్రీన్‌ఫీల్డ్ ఔషధ తయారీ యూనిట్‌కు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, ఈ ప్రాజెక్ట్ ఉత్తరాంధ్ర పారిశ్రామికాభివృద్ధిలో ఒక చారిత్రక మైలురాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, పరిశ్రమలు క్షేత్రస్థాయిలో ఏర్పాటయ్యేలా (గ్రౌండింగ్) తమ ప్రభుత్వం శ్రద్ధ వహిస్తోందని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడిదారులు తమ గమ్యస్థానంగా ఎంచుకోవడానికి ప్రధానంగా మూడు కారణాలు మిగతా 2లో

## చంద్రబాబు ప్రభుత్వ

# నిర్లక్ష్యం వల్లే వరుస మరణాలు

### ఏపీలో పాలు, నీళ్లు కూడా ప్రాణాంకతమే: జగన్

### బాణాసంచా ప్రమాదంపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి

### శ్రీకాకుళం, రాజమండ్రి ఘటనలతో డజనుకు పైగా మృతి చెందారని వెల్లడి

### గత 14 నెలల్లో 900 మందికి పైగా విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని ఆవేదన

### ప్రభుత్వం వెంటనే మేల్కొని చర్యలు చేపట్టాలని డిమాండ్



కాకినాడ జిల్లాలో జరిగిన బాణసంచా తయారీ కేంద్రం పేలుడు ఘటనపై మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారుఈ భారీ పేలుడు విషాదకరమని, తనను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. మృతుల కుటుంబాలకు తాను ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పేలుడు ధాటికి చుట్టుపక్కల ఇళ్లు ధ్వంసం కావడం అత్యంత విషాదకరమన్నారు. గాయపడిన వారందరికీ అత్యుత్తమ వైద్యం అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు మిగతా 2లో

## "ఆప్"ను అంతం చేసేందుకు స్వతంత్ర భారతంలో జరిగిన అతిపెద్ద రాజకీయ కుట్ర ఇది



ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో నిందితులందరినీ కోర్టు నిర్దోషులుగా ప్రకటించడంతో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రధాని మోదీ, అమిత్ షాల మీద తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో నిందితులందరినీ కోర్టు నిర్దోషులుగా ప్రకటించడంతో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ మిగతా 2లో

## 'యుద్ధాన్ని మీరు మొదలుపెట్టారు.. మేం ముగిస్తాం'



తమ భూభాగంపై ఇజ్రాయెల్, అమెరికా జరిపిన దాడులపై ఇరాన్ నిప్పులు చెరిగింది.

ఈ దాడులను తీవ్రంగా పరిగణిస్తున్నామని, తగిన సమయంలో గట్టి బుద్ధి చెబుతామని ఇరాన్ స్పష్టం చేసింది.

తమ భూభాగంపై ఇజ్రాయెల్, అమెరికా జరిపిన దాడులపై ఇరాన్ నిప్పులు చెరిగింది. ఈ దాడులను తీవ్రంగా పరిగణిస్తున్నామని, మిగతా 2లో

## బొత్స అస్వస్థతకు గురయ్యారని తెలిసి బాధపడ్డాను



- బొత్స త్వరగా కోలుకోవాలన్న పవన్ కల్యాణ్
- ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థన
- ఓ ప్రకటన విడుదల చేసిన డిప్యూటీ సీఎం
- వైసీపీ మాజీ మంత్రి, మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వార్తలు రావడం తెలిసిందే.

వైసీపీ మాజీ మంత్రి, మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో చికిత్స మిగతా 2లో

ప్రతీ బాలికకు HPV వ్యాక్సిన్ వేయించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు.

శనివారం విజయనగరం జిల్లా చీపురుపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.

HPV వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని మంత్రి సత్యకుమార్ తో కలిసి ప్రారంభించారు.

వ్యాక్సిన్ వేయించుకునేందుకు వచ్చిన బాలికలు, వారి తల్లిదండ్రులతో మాట్లాడి యోగ క్షేమాలను తెలుసుకున్నారు.

సీహెచ్ సీ చాలా శుభ్రంగా ఉంచారని సిబ్బందిని అభినందించారు.

గర్భాశయ క్యాన్సర్ రాకుండా బాలికలు ఈ వ్యాక్సిన్ వేసుకోవాలని సూచించారు.

ఒకసారి వ్యాక్సిన్ వేయించుకుంటే.. గర్భాశయ క్యాన్సర్ నుంచి జీవితాంతం రక్షణ లభిస్తుందని తెలిపారు.

## ఒకసారి వ్యాక్సిన్ వేసుకుంటే

# జీవితాంతం రక్షణ

### వేట్లపాలెం బాణాసంచా పేలుళ్లపై సీఎం చంద్రబాబు విచారం

### మంత్రులను, ఉన్నతాధికారులను ఘటనా స్థలానికి వెళ్లాలి

### ఆసుపత్రికి అడ్వైజరీ కమిటీని కూడా నియమించాలి

### క్యాన్సర్ రాకుండా రక్షణ కోసం ఈ వ్యాక్సినేషన్ ఇస్తున్నాం

ప్రమాదానికి కారణాలు... ప్రస్తుతం అక్కడ అందుతున్న సహాయక చర్యలపై ఆరా తీశారు. పెద్ద సంఖ్యలో బాణాసంచా తయారీదారులు ప్రాణాలు కోల్పోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు.



ప్రతీ బాలికకు HPV వ్యాక్సిన్ వేయించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. శనివారం విజయనగరం జిల్లా చీపురుపల్లి మిగతా 2లో

## రెడ్‌బుక్ పేరుతో ఏపీని సర్వ నాశనం చేస్తున్నారు



- ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు మంచివి కాదు
- రెడ్‌బుక్ పాలన పేరుతో అరాచకం
- "నన్ను 100 సార్లు జైలుకు పంపినా.. నాపై 1000 కేసులు పెట్టినా.. మా ఇంటి కుక్క కూడా లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగానికి భయపడదు" అని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత అంబటి రాంబాబు అన్నారు.

"నన్ను 100 సార్లు జైలుకు పంపినా.. నాపై 1000 కేసులు పెట్టినా.. మా ఇంటి కుక్క కూడా లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగానికి భయపడదు" అని మాజీ మంత్రి, మిగతా 2లో

## "ఆప్"ను అంతం చేసేందుకు స్వతంత్ర భారతంలో జరిగిన అతిపెద్ద రాజకీయ కుట్ర ఇది

అరవింద్ కేజ్రీవాల్ ప్రధాని మోదీ, అమిత్ షాల మీద తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.ఈ కేసు "ఆప్"ను నిర్మూలించడానికి స్వతంత్ర భారతదేశ చరిత్రలో జరిగిన అత్యంత క్రూరమైన రాజకీయ కుట్ర అని ఆయన అభివర్ణించారుకోర్టు తీర్పు అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేజ్రీవాల్ మాట్లాడుతూ.. "నా జీవితంలో నేను నిజాయితీని మాత్రమే సంపాదించుకున్నాను. ఈ రోజు కేజ్రీవాల్ అత్యంత నిజాయితీపరుడని కోర్టు కూడా స్పష్టం చేసింది. ఢిల్లీలో అధికారం కోసం ప్రధాని మోదీ, అమిత్ షా కలిసి ఈ కుట్ర పన్నారు. ఇందుకు వారు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి" అని డిమాండ్ చేశారు.

కోర్టు తీర్పులోని ముఖ్యాంశాలు:

కోర్టు దాదాపు 600 పేజీల తీర్పులో ఈ క్రింది అంశాలను వెల్లడించింది:

సాక్ష్యాధారాల లేమి: ఈ కేసులో కనీసం విచారణ (఻తీఋశ్రీ) జరపడానికి సరిపడా ప్రాథమిక సాక్ష్యాధారాలు కూడా లేవని కోర్టు స్పష్టం చేసింది.

కేసు కొట్టివేత: సీబీఐ, ఈడీ సమర్పించిన ఛార్జ్‌షీట్లలోని అంశాలు నిలబడలేవని, ఇది పూర్తిగా నిరాధారమైన కేసు అని పేర్కొంటూ నిందితులందరినీ విడుదల చేసింది.

## 'యుద్ధాన్ని మీరు మొదలుపెట్టారు.. మేం ముగిస్తాం'

తగిన సమయంలో గట్టి బుద్ధి చెబుతామని ఇరాన్ స్పష్టం చేసింది.ఇరాన్ విదేశాంగ మంత్రి హుస్సేన్ అమీర్ అబ్దుల్లాహియాన్ ఈ పరిణామాలపై స్పందిస్తూ అంతర్జాతీయ సమాజానికి కీలక సంకేతాలు పంపారు. ఈ హెచ్చరికలతో మధ్యప్రాచ్య ప్రాంతంలో యుద్ధం మరింత ముదిరేలా కనిపిస్తోంది.యుద్ధాన్ని మీరు ప్రారంభించారు, మేం ముగింపు పలుకుతాం. యుద్ధానికి ముగింపు ఊహించని రీతిలో ఉంటుంది' అని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలు ఇరాన్ యొక్క దృఢమైన వైఖరిని తెలియజేస్తున్నాయి, ఇది మధ్యప్రాచ్య ప్రాంతంలో ఉద్రిక్తతలను మరింత పెంచే అవకాశం ఉంది. ఇరాన్ తన ప్రతిస్పందన ద్వారా ప్రాంతీయ భద్రతపై ప్రభావం చూపనుంది.ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయి.. ఏకంగా ఖమేని కార్యాలయం దగ్గరలో క్షిపణి దాడి జరిగింది. ఖమేని ఇల్లు, హెడ్ క్వార్టర్స్, ఆఫీసు సమీపంలో ఈ దాడులు జరుగుతున్నాయి. అయితే దాడులకు ముందే ఖమేని బంకర్‌లోకి వెళ్లినట్లు తెలుస్తోంది.ఇరాన్‌పై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా స్పందించారు. ఇరాన్ అణు ఆయుధాలను మళ్లీ తయారు చేస్తుందన్నారు. అమెరికా సైన్యం ఇరాన్ పై దాడులు చేపట్టింది.

## వేట్లపాలెంలో భారీ పేలుడు..
## 20 మంది మృతి, పులువురికి తీవ్ర గాయాలు

వేట్లపాలెం పరిధిలో గోదావరి కాలువ సమీపంలో ఉన్న సూర్యశ్రీ ఫైర్‌వర్క్స్ బాణసంచా తయారీ యూనిట్‌లో శనివారం మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో ఆకస్మికంగా భారీ పేలుడు సంభవించింది.ఈ ఘటనలో 20 మంది ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. భారీగా మంటలు చెలరేగడంతో పరిసర ప్రాంతమంతా దట్టమైన పొగతో కమ్ముకుంది. ఘటనా స్థలంలో మృత దేహాలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. ప్రమాద సమయంలో 35 మంది వరకు అక్క పనిచేస్తున్నారని సమాచారంపేలుడు తీవ్రత దాదాపు ఐదు కిలోమీటర్ల దూరం వరకు వినిపించిందని స్థానికులు తెలిపారు. శబ్ద ప్రభావంతో సమీప గ్రామంలోని ఒక ప్రైవేటు పాఠశాల భవన స్లాబ్‌లో పగుళ్లు ఏర్పడ్డాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది రెండు ఫైర్ ఇంజిన్లతో ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చేందుకు శ్రమిస్తున్నారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఎనిమిది మందిని అంబులెన్స్‌ల ద్వారా ఆసుపత్రులకు తరలించారు. మృతుల్లో ఎక్కువ మంది మహిళలే ఉన్నట్లు ప్రాథమిక సమాచారం సూచిస్తోంది.ఏపీలో కాకినాడ జిల్లా వేట్లపాలెం, జి.మేడపాడు మధ్యలో ఉన్న బాణసంచా తయారీ పరిశ్రమలో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 18 మంది మరణించారు. ఈ ఘటనలో 30 మంది కార్మికులకు గాయాలు కాగా స్థానికులు వారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు.

## ఆవిష్కరణల స్ఫూర్తికి నీరాజనం

నిర్వహించుకుంటున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు, శాస్త్రవేత్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. భారతదేశాన్ని అగ్రగామిగా నిలుపుతున్న పరిశోధన, ఆవిష్కరణల స్ఫూర్తికి ఈ రోజు ఒక నిదర్శనమని ఆయన కొనియాడారు.సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పందించిన ప్రధాని మోదీ.. ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ అసాధారణ ప్రతిభతో కనుగొన్న 'రామన్ ఎఫెక్ట్' భారతీయ శాస్త్రీయ ప్రస్థానంలో ఒక మైలురాయిగా నిలిచిపోయిందని, ఇది అంతర్జాతీయ స్థాయిలో భారత పరిశోధనా రంగానికి సముచిత గుర్తింపు తీసుకువచ్చిందని ప్రశంసించారు. యువతను సాధికారత వైపు నడిపించడం, పరిశోధనల మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, ప్రపంచ సంక్షేమం కోసం సాంకేతికతను వినియోగించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్. జైశంకర్ కూడా శాస్త్రవేత్తల కృషిని అభినందిస్తూ, కృత్రిమ మేధ నుండి రక్షణ, ఆరోగ్యం, వ్యవసాయం, ఇంధన రంగాల వరకు భారతీయ శాస్త్రవేత్తలు చేస్తున్న కృషి దేశ ఆర్థిక వ్యవస్థను, భద్రతను మరింత బలోపేతం చేస్తున్నాయని పేర్కొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు చెబుతూ, వారి నిరంతర జ్ఞానాన్వేషణ స్వయంసమృద్ధ భారత్ నిర్మాణానికి బాటలు వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 1928 ఫిబ్రవరి 28న సీవీ రామన్ కాంతి పరిక్షేపణంపై చేసిన పరిశోధనకు గాను 1930లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది. విజ్ఞాన శాస్త్ర రంగంలో నోబెల్ అందుకున్న తొలి ఆసియావాసిగా ఆయన చరిత్ర సృష్టించారు.సర్వైకల్ క్యాన్సర్‌పై ప్రధాని నరేంద్ర మోదీ దేశవ్యాప్త పోరాటానికి శ్రీకారం చుట్టారు. మహిళల్లో క్యాన్సర్ మరణాలకు ప్రధాన కారణాల్లో ఒకటైన గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నిర్మూలించే లక్ష్యంతో 14 ఏళ్ల పైబడిన బాలికల కోసం రూపొందించిన హెచ్‌పీవీ (ూఎ) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని రాజస్థాన్‌లోని అజ్మీర్ నుంచి లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని సమక్షంలో పలువురు పాఠశాల విద్యార్థినులకు టీకాలు వేశారు. అనంతరం మోదీ వారితో ముచ్చటించారు.

## రెడ్‌బుక్ పేరుతో ఏపీని సర్వ నాశనం చేస్తున్నారు

వైఎస్సార్‌సీపీ నేత అంబటి రాంబాబు అన్నారు. శనివారం ఆయన మీడియాతోమాట్లాడుతూ.. జనసేన ఆఫీసుల నుంచి వాహనాల్లో దాడి చేస్తే పోలీసులు పరుగులు తీసుకుంటూ పెద్ద వివరించిన గుంటూరు ఎస్పీ, ఐజీ.. మా ఇంటి పై ఏడు గంటల పాటు దాడి జరిగితే స్పందించలేదంటూ ప్రశ్నించారు.చంద్రబాబుకు దమ్ముంటే మా ఇంటి పై దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి. చంద్రబాబు చర్యలు తీసుకోకపోతే మా ఇంటిపై దాడిలో ఆయన ప్రోద్బలం ఉన్నట్టు భావించాల్సి వస్తుంది. మా ఇంటి పై జరిగిన దాడి వ్యవహారంలో న్యాయపరంగా పోరాడతాం. లోకేష్, రెడ్ బుక్ పేరుతో ఈ రాష్ట్రాన్ని సర్వ నాశనం చేస్తున్నారు. రెడ్ బుక్ పేరుతో చేసిన ప్రతి ఆరాచకానికి కచ్చితంగా మూల్యం చెల్లించకతప్పదుగుంటూరు నగర వైఎస్సార్‌సీపీ అధ్యక్షురాలు నూరి ఫాతిమా మాట్లాడుతూ.. తిరుమల లడ్డూ వ్యవహారంలో విష ప్రచారం చేసి ప్రజలకు అడ్డంగా దొరికిపోయారు.. ప్రజల దృష్టి మళ్లించడానికి టీడీపీ గుండాలు అంబటి రాంబాబు ఇంటిపై దాడి చేశారని మండిపడ్డారు. "ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు మంచివి కావు. ఇలా దాడులు చేస్తూ భవిష్యత్తు తరాల వారికి ఏం మెసేజ్ పంపిస్తున్నారంటూ ఆమె ప్రశ్నించారు.రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన పేరుతో ఆరాచకం జరుగుతుంది. రాష్ట్రంలో ఏ వర్గం సంతృప్తిగా లేదు. రెడ్‌బుక్ ఎలా ఉందో మీరు చూపిస్తున్నారు.

## బొత్స అస్వస్థతకు గురయ్యారని తెలిసి బాధపడ్డాను

పొందుతున్నట్లు వార్తలు రావడం తెలిసిందే. దీనిపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. బొత్స సత్యనారాయణ త్వరగా కోలుకోవాలంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. "శాసనమండలి ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ త్వరగా ఆరోగ్యవంతులు కావాలని ఆకాంక్షిస్తున్నాను. బొత్స సత్యనారాయణ అస్వస్థత గురయ్యారని తెలిసి బాధపడ్డాను. ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు అందించాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాను" అని తన ప్రకటనలో పేర్కొన్నారు.

## చంద్రబాబు కల్తీ ప్రభుత్వాన్ని నడుపుతున్నారు'

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కల్తీ ప్రభుత్వాన్ని నడుపుతున్నారని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి కురసాల కన్నబాబు ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీలను గాలికొదిలేసిన చంద్రబాబు.. కల్తీ ప్రభుత్వాన్ని మాత్రం నడుపుతున్నారని విమర్శించారు. వ్యవసాయంపై ప్రభుత్వ పెద్దలు అసెంబ్లీలో మాట్లాడలేదంటే సర్కార్ వైఫల్యం కొట్టొచ్చినట్లు కనబడుతుందన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో రైతులు, రైతు కూలీలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని విమర్శించారు. రాజమండ్రిలో కల్తీ పాలు, శ్రీకాకుళంలో కల్తీ నీళ్ల ఘటనల్లో కూడా చంద్రబాబు సర్కార్ వైఫల్యం ఉందని విమర్శించారు. కల్తీ పాలతో ప్రాణాలు పోతుంటే టీడీపీ ఎమ్మెల్యేలు క్రికెట్ ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రాహుల్ గాంధీతో
## దిగిన ఫోటోలు కూడా ఏఐ అంటావా?

పార్టీ ఫిరాయింపుల విషయంలో స్టేషన్ ఘన్?పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద హాట్ కామెంట్స్ చేశారు.స్పీకర్ ముందు కడియం వింత వాదన చేస్తున్నారని దుయ్యబట్టారు. కేపీ వివేకానంద దాఖలు చేసిన పిటిషన్ పై ఇవాళ స్పీకర్ ఎదుట విచారణకు కడియం హాజరయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కేపీ వివేకా.. కడియం శ్రీహరి వాదనలపై విమర్శలు గుప్పించారు. 'నేను కాంగ్రెస్‌లో చేరినట్టు వచ్చిన వీడియోలు, ఫోటోలు ఏఐ ఫోటోలు, వీడియోలు అని కడియం అంటున్నారని, సిగ్గులేకుండా నేను ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నట్లు వాదిస్తున్నారని మండిపడ్డారు.

# మాటలకే పరిమితం కాకుండా గ్రౌండింగ్‌కే మా ప్రాధాన్యత

ఉన్నాయని లోకేశ్ విశ్లేషించారు.మొదటిది 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'. ప్రభుత్వంతో ఒప్పందం కుదిరిన మరుక్షణం నుంచి ఆ ప్రాజెక్టును ప్రభుత్వం తమ సొంత ప్రాజెక్టుగా భావిస్తుందని, పెట్టుబడిదారులను బయటివారిలా కాకుండా అభివృద్ధిలో భాగస్వాములుగా చూస్తామని చెప్పారు.రెండవది 'విశ్వసనీయత'. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న నమ్మకమే రాష్ట్రానికి అతిపెద్ద బలమని, ఏపీ ప్రభుత్వం మాట ఇస్తే తప్పక నిలబెట్టుకుంటుందన్న భరోసా పెట్టుబడిదారుల్లో ఉందని అన్నారు.మూడవది 'డబుల్ ఇంజిన్ సర్కార్'. కేంద్రం, రాష్ట్రంలో ఉన్న బలమైన నాయకత్వం వల్ల నిర్ణయాలు వేగంగా జరుగుతున్నాయని, ప్రాజెక్టులు కాగితాలకే పరిమితం కాకుండా శరవేగంగా కార్యరూపం దాలుస్తున్నాయని మంత్రి వివరించారు.ఈ ప్రాజెక్ట్ వెనుక ఉన్న ఆసక్తికరమైన నేపథ్యాన్ని మంత్రి వివరించారు. తన సొంత నియోజకవర్గం మంగళగిరికి చెందిన బ్లూ జెట్ సంస్థ సీనియర్ అధికారి వేణుబాబు గతేడాది తనను కలిసినప్పుడు, ఏపీలో ఎందుకు పెట్టుబడులు పెట్టకూడదని ప్రశ్నించారన్నారు. ఆ ఆవేదన, ఆకాంక్ష నుంచే ఈ ప్రాజెక్ట్ పురుడు పోసుకుందని తెలిపారు. వెంటనే సంబంధిత శాఖలను అప్రమత్తం చేసి, రాంబిల్లి ఇండస్ట్రియల్ పార్క్ ఫేజ్-2లో 102 ఎకరాల భూమిని కేటాయించడమే కాకుండా, అనుమతులన్నీ వేగంగా మంజూరు చేశామని గుర్తుచేశారు. ఒక సామాన్య సంభాషణ నుంచి భూమిపూజ వరకు సాగిన ఈ ప్రయాణం ఏపీ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అన్నారు.బ్లూ జెట్ సంస్థ దాదాపు రూ.2,300 కోట్ల భారీ పెట్టుబడితో ఈ యూనిట్‌ను నెలకొల్పుతోంది. దీని ద్వారా 1,750 మందికి ప్రత్యక్షంగానూ, 250 మందికి పరోక్షంగానూ ఉపాధి లభిస్తుంది. ఇక్కడ 2,000 కిలోలీటర్ల సామర్థ్యంతో ఏపీఐ, ఇంటర్మీడియట్స్ తయారీ యూనిట్‌ను అభివృద్ధి చేయనున్నారు. పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ 'జీరో లిక్విడ్ డిశ్చార్జ్' వంటి అత్యాధునిక సాంకేతికతను ఇక్కడ వినియోగించనున్నారు.విశాఖ ఎకనామిక్ రీజియన్‌ను ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యమని లోకేశ్ స్పష్టం చేశారు. ఇప్పటికే గూగుల్ డేటా సెంటర్, ఆర్సెలర్ మిట్టల్, టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థలు ఉత్తరాంధ్ర వైపు చూస్తున్నాయన్నారు. విశాఖ పోర్ట్ కనెక్టివిటీ, నైపుణ్యం కలిగిన మానవ వనరులు ఈ ప్రాంతానికి అదనపు బలమని పేర్కొన్నారు. ఫార్మా, మెడికల్ డివైసెస్, పెట్రోకెమికల్స్ రంగాలకు ఉత్తరాంధ్రను కేంద్ర బిందువుగా మారుస్తామని భరోసా ఇచ్చారు.ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయబోమని, ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే తమ ఏకైక అజెండా అని మంత్రి పునరుద్ఘాటించారు. దేశానికి వస్తున్న పెట్టుబడి ప్రతిపాదనల్లో 25.3 శాతం ఏపీకే రావడం గర్వకారణమన్నారు. బ్లూ జెట్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన లోకేశ్, ప్రభుత్వం ఎల్లప్పుడూ వాట్సాప్ మెసేజ్ దూరంలోనే అందుబాటులో ఉంటూ సహకరిస్తుందని హామీ ఇచ్చారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, బాలీవుడ్ స్టార్ హీరో సంజయ్ దత్ మధ్య ఆసక్తికరమైన సంభాషణ సోషల్ మీడియా వేదికగా జరిగింది. నిన్న ముంబై పర్యటనలో భాగంగా మంత్రి లోకేశ్.. సంజయ్ దత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీ అనంతరం సంజయ్ దత్ తన ఎక్స్ ఖాతాలో లోకేశ్‌పై ప్రశంసలు కురిపించారు. దీనికి తాజాగా లోకేశ్ కూడా అంతే ఆప్యాయంగా బదులిచ్చారు.సంజయ్ దత్ తన ట్వీట్‌లో.. "లోకేశ్ గారు, మిమ్మల్ని కలవడం ఎంతో సంతోషాన్నిచ్చింది. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును తీర్చిదిద్దే విషయంలో మీకున్న విజన్, స్పష్టత చూసి నేను నిజంగానే ఆశ్చర్యపోయాను. మీకు నా వంతు మద్దతు ఎప్పుడూ ఉంటుంది" అని పేర్కొన్నారు. ఏపీలో సినిమా పరిశ్రమ అభ్యున్నతికి సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.సంజయ్ దత్ ట్వీట్‌కు మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ.. "చౌధరీ అస్లాం భాయ్.. నాకు కూడా మిమ్మల్ని కలవడం చాలా ఆనందంగా ఉంది. 'ధురంధర్ 2' సినిమా కోసం, అందులో మీ ఓజీ స్వాగ్ చూసేందుకు నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని రీట్వీట్ చేశారు. లోకేశ్ సరదాగా సంజయ్ దత్ సినిమా పాత్రను ప్రస్తావిస్తూ రిప్లై ఇవ్వడం నెటిజన్లను ఆకట్టుకుంటోంది. కాగా, ఏపీలో సినీ పరిశ్రమ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనపై వీరిద్దరి మధ్య నిన్న ముంబైలో చర్చలు జరిగాయి. ఇటీవల వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం 'ధురంధర్'లో సంజయ్ దత్ చౌధరీ అస్లాం అనే ఎస్పీ పాత్రను పోషించడం తెలిసిందే. తెలి యక ప్రజలు ఖాళీ ప్రదేశాల్లో వేస్తున్నారని, ముందుగా చెత్త వేయాల్సిన ప్రాంతాలను గుర్తించి అక్కడ బోర్డులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేసే వారిపై చర్యలు తీసుకోవాలని సీఎం పేర్కొన్నారు. కోర్ అర్బన్ ఏరియాలో రోడ్ల నిర్మాణ విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సీఎం తెలిపారు. రోడ్డు నిర్మించిన తర్వాత దాని జీవిత కాలం ఎంతనేది నిర్ణయించి, ఆ లోపు దానిని తొలగించినా అక్కడ మళ్లీ రోడ్డు వేసినా అందుకు బాధ్యులు ఎవరో తేల్చాలని సీఎం ఆదేశించారు. కోర్ అర్బన్ ఏరియాలో ప్రతి వీధి దీపం వెలుగుతుందో లేదో డ్యాష్ బోర్డులో కనిపించాలని సీఎం అన్నారు. అలాగే ఫుడ్ సేఫ్టీకి ఎక్కువ ప్రాధాన్యమివ్వాలని సీఎం సూచించారు.

# ఒకసారి వ్యాక్సిన్ వేసుకుంటే జీవితాంతం రక్షణ

సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.అనంతరం **HPV** వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని మంత్రి సత్యకుమార్ తో కలిసి ప్రారంభించారు. వ్యాక్సిన్ వేయించుకునేందుకు వచ్చిన బాలికలు, వారి తల్లిదండ్రులతో మాట్లాడి యోగ క్షేమాలను తెలుసుకున్నారు. సీహెచ్ సీ చాలా శుభ్రంగా ఉంచారని సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గర్భాశయ క్యాన్సర్ రాకుండా బాలికలు ఈ వ్యాక్సిన్ వేసుకోవాలని సూచించారు. ఒకసారి వ్యాక్సిన్ వేయించుకుంటే.. గర్భాశయ క్యాన్సర్ నుంచి జీవితాంతం రక్షణ లభిస్తుందని తెలిపారు. ఈ వ్యాక్సిన్ చాలా సురక్షితం అని తెలిపారు. రాష్ట్రంలో అందరి ఆరోగ్యం కాపాడే బాధ్యత తీసుకున్నామన్నారు. వ్యాక్సిన్ కోసం కోల్డ్ చైన్ పాయింట్లు ఏర్పాటు చేశామన్నారు. ఆరోగ్యం ఆనందం, ఆదాయాన్ని కూడా ఇస్తుందన్నారు. ఆరోగ్యాన్ని పెంచుకోగలిగితే జీవన ప్రమాణాలు పెరుగుతాయన్నారు. రాష్ట్ర బడ్జెట్లో 19 వేల కోట్ల రూపాయలు ప్రజల ఆరోగ్యం కోసం ఖర్చు చేస్తున్నామని, ఎవరికి ఆరోగ్య సమస్య వచ్చినా రూ.2.50 లక్షల వరకూ ఉచిత వైద్యం చేస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. మన ఆహారపు అలవాట్లతోనే క్యాన్సర్ ముప్పు పెరుగుతోందని, దానిని అరికట్టేందుకే ూఎ వ్యాక్సిన్ ను ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు.కాగా.. ప్రధాని నరేంద్రమోదీ రాజస్థాన్లో హెచ్ పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించగా.. తెలంగాణలో మంత్రి దామోదర రాజనర్సింహా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణే లక్ష్యంగా కేంద్రం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. మూడేళ్లలో దేశంలో ఉన్న 14,15 ఏళ్ల వయసు బాలికలందరికీ ఈ వ్యాక్సిన్ ఉచితంగా వేయాలని నిర్ణయించింది. ఈ ఏడాది 1.15 కోట్ల మంది బాలికలకు కేంద్ర ఆరోగ్యశాఖ **HPV** వ్యాక్సిన్లను ఇవ్వనుంది.కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెం లో బాణాసంచా తయారు కేంద్రంలో పేలుళ్లు సంభవించి 18 మంది మృతి చెందారు.పలువురు గాయపడ్డారు. దీంతో వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల్లో ఎక్కువగా మహిళలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు.పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రమాదానికి కారణాలు... ప్రస్తుతం అక్కడ అందుతున్న సహాయక చర్యలపై ఆరా తీశారు. పెద్ద సంఖ్యలో బాణాసంచా తయారీదారులు ప్రాణాలు కోల్పోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రులను, ఉన్నతాధికారులను ఘటనా స్థలానికి వెళ్లి, సహాయ చర్యల్లో పాల్గొనాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో రెండు పవిత్రమైన కార్యక్రమాలు నిర్వహించుకున్నాం. ఒకటి హెచ్‌పీవీ వ్యాక్సిన్..రెండోది ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు దేశంలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఉచితంగా వేసేలా ప్రధాని మోదీ కార్యక్రమం తీసుకువచ్చారు. చాలా మందికి క్యాన్సర్ వస్తోంది. 2021 నివేదిక ప్రకారం 29,379 మంది కాన్సర్ బాధితులు ఉన్నారు. 2025 నాటికి బాధితుల సంఖ్య 32,657కు పెరిగింది. మహిళలకు ఎక్కువగా క్యాన్సర్ వస్తోంది బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్లతో మహిళలు బాధపడుతున్నారు. మగవారిలో నోటి క్యాన్సర్ వస్తోంది. ఆంధ్రప్రదేశ్ లో సర్వైకల్ క్యాన్సర్ ప్రధాన సమస్యగా మారింది లక్ష మందిని పరీక్ష చేస్తే 15 నుంచి 20 మందిలో క్యాన్సర్ వస్తోంది. ఇవి రాకుండా ఉండేందుకే హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఇస్తున్నాం వ్యాక్సిన్ కోసం రూ.4 వేలు ఖర్చు అవుతుంది. కానీ ప్రభుత్వం ఉచితంగా వ్యాక్సిన్ ను ఇస్తోంది. ప్రాధాన్యత క్రమంలో 14, 15 ఏళ్ల వయసున్న వారందరికీ ఇవ్వాలని నిర్ణయించాం 3.45 లక్షల మంది బాలికలు రాష్ట్రంలో ఉన్నారు. విజయనగరం జిల్లాలో 11,985 మంది ఉన్నారు. భారత్ తో పాటు జాంబియా, సౌత్ ఆఫ్రికా, ఇండోనేషియా దేశాల్లో క్యాన్సర్ ఎక్కువగా ఉంటోంది. మన దేశంలో లక్షలో 18 మందికి క్యాన్సర్ సోకుతోంది. క్యాన్సర్ రావడానికి ప్రధాన కారణం మన అలవాట్లు, కలుషిత వాతావరణం మహిళలకు సర్వైకల్ క్యాన్సర్ సాధారంగా వస్తోంది. రాబోయే రోజుల్లో క్యాన్సర్ రాకుండా ఉండేందుకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఇస్తున్నాం సర్వైకల్ క్యాన్సర్ నివారణకు 90 శాతం మంది పిల్లలకు వ్యాక్సి న్ ఇవ్వాలి. వ్యాక్సిన్ కు 1648 కోల్డ్ చైన్ పాయింట్స్ పెట్టాం. ఒకసారి డోస్ తీసుకుంటే రక్షణ పొందవచ్చు. యువిన్ యాప్ ద్వారా ఈ వ్యాక్సినేషన్ ప్రక్రియను కేంద్రం పర్యవేక్షిస్తోంది. టీకా ఇచ్చాక 30 నిమిషాలు డాక్టర్ల పర్యవేక్షణలో ఉంటారు. దీని వల్ల ప్రమాదం ఉండదు. 15 ఏళ్ల వయసున్న బాలికలంతా ఈ వ్యాక్సిన్ వేసుకునేలా బాధ్యత తీసుకోవాలని తల్లితండ్రులకు విజ్ఞప్తి చేస్తున్నాం .

# రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్‌ను ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దుదాం

రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్‌పై పార్టీ చేపట్టిన కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణ, ఉద్యమ రూపకల్పనపై ఈ టెలి కాన్ఫరెన్స్‌లో విస్తృతంగా చర్చించారు.ఈ టెలి కాన్ఫరెన్స్‌లో శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ...రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్‌పై పార్టీ చేపట్టిన సన్నాహక కార్యక్రమానికి ప్రజల్లో విశేష స్పందన లభించిందన్నారు. వైయస్ జగన్ గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఈ కీలక ప్రాజెక్ట్‌ను ప్రారంభించారని, అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రాజెక్ట్ పనులు నిలిచిపోయాయన్నారు. రాయలసీమతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాల భవిష్యత్తుకు ఈ ప్రాజెక్ట్ లైఫ్‌లైన్‌లాంటిదని స్పష్టం చేశారు.ఈ ప్రాజెక్ట్ కేవలం సాగునీటి అవసరాలకే కాకుండా తాగునీటి భద్రతకూ కీలకమని, భవిష్యత్ తరాలకు రక్షణ కల్పించే ప్రణాళికగా జగన్ గారు దాన్ని రూపకల్పన చేశారని తెలిపారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం కేంద్ర అనుమతులు తీసుకురావడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కేంద్రంలో భాగస్వామ్యంలో ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఒత్తిడి తీసుకురావడంలో చంద్రబాబు ప్రభుత్వం విఫలమైందన్నారు.రాయలసీమ లిఫ్ట్ అంశంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, ప్రతి ఇంట్లో ఈ అంశంపై చర్చ జరిగేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమావేశాలు, చర్చావేదికలు, ప్రెస్ కాన్ఫరెన్సులు నిర్వహిస్తూ ఈ అంశాన్ని ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే రాయలసీమ జిల్లాల్లో ప్రెస్ కాన్ఫరెన్సులు నిర్వహించామని, రేపు కడపలో జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం జరుగుతుందని తెలిపారు.ే ఒపటి కడప సమావేశంలో రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు ప్రాంతాలకు చెందిన ముఖ్య నాయకులంతా తప్పనిసరిగా పాల్గొనాలని, భవిష్యత్ కార్యాచరణపై సమగ్రంగా చర్చిద్దామని సజ్జల పిలుపునిచ్చారు. మేధావులు, ప్రజాసంఘాలు, రైతు సంఘాలను కూడా భాగస్వామ్యం చేస్తూ ఉద్యమాన్ని విస్తృత స్థాయిలో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. రాయలసీమ అభివృద్ధి, ప్రయోజనాలపై వైఎస్సార్‌సీపీ మాత్రమే ముందునుంచీ పోరాడుతుందని, ప్రజా ప్రయోజనాల కోసం పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. పార్టీ అధ్యక్షుడు జగన్ గారు ఈ అంశాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని, ప్రతి నాయకుడు దీనిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచించారు.ఈ టెలికాన్ఫరెన్స్‌లో కడప జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ రేపు కడపలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని, సంబంధిత జిల్లాల నాయకులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. రాయలసీమ ప్రాంతానికి సాగునీరు మాత్రమే కాక తాగునీరు కూడా లేకుండా పోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మెడలు వంచేలా పెద్ద ఎత్తున ఉద్యమించి రాయలసీమ హక్కులు, ప్రయోజనాలను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్‌ను ప్రజా ఉద్యమంగా మార్చేందుకు కడప సమావేశం కీలక మైలురాయిగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ రేపటి కడప సమావేశానికి తప్పనిసరిగా హాజరవ్వాలని సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఈ టెలికాన్ఫరెన్స్‌ను పార్టీ కేంద్ర కార్యాలయ ఇంఛార్జ్ లేళ్ళ అప్పిరెడ్డి సమన్వయం చేశారు.నరేంద్ర మోదీ దేశ ప్రజలకు, శాస్త్రవేత్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. భారతదేశాన్ని అగ్రగామిగా నిలుపుతున్న పరిశోధన, ఆవిష్కరణల స్ఫూర్తికి ఈ రోజు ఒక నిదర్శనమని ఆయన కొనియాడారు.సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పందించిన ప్రధాని మోదీ.. ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ అసాధారణ ప్రతిభతో కనుగొన్న 'రామన్ ఎఫెక్ట్' భారతీయ శాస్త్రీయ ప్రస్థానంలో ఒక మైలురాయిగా నిలిచిపోయిందని, ఇది అంతర్జాతీయ స్థాయిలో భారత పరిశోధనా రంగానికి సముచిత గుర్తింపు తీసుకువచ్చిందని ప్రశంసించారు.

# మానవత్వం ఉన్న ప్రభుత్వం మాది.. ఖర్చుకు వెనుకాడేది లేదు

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు, కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు.ప్రస్తుతం 11 మందికి వైద్యులు వెంటిలేటర్ పై డయాలసిస్ చికిత్స అందిస్తున్నారని మంత్రి తెలిపారు. బాధితుల వైద్యానికి ఎంత ఖర్చైనా వెనుకాడకుండా ఉత్తమ వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నవారికి మెరుగైన వైద్యం అందిస్తున్నామని, బాధితుల కుటుంబ సభ్యులు కూడా వైద్యంపై సంతృప్తిగా ఉన్నట్లు వెల్లడించారు. తమది మానవత్వం ఉన్న ప్రభుత్వమని, ఖర్చెంతైనా వెనుకాడేది లేదని స్పష్టం చేశారు. బాధితులకు ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న అన్ని రకాల పరీక్షలు చేయించినట్లు తెలిపారు. బాధితుల బ్లడ్ శాంపిల్స్ రిపోర్టులు సాయంత్రంలోగా వస్తాయన్నారు పాల కల్తీకి కారణమైన కూలెంట్ లీక్ బాక్స్ ను సీజ్ చేసి పరీక్షలకు పంపినట్లు చెప్పారు. పాలను సరఫరా చేసే వ్యాపాలి ఇథలిన్ గ్లైకాన్ తక్కువ రేటుకే వస్తుందని కూలెంట్ కు వాడారని, దానివల్లే ఇదంతా జరిగినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చినట్లు చెప్పారు. ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులు ఈరోజు వస్తాయని అంచనా వేస్తున్నామని, రిపోర్టుల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.కలుషిత పాలు తాగి అనారోగ్యం పాలై రాజమండ్రి లోని వివిధ అస్పత్రుల్లో చికిత్స పొందుతున్న భాదితులను పరామర్శించిన మంత్రి నిమ్మల రామానాయుడు.కలుషిత పాలు కారణంగా అనారోగ్యం పాలైన వారికి ప్రభుత్వమే అన్ని రకాలుగా అండగా ఉంటూ,మెరుగైన వైద్యసాయం అందిస్తున్నాం.మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రత్యేక వైద్య పరీక్షలు చేస్తున్నాం..ముంబాయు నుండి యాంటీ డోస్ లు తీసుకువచ్చి భాదితులకు అందిస్తున్నాం.కలుషిత పాలు తాగిన వారి ఆరోగ్య సంబందిత విషయాలపై ఎప్పటికప్పుడు ఆరోగ్య శాఖ సిబ్బంది మానిటరింగ్ చేస్తున్నారు.కల్తీపాల కారణం గా అనారోగ్యం పాలైన 15 మందిని వివిధ ఆస్పత్రుల్లో చికిత్స అందిస్తున్నాం.కల్తీ పాల సరఫరా జరిగిన చౌడేశ్వరీ నగర్, స్వరూప్ నగర్‌లో ఎమర్జెన్సీ వైద్య బృందాలను అందుబాటులో ఉంచాం.110 ఇళ్ళలో ఉన్న 315 మంది నుండి రక్తనమూనాలు సేకరించగా 313 మందికి నార్మల్ రిజల్ట్స్ వచ్చాయి.గణేష్ నుండి సరఫరా అయిన పాలను సేవించిన 957 మందిని ప్రతీ రోజూ పరీక్షిస్తున్నాం.ఈ ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం నుంచి రూ.10 లక్షల ఆర్థిక సాయం కూడా అందించాం. అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పేషెంట్స్ కు మెరుగైన వైద్యం అందించి నిరంతరం పర్యవేక్షణ చేయాలని చంద్రబాబు ఆదేశించారు.మెరుగైన వైద్య సేవలు అందించడానికి సీనియర్ నెఫ్రాలజిస్ట్ రవిరాజ్ సూచనల మేరకు ఈరోజు హైదరాబాద్ నుండి ప్రత్యేక డాక్టర్స్ బృందాన్ని తీసుకొస్తున్నాం.కిమ్స్ హైదరాబాద్ నుండి డాక్టర్ సుభాష్ కౌల్, కోడూరి వెంకట కృష్ణ చైతన్య, అపోలో నుండి కండి క్రాంతి కుమార్, ాూ×+ హాస్పిటల్ నుండి ఆదర్శ్ సింగంశెట్టి, ఈరోజు మధ్యాహ్నం రాజమండ్రి చేరుకొనున్నారు.పాలు సరఫరా చేసిన గణేష్ ను ఇప్పటికే అరెస్ట్ చేశాం.అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాబోయే రెండు నెలల్లో కొత్త పార్టీని స్థాపించబోతున్నట్లు తెలిపారు. రాజకీయం చేయాలంటే ధైర్యం ఉండాలని, ఓటమిని సైతం అంగీకరించే మనస్తత్వం ఉండాలని అన్నారు.ఢిల్లీ మద్యం పాలసీ కేసు ఇంకా ఉందని బీజేపీ నేతలు మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. తనను ఐదు నెలల పాటు జైల్లో పెట్టి క్షోభకు గురిచేశారని అన్నారు. తనకు ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఎవరూ పెద్దగా తెలియదని వెల్లడించారు.

# చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే వరుస మరణాలు

చేపట్టి ప్రమాదానికి గల కారణాలను వెలికి తీయాలని, బాణసంచా తయారీ కేంద్రాల్లో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు అవుతున్నాయా లేదా అన్నదానిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.మృతుల కుటుంబాలకు తగిన పరిహారం ప్రకటించాలని, గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని వైయస్ జగన్ ప్రభుత్వాన్ని కోరారు.ఆంధ్రప్రదేశ్‌లో ప్రజారోగ్య వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయిందని, చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా తాగే నీరు, పాలు కూడా ప్రజల పాలిట ప్రాణాంతకంగా మారాయని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో వరుసగా చోటుచేసుకుంటున్న డయేరియా, కల్తీ పాల మరణాలు ప్రభుత్వ వైఫల్యానికి నిలువుటద్దమని ఆయన విమర్శించారు. పరిపాలనపై పట్టుకోల్పోయిన పాలకులు, ప్రతిపక్షంపై బురద చల్లడం, కక్ష సాధింపులపైనే దృష్టి పెట్టారని, ప్రజల ప్రాణాలను గాలికొదిలేశారని జగన్ ఆరోపించారు.గత వారంలోనే శ్రీకాకుళంలో కలుషిత నీటి కారణంగా డయేరియా ప్రబలి ఐదుగురు మరణించగా, 200 మందికి పైగా ఆసుపత్రి పాలయ్యారని జగన్ గుర్తుచేశారు. అదే వారంలో రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి ఏడుగురు ప్రాణాలు కోల్పోగా, మరో ఎనిమిది మంది వెంటిలేటర్లపై ప్రాణాలతో పోరాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోషణ ఇవ్వాల్సిన పాలు, దాహం తీర్చాల్సిన నీళ్లు ప్రాణాలు తీస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ఆయన ప్రశ్నించారు.టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన గత 14 నెలల్లో రాష్ట్రంలోని హాస్టళ్లు, విద్యాసంస్థల్లో సుమారు 25 ఫుడ్ పాయిజన్ ఘటనలు జరిగాయని, వీటి వల్ల 15 జిల్లాల్లో 900 మందికి పైగా విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని జగన్ వివరించారు. కురుపాం గిరిజన బాలికల పాఠశాలలో తాజాగా 16 మంది విద్యార్థినులు డయేరియాతో అస్వస్థతకు గురయ్యారని, గతంలో ఇదే పాఠశాలలో ఇద్దరు విద్యార్థినులు మరణించినా ప్రభుత్వం పాఠాలు నేర్చుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలో నెలకొన్న దారుణ పరిస్థితులను జాతీయ మీడియా సైతం ఎండగడుతోందని తెలిపారు.గడచిన 18 నెలల్లో చేబ్రోలు, విజయవాడ, గుంటూరు, శ్రీకాకుళం వంటి అనేక ప్రాంతాల్లో డయేరియా ప్రబలి వందలాది మంది అస్వస్థతకు గురై, డజన్ల కొద్దీ మరణాలు సంభవించాయని జగన్ ఆరోపించారు. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపానికి స్పష్టమైన నిదర్శనమన్నారు. ఆహార భద్రత, సురక్షిత నీటి సరఫరా వంటి కనీస బాధ్యతలను కూడా ప్రభు త్వం విస్మరించిందన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా నిద్ర మేల్కొని, రాజ కీయ ప్రయోజనాలు పక్కనపెట్టి చిత్తశుద్ధితో పరిస్థితిని సమీక్షించాలని జగన్ డిమాండ్ చేశారు. లోపాలను గుర్తించి సరిదిద్దాలని, సురక్షిత నీటి సరఫరా వ్యవస్థను మెరుగుపర్చాలని, ఆహార భద్రత పర్యవేక్షణను కఠినంగా అమలు చేయాలని సూచించారు. ప్రజలు ప్రభుత్వం నుంచి అద్భుతాలు కోరుకోవడం లేదని, మరిన్ని ప్రాణాలు పోకముందే మేల్కొని, తగిన చర్యలు చేపట్టాలని మాత్రమే ఆశిస్తున్నారని జగన్ పేర్కొన్నారు.

అఖండ భూమి
ఆదివారం 01-03-2026

## శ్రీ గౌతమి హై స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** శ్రీ గౌతమి హై స్కూల్ , ఎర్రగొండపాలెం శనివారం రోజు స్థానికముగా వినుకొండ రోడ్డులో ఉన్న శ్రీ గౌతమి హై స్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ గౌతమి హై స్కూల్ విద్యార్థులు పలు రకాల ప్రాజెక్టులు తయారు చేయడం జరిగినది. సైన్స్ దినోత్సవం లో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు సివి రామన్ గారి గురించి, రామన్ ఎఫెక్ట్ గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరిగినది అంతేకాకుండా సైన్స్ డే పురస్కరించుకొని విద్యార్థులు ఏర్పాటు చేసినటువంటి ప్రాజెక్ట్స్ కి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ త్రిపురారెడ్డి, లెక్చరర్ దాస్, రంజిత్ కుమార్ సందర్శించి వారు తయారు చేసిన ప్రాజెక్టుల గురించి తెలుసుకోవడం జరిగింది. వాటిలో ప్రధానమైనవి వాటర్ ప్యూరిఫికేషన్, బొటానికల్ ల్యాబ్, జూలాజికల్ పార్క్, క్యాటిల్ ఫార్మింగ్, ఆర్గాన్స్ గురించి, వాతావరణంలో వెలువడే కాలుష్యాన్ని ఎలా నివారించాలి, రైతులకు సంబంధించి డ్రిప్ ఇరిగేషన్ గురించి ఇంకా వివిధ రకాల ప్రాజెక్ట్స్ విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రాజెక్టులన్నింటినీ మిగతా విద్యార్థులకు వివరించడం జరిగినది. ఈ ప్రాజెక్టు తయారు చేసిన ప్రతి విద్యార్థికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గాల్ రెడ్డి, స్కూల్ టీచర్స్, విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొనడం జరిగింది.

## ఉపాధ్యాయులు విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీయాలి
### జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్




**జగ్గంపేట, ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** విజ్ఞాన శాస్త్ర పితామహుడు సి వి రామన్ జయంతి, జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల చైర్మన్ బండారు నాగబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనశాలను , సాంప్రదాయ వంటకాలు ప్రదర్శనశాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ముఖ్య అతిథిగా హాజరైన కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ విద్య తో పాటు విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాలను ఉపాధ్యాయులు వెలికి తీయాలని,వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టులు ద్వారా విద్యార్థుల ఆలోచనాశక్తి పెరుగుతుందని తెలిపారు.అన్ని పాఠశాలల్లో ఈ తరహా ప్రాజెక్టుల వల్ల విద్యార్థులకు చిననాటి నుండి పరిశోధనలు చేసే ఆసక్తి కలుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి చేసిన ప్రాజెక్టులను స్వయంగా పరిశీలించారు. సాంప్రదాయ వంటకాలను రుచి చూసి అభినందించారు. జ్యోతుల నవీన్ తో పాటు వచ్చిన అతిథులందరినీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట, గండేపల్లి మండలాల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, పోతుల మోహనరావు,పాంద్రంకి రాంబాబు, దేవరపల్లి మూర్తి, అడబాల రామాంజనేయులు, జాస్తి వసంత్ , రాయి సాయి, పీలా మహేష్, శ్రీ ప్రజ్ఞ డైరెక్టర్ తుమ్మల శ్వేత, కాలేజ్ ప్రిన్సిపాల్ కె అభి, హై స్కూల్ ప్రిన్సిపాల్ అడపా సాయి దీప్తి, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ తోట నాగలక్ష్మి, ఇంచార్జ్ కొల్లా శ్రీనివాస్, పులిగ పవన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నలంద హైస్కూల్ జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు




**యర్రగొండపాలెం అఖండ భూమి:** యర్రగొండపాలెం పట్టణంలోని నలంద హైస్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను డైరెక్టర్ మేకల రామకృష్ణారెడ్డి ,కరెస్పాండెంట్ పద్మజ ఓబుల రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మేకల రామకృష్ణారెడ్డి నోబెల్ అవార్డు గ్రహీత సర్ సి వి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి జాతీయా సైన్స్ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి పెరుగుతుందన్నారు.అనంతరం విద్యార్థులు చేసిన ప్రాజెక్ట్స్ ఎక్సిబిషన్ విద్యార్థులతో కలిసి సందర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, కరస్పాండెంట్ పద్మజ ఓబుల రెడ్డి, అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ పెమ్మ సాయి చంద్రహాస రెడ్డి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు

## విద్యార్థులు ఆత్మవిశ్వాసం తో పరీక్షలు రాయాలి
### విశ్రాంత జిల్లా ఉప విద్యాశాఖాధికారి శామ్యూల్ జాన్



**ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** బ్రిలియంట్ హైస్కూలు నందు ఘనంగా 10 వ తరగతి వీడ్కోలు మరియు వార్షికోత్సవం కార్యక్రమం మార్చిలో జరగబోయే 10 వ తరగతి పరీక్షల్లో విద్యార్థిని ,విద్యార్థులు భయాన్ని విడిచి ఆత్మవిశ్వాసం తో పరీక్షలు రాయాలని,మాజీ జిల్లా ఉప విద్యాశాఖాధికారి శామ్యూల్ జాన్ అన్నారు.శనివారం ఎర్రగొండపాలెం లోని స్థానిక బ్రిలియంట్ హైస్కూలు నందు 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం,మరియు బ్రిలియంట్ హైస్కూలు మొదటి వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధులు గా మాజీ జిల్లా ఉప విద్యాశాఖాధికారి శామ్యూల్ జాన్ ఎర్రగొండపాలెం మండల విద్యాశాఖాధికారులు పి.ఆంజినేయులు, మల్లు నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా శామ్యూల్ జాన్ మాట్లాడుతూ మారుతున్న ప్రపంచంలో పోటీ తీవ్రంగా ఉందని ప్రతి నిమిషం చాల విలువైనదని,ప్రణాళిక బద్దంగా చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని అన్నారు.మండల విద్యాశాఖాధికారులు ఆంజినేయులు, మల్లునాయక్ మాట్లాడుతూ నేటి ప్రపంచం ఎన్నో అద్భుతమైన అవకాశాలు కల్పిస్తుందని నిరంతరం శ్రమించి మంచి ఉత్తీర్ణత తో విజయం సాధించి తల్లిదండ్రులకు ,పాటశాల కు మంచి పేరు తేవాలని,విద్యార్థులు అనుకున్న లక్ష్యాలు సాధించడం లో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమని అని అన్నారు.విద్యార్థిని,విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతుల ను విపరీతంగా అలరించాయి.కార్యక్రమంలో బ్రిలియంట్ హైస్కూలు కరస్పాండెంట్ బి.కుల్లాయప్ప ,ముస్లిం నాయకులు కరిముల్లా బేగ్,మహేష్ నాయుడు ,ముస్లిం యూత్ సొసైటీ నాయకులు ఇస్మాయిల్ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు

## పేదల సేవలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం...
### నియోజకవర్గ వ్యాప్తంగా ఒక్కరోజు ముందుగానే లబ్ధిదారులకు రూ. కోట్లాది రూపాయలు పంపిణీ...
### రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు...




**కాకినాడ జిల్లా గండేపల్లి ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ల నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం పేదల సేవలో ముందుందని రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు అన్నారు. ప్రతీ నెలా ఒకటో తేదీన పింఛన్లను అందించడం, ఒకటో తేదీన సెలవు అయితే అంతకు ముందు రోజే పింఛన్లను అందించడం వారి నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. గండేపల్లి మండలం సింగరం పాలెంలో శనివారం ఆయన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.దేశంలో అధికంగా పింఛన్లు ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. వృద్ధులకురూ.4వేలు, దివ్యాంగులకు 6000, 10000, 15000 పింఛను అందిస్తున్న ఏకైక రాష్ట్రం మనదన్నారు. ప్రభుత్వ పరంగా పేదవర్గాలకు నేరుగా నగదు అందిస్తున్న అతి పెద్ద కార్యక్రమం దేశంలో ఇదేనని అన్నారు. ఈనాడు పింఛన్లు అందుకున్న ప్రతీ ఒక్కరి కళ్లలో ఆనందం కనపడుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పింఛన్లను పెంచడం జరిగిందన్నారు. రూ.3వేల పింఛను రూ.4వేలకు పెంచడం జరిగిందన్నారు. దివ్యాంగుల పింఛను రూ.6000, మిగిలినవారికి సైతం రూ.10వేలు, రూ.15వేల వరకూ పెంచిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు. స్పౌజ్ పింఛన్లు వెంటనే అందించడం జరుగుతుందన్నారు. పింఛన్ల పంపిణీలో పాల్గొన్న నాయకులకు, ప్రభుత్వ అధికారులకు, ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలియజేసిన మోహనరావు. ఈ కార్యక్రమంలో అక్కిన నాగేశ్వరరావు, అక్కిన సుదర్శన్ రావు, ఏ బుల్లి దొర, కే రమేష్, ఎన్ పోతనాచారి, కే నాగేశ్వరరావు, ఎన్ బాబ్జి, ఆర్ అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# పుల్లల చెరువులో జిల్లా పరిషత్ పాఠశాలలో వార్షికోత్సవం



**పుల్లలచెరువు, అఖండ భూమి ఫిబ్రవరి 28 న్యూస్:** పుల్లల చెరువులోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలకు చాలా ప్రాముఖ్యత ఉన్నదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రభు జి అన్నారు. శనివారము పుల్లలచెరువులోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రభు జి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. తొలుతగా సరస్వతి దేవి విగ్రహానికి పూలమాల వేశారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ పాఠశాల 1962 సంవత్సరం ఆనాటి పెద్దల సహాయ సహకారంతో స్థలదాత కొలుకులూరి వీరయ్య గారి సహకారంతో ఇక్కడ పాఠశాల నిర్మించడం జరిగినది. 64 సంవత్సరాల నుండి ఎందరో విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్చుకొని, మంచి మంచి ఉద్యోగాలలో స్థిరపడిన వారు ఉన్నారు. ఈ మండలంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ పాఠశాలలో చదువుకొని వారి చక్కటి జీవితాన్ని నేర్చుకున్నారని కొనియాడారు. ఎస్సై సంపత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా కీలకమైనదని, నేను మీ స్థాయి నుండి ఇష్టపడి చదువుకొని ఇప్పుడు రక్షక భటుడిగా ప్రజలకు సేవ సూస్తున్నానని ఆయన అన్నారు. ఎంఈఓ, ఎం. వెంకట భాస్కర్ మాట్లాడుతూ మంచి ప్రవర్తన కలిగి ఉన్న విద్యార్థులు ఉన్నంత శిఖరాలు అందుకుంటారని, మీ గురువులు నేర్పిన మార్గాన్ని ఎంచుకుంటే మీరు ఉన్నంత శిఖరాన్ని చేరుకోవచ్చని ఆయన అన్నారు. పయ్యావుల ప్రసాద్ మాట్లాడుతూ మీ గురువులు చెప్పిన చదువును ఇంటికి వెళ్ళిన తర్వాత పక్కన పడేసి, మొబైల్, టీవీ లు చూసి చెడు మార్గంలో నడవవద్దని ఇతవు పలికారు. విద్యార్థిని విద్యార్థులు సే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తలదాత విద్యా కమిటీ చైర్మన్ కి, పూర్వ విద్యార్థి అయిన ఉప్పలపాల నాశరయ్యకు ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎం. వెంకట ప్రభు జి, విద్యా కమిటీ చైర్మన్ కే కృష్ణయ్య, ఎస్సై సంపత్ కుమార్, ఎంపీడీవో మరియదాస్,ఎం యు ఓ, ఎం వెంకట భాస్కర్, ఎం యు ఓ టు, ఎం. ఇందిరా ప్రసాద్,మాజీ మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, ఆర్మీ బుజ్జి, గజ్వేల్లి భాస్కరరావు, ఉప్పల హనుమంతు, కే ఇదమ్మ, జి గురునాథం, బడిపాటి ఓబులు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పేదల సేవలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం,కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.




**ఆలమూరు, ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం పేదల సేవలో ముందుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ప్రతీ నెలా ఒకటో తేదీన పింఛన్లను అందించడం, ఒకటో తేదీన సెలవు అయితే అంతకు ముందు రోజే పింఛన్లను అందించడం వారి నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. రావులపాలెం మండలం రావులపాడులో శనివారం ఆయన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు.నాలుగు మండలాల్లో 57 గ్రామాలకు చెందిన 42వేల మందికి

**రూ.18.26కోట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు.**

దేశంలో అధికంగా పింఛన్లు ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. రూ.4వేలు పింఛను అందిస్తున్న ఏకైక రాష్ట్రం మనదన్నారు. ప్రభుత్వ పరంగా పేదవర్గాలకు నేరుగా నగదు అందిస్తున్న అతి పెద్ద కార్యక్రమం దేశంలో ఇదేనని అన్నారు. ఈనాడు పింఛన్లు అందుకున్న ప్రతీ ఒక్కరి కళ్లలో ఆనందం కనపడుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పింఛన్లను పెంచడం జరిగిందన్నారు. రూ.3వేల పింఛను రూ.4వేలకు పెంచడం జరిగిందన్నారు. దివ్యాంగుల పింఛను రూ.6000,మిగిలినవారికి సైతం రూ.10వేలు, రూ.15వేల వరకూ పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు కే దక్కుతుందన్నారు. స్పౌజ్ పింఛన్లు వెంటనే అందించడం జరుగుతుందన్నారు. పింఛన్ల పంపిణీలో పాల్గొన్న నాయకులకు, ప్రభుత్వ అధికారులకు, ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సర్ సివి రామన్ జయంతి సందర్భంగా చెముడులంక నేతాజీ స్కూల్లో సైన్స్ ఎగ్జిబిషన్




**ఆలమూరు,ఫిబ్రవరి 28(అఖండ భూమి న్యూస్):**సర్ సివి రామన్ జయంతిని పురస్కరించుకొని చెముడులంక నేతాజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించడం జరిగింది. విద్యార్థులు రకరకాల ప్రాజెక్టు వర్కులను చేసుకొని వచ్చారు. దీనికి ముఖ్యఅతిథిగా ఆలమూరు మండలం తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇన్చార్జ్ నాగిరెడ్డి వెంకటరత్నం, సిరంగుల సతీష్,నాగిరెడ్డి సత్యానందం మరియు తదితరులు పాల్గొన్నారు. ప్రాజెక్ట్స్ చక్కగా చేసుకుని వచ్చిన విద్యార్థులను ఆయన స్వయంగా అభినందించారు. స్కూల్ కరస్పాండెంట్ తుమ్మ శ్రీనివాస్ స్కూల్ ఇన్చార్జులు దూలం స్వామి, ఎన్ కావ్య , సైన్స్ టీచర్స్ యు.శిరీష, కే.ఉష శ్రీ, జె.అజయ్, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల సమక్షంలో ఈ ఎగ్జిబిషన్ నిర్వహించడం జరిగింది.

## వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం



**మాచవరం ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం సింగరాయపాలెం తండా సమీపంలోని సింగరుట్ల శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీ నరసింహ స్వామి (కొండ సింగరయ్య) వారి కళ్యాణం కొండ దిగువన కళ్యాణ మండపంలో శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా దంపతుల సమేతంగా పీటల మీద కూర్చొని స్వామివారికి తలంబ్రాలు పోశారు అనంతరం దాతల సహాయంతో కళ్యాణానికి వచ్చిన భక్తులకు వేలాదిమందికి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా చిన్నారులు మరియు మహిళలు నిర్వహించిన కోలాట ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది రాత్రికి స్వామివారిని గ్రామ కొరవీధుల్లో ప్రత్యేక వాహనంపై ఊరేగించారు తదుపరి రోజు ఆదివారం అనగా మార్చి ఒకటో తేదీన పిల్లుట్ల గ్రామంలో వసంత సేవ కార్యక్రమం ఉంటుందన్నారు ఈ కళ్యాణానికి ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల నుండిభారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు

## ప్రజలకు సంక్షేమ పథకాలు టిడిపి తోనే సాధ్యం: కొడాలి శ్రీనివాసరావు




**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి: సిహెచ్ రాంబాబు.చెరుకుపల్లి, ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని కావూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు కొడాలి శ్రీనివాసరావు అన్నారు పేదవాడి కష్టాన్ని తన కష్టంగా భావించి అధికారంలోకి వచ్చిన మొదటి రోజే పెన్షన్ పెంపు ఫైలు పై సంతకం చేసిన అపార భగీరథుడు మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు శనివారం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో గ్రామ సర్పంచి చెల్లి జ్యోతి రవికుమార్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నూతన ఫెంక్షన్ దారులకు ఆయన స్వయంగా సిబ్బందితో కలిసి నగదు అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలుపరిచిందని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సుఖవాసి వాసు మాస్టారు, కొడాలి రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి దోగేంద్ర కుమార్, వీఆర్వో శివకుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో ఘనంగా ప్రపంచ టైలర్స్ డే వేడుకలు
### టైలర్ అసోసియేషన్ భవనంకు స్థలం, నిధులు సమకూర్చిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు నవీన్ కు కృతజ్ఞతలు తెలియజేసిన టైలర్స్ అసోసియేషన్






**కాకినాడ జిల్లా జగ్గంపే ట ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట పట్టణంలోని శ్రీ షిరిడి సాయి ప్రైమరీ టైలర్స్ కో ఆపరేషన్ సొసైటీ అసోసియేషన్ టైలర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మంచినీరు చెరువు గట్టు పక్కన గల సంఘ భవనం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రెసిడెంట్ కె రమణ, వైస్ ప్రెసిడెంట్ టీ 4 శ్రీను హాజరై మొదట కుట్టు మిషన్ సృష్టికర్త విలియమ్స్ హోవే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం టైలర్స్ జండా ఆవిష్కరించి జండా వందనం చేశారు. జగ్గంపేట పట్టణంలోవిలియమ్స్ హోవే చిత్రపటంతో ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు పెరిగి పోతున్న రేడిమేడ్ రంగం ప్రభావంతో మేర కులస్తులు, దీనిపై ఆధారపడి జీవించే అనేక కుటుంబాల పరిస్థితి ఆగమ్యగో చరంగా మారిందన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ సహకారంతో టైలర్ అసోసియేషన్ భవనానికి స్థలం, నిధులు సమకూర్చగా భవనం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ఇల్లు లేని టైలర్స్ అందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను కోరుకుంటున్నామని తెలియజేశారు. టైలర్స్ ను అన్ని విధాల ఆదుకోవాలని కూటమి ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో గౌరవాధ్యక్షులు వై నాగబాబు, సెక్రెటరీ కే నాగేశ్వర రావు (చిన్ని) ట్రెజరర్ ఏ ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ ఎన్ వాసు, శ్రీ షిరిడి సాయి ప్రైమరీ టైలర్స్ కో ఆపరేషన్ సొసైటీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సున్నిపెంట డిగ్రీ కళాశాల నందు ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం





**శ్రీశైలం ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** సున్నిపెంట స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ సైన్సీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కాల్యక్రమానికి ఇన్చోర్జ ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. బుచ్చయ్య గారు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ శివ నాగిరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ సివి రామన్ చేసిన సేవలకు గుర్తుగా రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరించిన దినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 నాడు జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహిస్తున్న మనీ పేర్కొన్నారు.ఇన్చార్జి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నిత్యజీవితంలో సైన్స్ యొక్క ప్రాముఖ్యతను పేర్కొంటూ నూతన ఆవిష్కరణలు జరగాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర అధ్యాపకుడు .పూర్ణేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ జ.ఎ. రామన్ అవిష్కరణలకు నోబుల్ బహుమతిని ప్రభానం దేశాలని ఈ బహుమత భారతదేశానికి గర్వకారణం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు ఎస్. మహేశ్వర్ రెడ్డి, ఆంగ్ల అధ్యాపకురాలు టి. ఇందిరా ప్రియదర్శిని, ూఖ. షాహిదా బేగం, డాక్టర్ వై. కిరణ్ కుమార్, . మీనాక్షి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తెర్నేకల్ గ్రామంలో వైభవంగా శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టాపన




**దేవనకొండ, ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** దేవనకొండ మండలం తెర్నెకల్ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆలూరు టిడిపి ఇన్చార్జి వైకుంఠం జ్యోతి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ళ బొజ్జమ్మ, పత్తికొండ డి.యస్.పి. వెంకటరామయ్య, మరియు ఆలూరు జనసేన ఇన్చార్జి తెర్నేకల్ వెంకప్ప, దేవనకొండ మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా విగ్రహానికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించిన అనంతరం, అతిథుల చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ళ బొజ్జమ్మ మాట్లాడుతూ.. ఆదికవి వాల్మీకి మహర్షి చూపిన మార్గం అందరికీ ఆదర్శనీయమని, ఆయన ఆశయాలను గౌరవిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చిన్న వెంకప్ప, పెద్ద వెంకప్ప, రాజు, మధు, నాగేష్‌లతో పాటు తెర్నెకల్ వాల్మీకి సోదరులు, వాల్మీకి సంఘం నాయకులు మరియు టీడీపీ అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.

## ఘనంగా చెరుకుపల్లి లో టైలర్స్ డే



**( రేపల్లె నియోజకవర్గ ఇంచార్జి: సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి ,ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని చెరుకుపల్లి గ్రామంలో శనివారం టైలర్స్ డే సందర్భంగా చెరుకుపల్లి టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 100 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కుట్టు మిషన్ సృష్టికర్త విలియమ్స్ ఒవే చిత్రపటానికి పూలమాలలు వేసి అసోసియేషన్ సభ్యులు నివాళు లర్పించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో తమ సమస్యల పరిష్కారానికి సంబంధించి మెమొరండాన్ని అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ కె శ్రీనివాసరావు, చంద్రమౌళి, కే నాగేశ్వరావు, జి శ్రీనివాసరావు, చింపిరి భాస్కరరావు, ఎస్ కే బాజీ, దుర్గాప్రసాద్ ,ఈశ్వరరావు, పలువురు టైలర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆలమూరు పసుపులేటి గూడెంలో ఉదయాన్నే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**ఆలమూరు, ఫిబ్రవరి 28(అఖండ భూమి న్యూస్):**మండల కేంద్రం ఆలమూరు గ్రామం పసుపులేటి గూడెంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. సాధారణంగా నిర్ణయించిన తేదీకి ఒక రోజు ముందుగానే, తెల్లవారుజామున ఆరు గంటలకే లబ్ధిదారుల గృహాల వద్దకు చేరుకుని పింఛన్లు అందజేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.గ్రామంలోని వృద్ధులు,వితంతువులు, దివ్యాంగులు తదితర లబ్ధిదారులు ఉదయాన్నే పింఛన్ అందుకోవడంతో సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు సమయానికి అందితేనే ప్రజలకు ఉపశమనం కలుగుతుందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి సభ్యులు రామానుజుల శేషగిరిరావు స్వయంగా పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందించే భరోసా పింఛన్ సమయానికి చేరేలా కృషి చేయడం తమ బాధ్యత అని తెలిపారు.



గ్రామస్థుల సంక్షేమమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.అలాగే, జనసేన పార్టీ సీనియర్ నాయకుడు మరియు ఆంధ్రప్రదేశ్ ఐక్య కాపునాడు ఆలమూరు మండలం అధ్యక్షుడు గొర్రిపూడి పెదకాపు మాట్లాడుతూ పేదల పట్ల మమకారం ఉండాలంటే సేవా దృక్పథం అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామస్థులకు మరింత సులభంగా అందేలా ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని సూచించారు. పింఛన్ అందుకున్న లబ్ధిదారులు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పెద్దలు కూడా ఈ ముందస్తు పంపిణీ కార్యక్రమాన్ని అభినందించారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం లక్ష్యంగా తీసుకుని ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని స్థానికులు ఆకాంక్షించారు. ఉదయం వేళ నుంచే గ్రామంలో కనిపించిన ఈ కార్యక్రమం పసుపులేటి గూడెంలో ఆదర్శనియంగా కొనసాగింది.

## విద్యార్థులు సైన్స్ పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి ఎంఈఓ శ్రీనివాసరావు

**మాచవరం ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి సైన్స్ పై మక్కువ చూపాలని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు అన్నారు పిడుగురాళ్ల పట్నంలోని మిలిటరీ కాలనీలో ప్రాథమిక పాఠశాలలో శనివారం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు ఈ సందర్భంగా చిన్నారులు వివిధ రకాల పరికరాలను తయారు చేసి ప్రదర్శనగా ఏర్పాటు చేశారు ఈ సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాలు నిర్వహించేందుకు పలు పాఠశాల నుండి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు సైన్స్ ద్వారా దేశ ప్రగతిని తెలుసుకోవచ్చునని అలాగే నేటి సమాజంలో సైన్స్ ఎంతో విలువల కలిగిన విద్య అని ఎంఈఓ శ్రీనివాసరావు అన్నారు ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు



## కొపనాతి వారి నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిర్ల, డాక్టర్ చల్లా



**ఆలమూరు, ఫిబ్రవరి 28(అఖండ భూమి న్యూస్):**మండల కేంద్రం ఆలమూరులోని ఎస్ వి ఫంక్షన్ హాల్లో జరిగిన కొపనాతి శ్రీనివాస్ కుమార్తె నిశ్చితార్థ వేడుకలో పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించిన వైయస్సార్ సిపి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు. ఈ కార్యక్రమంలో ఆలమూరు మండల వైసిపి కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, వైసిపి నాయకులు నామాల శ్రీనివాస్, నెక్కంటి బుజ్జి, యనమదల నాగేశ్వరావు,తోరాటి రాంబాబు,సర్పంచ్ నాతి లావణ్య,ఉపసర్పంచ్ చల్లా లక్ష్మీభూషణం,చల్లా నానాజీ,పంచాయితీ బోర్డు మెంబర్లు ఎలుగుబంటి బూరయ్య,ఎరుకొండ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## లెప్రసీపట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి: డాక్టర్ సోమ్లా నాయక్

**(రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోనే కావూరు గ్రామంలో లెప్రసీ పట్ల ప్రజలు అవగాహన కలిగి తగిన సమయంలో చిన్నపాటి వైద్య సలహాలు పాటించడం ద్వారా అరికట్టవచ్చునని డి ఎల్ ఎ టి ఓ సోమ్లా నాయక్.అన్నారు. కావూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. టీనేజ్ వయసులో బాల్య వివాహాలు వలన తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని కావున బాల్య వివాహాలను ఎట్టి పరిస్థితుల్లో చేసుకోరాదని డి పి హెచ్ ఎన్ఓ సుగుణ అన్నారు. ఈ సందర్భంగా ఎన్సిడిసిడి, ఏ ఎన్ సి విజిట్లు, తదితర పథకాల తీరు గురించి వైద్య సిబ్బందితో సమీక్ష చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు జుబేదా, సమద్, సి హెచ్ ఓ వాణి, హెచ్ వి రాజకుమారి, హెచ్ ఎస్ శ్రీనివాసరావు, హెచ్ ఈ అరణ ,ఏఎన్ఎంలు ,ఆశాలు, ఎం ఎల్ హెచ్ పి లు పాల్గొన్నారు.



## మహోన్నత వ్యక్తి విలియమ్స్ హోవే

టైలర్స్ ప్రెసిడెంట్ మేడిశెట్టి నాగేశ్వరావు



**శంఖవరం, ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** కుట్టుమిషన్ కనిపెట్టిన మహోన్నత వ్యక్తి విలియన్స్ హటరీవే అని టైలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, మేడిశెట్టి నాగేశ్వరావు అన్నారు మండల కేంద్రమైన శంకవరం గ్రామంలో శివ దుర్గ టైలర్స్ అసోసియేషన్ మరియు వర్కర్స్ యూనియన్ దర్జీల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి, ముందుగా విలియమ్స్ హటరీవే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అన్నపూర్ణ మెడికల్ షాప్ ప్రొప్రైటర్ బోండా జగదీష్ ముందుగా శివదుర్గా టైలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మేడిశెట్టి నాగేశ్వరరావుకి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు, అనంతరం యూనియన్ సభ్యులు కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో టైలర్స్ మాట్లాడుతూ కుట్టు మిషన్ కనిపెట్టడం వలనే మనం జీవనోభృతి కొనసాగిస్తున్నామని, రెడీమేడ్ దుస్తులు వల్ల కష్టమర్లు కుట్టించడం. తగ్గించారు అన్నారు టైలరింగ్ నేర్చుకోవడానికి యువత ఎంతో ఉ త్సాహంగా వచ్చి గురుదక్షిణ ఇచ్చి నేర్చుకునే వారు, ఇప్పుడు టైలరింగ్ విద్య నేర్చుకోమంటే ఎవరు ముందుకు రావటం లేదని ముందు ముందు టైలరింగ్ వెనుకబడి పోతుందేమోనని అన్నారు అనంతరం టైలర్స్ యువత కలిపి సహపంక్తి భోజనాలు చేశారు ఈ కార్యక్రమంలో సెక్రటరీ నక్కా శ్రీనివాస్, విష్ణు, వీర్రాజు యండమూరి శ్రీధర్ బాబు, శ్రీకాకుళం రమణ, తదితరులు పాల్గొన్నారు,

## విద్య ఉంటే ఉజ్వల భవిష్యత్తు

## మీవెంటే.ఎస్ఐ సంపత్ కుమార్



**పుల్లల చెరువు ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు విద్యద్వారానే ఉన్నతమైన భవిష్యత్తును పొందగలుగుతారని ఎస్సై సంపత్ కుమార్,ఎంఈవో ఇందిరా ప్రసాద్ అన్నారు.శనివారం నాడు పుల్లలచెరువులోని పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలను ప్రధానోపాధ్యాయులు వెంకట్ ప్రభూజీ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ముందుగా సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పలువురు వక్తలు,పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమవంతుగా సహకరిస్తామన్నారు.1962 వ సంవత్సరంలో ఏర్పాటైన ఈ పాఠశాల ఎందరికో ఉన్నత భవిష్యత్తు అందించేందుకు బాటలు వేసిన విషయాన్ని గుర్తు చేశారు.స్కూల్ కమిటీ చైర్మన్ కొలుకులూరి కృష్ణయ్య,టీడీపీ మాజీ కన్వీనర్ పయ్యావుల ప్రసాద్,నాయకులు హనుమంతరావు,భాస్కర్,సర్పంచ్ ఓబులేష్,జీవి గురునాదం,ఇదెమ్మ,ఆర్మీ బుజ్జి,మేడికొండ రామారావు,పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ బరోసా పింఛను పంపిణీ కార్యక్రమం

పుల్లలచెరువు మండల పార్టీ అధ్యక్షుడు పోట్ల గోవిందు



**పుల్లలచెరువు ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశానుసారంలిమార్కాపురం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గం పుల్లలచెరువు మండలంలోని ఐ.టీ.వరం గ్రామంలో సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికీ తిరిగి పింఛన్లు పంపిణీ చేసిన పుల్లలచెరువు మండల పార్టీ అధ్యక్షుడు పోట్ల గోవిందు, ముటుకుల సొసైటీ చైర్మన్ పావులూరి యోగయ్య , యూనిట్ సభ్యులు సూరాబతుని రమేష్ ,గ్రామపార్టీ అధ్యక్షుడు నాసరయ్య ,మాజీ సర్పంచ్ మగులూరి శ్యామిల్ తదితరులు పాల్గొన్నారు

## వీరాయపాలెంలో ఇంటింటికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



**ఎర్రగొండపాలెం ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ లను , గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాలతో శనివారం రోజు ఉదయాన్నే యర్రగొండపాలెం మండలం వీరాయపాలెంలో ఇంటింటికి వెళ్లి పేదల,వృద్ధుల,వికలాంగులకు పింఛన్ పంపిణీ చేయడం జరిగింది అన్నారు.

## అన్నమాట ప్రకారమే ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ. ఎమ్మెల్యే యరపతినేని

**మాచవరం ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** అన్నమాట ప్రకారమే ఎన్డీఏ కోటని ప్రభుత్వం వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేస్తుందని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు శనివారం గురజాల నియోజకవర్గం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎప్పుడు ఒకటో తారీకు ఆదివారం వచ్చిన ముందు రోజే పెన్షన్లు పంపిణీ చేయడం గర్వంగా ఉందని అందుకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అభినందనలు తెలియజేస్తున్నా అన్నారు. దేశంలో ఆర్థికంగా ముందుకు సాగుతున్న రాష్ట్రాల్లో కూడా పెన్షన్లు తక్కువ ఇస్తున్నారని ఒక ఆంధ్రప్రదేశ్లోని 4000 రూపాయలు నుండి 15వేల రూపాయల వరకు పెన్షన్లు మంజూరు చేసిన ఘనత ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వానికి అన్నారు. తెల్లవారుజాము నుండి బయోమెట్రిక్ ద్వారా లబ్ధిదారులకు సచివాలయం సిబ్బంది మరియు కుటమి నాయకులు కలిసి ఈ పెన్షన్లు పంపిణీ చేస్తున్నారు అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు పట్టణ అధ్యక్షులు పిల్లి చెన్నారావు పాండురంగ శ్రీనివాసరావు మైనార్టీ నాయకులు అమీర్ అలీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరాస్వామి మున్సిపల్ కమిషనర్ సచివాలయం సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు



## గడప గడపకు ఎన్ టి ఆర్ పెన్షన్లు పంపిణి చేసిన టీడీపీ నాయకులు.



**యర్రగొండపాలెం, ఆర్ సి ఇంచార్జ్ ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలంలో 1 వి తారీకు ఆదివారం కావడంతో ముందస్తుగా 28 నాడే పెన్షన్ల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. శనివారం నాడు టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు పట్టణంలోని క్లస్టర్ ఇంచార్జి -2 షేక్ మస్తాన్ వలి (మ్యాక్స్)పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్ టి ఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమం నిర్వహించి సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్ దారులకు పింఛన్ లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఉదయం 7 గంటల నుండే సచివాలయ సిబ్బందితో కలిసి టీడీపీ శ్రేణులు పింఛన్ లను పంపిణి చేశారు.కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది దేవదానం,బూత్ ఇంచార్జ్ లు ఓర్సు వెంకటేశ్వర్లు,దొంతా వెంకట్రావు గౌడ్,షేక్ యూసుఫ్,షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

## మాచవరంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ. డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్

**మాచవరం ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం తెల్లవారుజాము నుండి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు. ఆయా గ్రామాల్లో సచివాలయం సిబ్బంది బయోమెట్రిక్ ద్వారా నేరుగా లబ్ధిదారులకే ఈ పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు ఇందులో భాగంగా మాచవరం గ్రామంలో డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ పెన్షన్లు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒకటో తారీకు ఆదివారం కావడంతో ముందు రోజే ఈ పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు శనివారం సాయంత్రం వరకు పెన్షన్లు పంపిణీ చేసి మిగిలినవి ఆదివారం కూడా లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు పలు శాఖల అధికారులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు



# ఘనంగా రిఫరల్ స్కూల్‌లో నేషనల్ సైన్స్ డే వేడుకలు

గ్రామీణ విద్యార్థుల్లో శాస్త్రీయ చైతన్యం..

శంఖవరం ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్): గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించాలనే లక్ష్యంతో రిఫరల్ స్కూల్‌లో నేషనల్ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని సంస్థ ఫౌండర్ వ్యవస్థాపకులు మటీనా, బ్రూనో ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. చైర్మన్ ఓ కరస్పాండెంట్ ఎన్. స్లెస్సర్ బాబు, రిఫరల్ డైరెక్టర్ రవీంద్ర, మేనేజర్లు ఆర్. కేశవరావు, ప్రసాద్, కోఆర్డినేటర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలనే ఉద్దేశంతో పాఠశాలలో అనేక సంవత్సరాలుగా శాస్త్రీయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రామీణ విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకురావడానికి లక్షల రూపాయల వ్యయంతో “మేకర్స్ స్పేస్” మరియు హైటెక్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో రాస్ప్బెర్రీ కంప్యూటర్ ప్రోగ్రామ్స్, డిజిటల్ 3డి డిజైనింగ్, సి ఎ డి సాఫ్ట్‌వేర్, 3డి ప్రింటర్లు, లేజర్ కట్టింగ్ యంత్రాలు వంటి ఆధునిక పరికరాలను వినియోగిస్తూ విద్యార్థులు ఆచరణాత్మకంగా విద్యను అభ్యసిస్తున్నారు. సుమారు 500కి పైగా ప్రాజెక్టులను విద్యార్థులు స్వయంగా రూపొందించి ప్రదర్శించారు. రోబోట్స్, మోడల్ కార్లు, సోలార్ విలేజ్, స్మార్ట్ విలేజ్ నమూనాలు, ప్రకృతి విపత్తులను



ముందుగానే తెలియజేసే అలర్ట్ సిస్టమ్స్, సెక్యూరిటీ మరియు ఫైర్ అలర్ట్స్, చెట్ల సంరక్షణపై అవగాహన మోడల్స్, డీఎన్ఏ మరియు బ్లడ్ టెస్ట్ నమూనాలు, గ్యాస్ డిటెక్టర్, ఆటోమేటిక్ ఇరిగేషన్ సిస్టమ్ వంటి విభిన్న ప్రాజెక్టులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఇంట్లో ఉపయోగించే వేస్ట్ పేపర్ మరియు ఇతర ఉపయోగించిన వస్తువులతో సృజనాత్మక పరికరాలను తయారు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా చైర్మన్ ఎన్. స్లెస్సర్ బాబు మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్ నైపుణ్యాభివృద్ధి, పరిశోధనా దృక్పథం మరియు విజ్ఞాన పెంపుదలకు ఖర్చుకు వెనుకాడకుండా అన్ని సౌకర్యాలను అందిస్తున్నామని తెలిపారు. “గ్రామీణ విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు. వారి ప్రతిభకు సరైన వేదిక కల్పించడమే మా లక్ష్యం” అని పేర్కొన్నారు. డైరెక్టర్ రవీంద్ర మాట్లాడుతూ, శాస్త్రీయ ఆలోచన, ఆవిష్కరణలు మరియు స్థిరమైన అభివృద్ధి ద్వారా వికసిత



భారత్ నిర్మాణంలో బాల బాలికలు సమానంగా ముందుకు రావాలని ఆకాంక్షించారు. కంప్యూటర్ విద్యతో పాటు స్వయం శక్తి, స్కిల్ డెవలప్‌మెంట్ కోసం ప్రత్యేక తరగతులు, ప్రాజెక్ట్ ఆధారిత బోధన విధానం అమలు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, స్థానిక నాయకులు, మీడియా ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై తిలకించారు. పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రోత్సాహకంగా బంగారు పతకాలు, సర్టిఫికెట్లు మరియు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు నరసింహరావు, సురేంద్ర తదితర సిబ్బంది, విద్యార్థుల కృషితో ఈ సైన్స్ డే వేడుకలు విజయవంతంగా ముగిశాయి. గ్రామీణ ప్రాంతంలో ఇలాంటి శాస్త్రీయ వేదికలు ఏర్పడటం విద్యా రంగంలో సానుకూల మార్పులకు దారి తీస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

## కొత్త గొల్ల విడిపి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల్లో ప్రధానమంత్రి మనసులో మాట కార్యక్రమం

ప్రచారమయ్యే మన్ కీ బాత్ లైవ్లో మాదాల. సూర్యనారాయణ





**యర్రగొండపాలెం ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం మండలంలోని కొత్త గొల్ల విడిపి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నందు ప్రధానమంత్రి మనసులో మాట కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు పిల్లలు ప్రతి నెలలో చివరి ఆదివారం 11.50 నిమిషాలకి తెలుగులో ప్రచారమయ్యే మన్ కీ బాత్ లైవ్లో పాల్గొని ప్రశ్నలకు సమాధానం ఇచ్చినవారు బహుమతులు అందుకోవటం జరుగుతుంది అని పిల్లలకు వివరించటం జరిగింది మరియు శనివారం రోజు మెనూ ప్రకారం పిల్లలకు సరిపడా భోజనం పెడుతున్నారా లేదా అనే విషయాన్ని పిల్లలతో అడిగి తెలుసుకోవడం జరిగింది మరియు కొత్తగా 6 నుంచి 9వరకు. విద్యాబోధన ఏర్పడడం వలన పిల్లలకు క్లాస్ రూములు మరియు లేడీస్ టాయిలెట్స్ సరిపడా లేకపోవడం గమనించి ఒంగోల్ జిల్లా ఆఫీసర్ వా.వా.వా సర్వ శిక్ష అభియాన్ అధికారితో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది మరియు మా నాయకులు కూటమి ఇన్చార్జి శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు దృష్టికి తీసుకెళ్లి సమస్యను తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# ముద్ర హై స్కూల్స్ నందు ఘనంగా సైన్స్ డే వేడుకలు





**పుల్లల చెరువు ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం లోని ముద్ర హై స్కూల్స్ నందు ఘనంగా సైన్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ నమూనాలను సందర్శించిన చైర్మన్ నాగార్జున రెడ్డి , డైరెక్టర్ సుబ్బారెడ్డి,అడ్మినిస్ట్రేటివ్ అధికారి రవికుమార్ విద్యార్థులకు సైన్స్ డే శుభాకాంక్షలు అందించారు. ముఖ్య అతిథులుగా వచ్చిన మండల విద్య అధికారులు ఆంజనేయులు మరియు మల్లు నాయక్ మాట్లాడుతూ శాస్త్రం విజ్ఞానం దేశ అభివృద్ధికి మూలస్థానం అని అన్నారు విద్యార్థుల్లో చిన్న వయసు నుంచే శాస్త్రీయ దృక్పథం పెంపొందించాల్సిన అవసరం ఉందని సూచించారు కేవలం పాఠ్యపుస్తకాలికే పరిమితం కాకుండా ప్రయోగాల ద్వారా నేర్చుకుంటేనే నిజమైన జ్ఞానం సాధ్యమవుతుందని అన్నారు భారతదేశానికి శాస్త్రవేత్తలు వారసత్వం గొప్పదని విద్యార్థులు భవిష్యత్తులో శాస్త్ర రంగంలో రాణించి దేశానికి కీర్తి తేవాలని ఆకాంక్షించారూ రిపబ్లిక్ డే రోజు కలెక్టర్ రాజాబాబు చేతుల మీదుగా ఉత్తమ వాద అందుకున్న మండల విద్యాధికారి ఆంజనేయులు గారిని డైరెక్టర్ సుబ్బారెడ్డి గారు ఘనంగా సన్మానించారు అనంతరం చిన్నారులు ఏర్పాటు చేసిన సైన్స్ నమూనాలు చూపరులను విశేషంగా అలరించాయి. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## చిన్నారి పూర్ణిమకు ఆపన్న హస్తం ముస్లిం యూత్ సొసైటీ



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లా ఎర్రగొండపాలెం పట్టణ చిన్నారి పూర్ణిమ వైద్య ఖర్చులకు పూర్ణిమ మామయ్య పిక్కిలి కృష్ణ గకి ?33886 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్.లి ఇస్మాయిల్ మాట్లాడుతూ చిన్నారి పూర్ణిమ తొందరగా కోలుకోవాలని అల్లా కి దువా చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం యూత్ సొసైటీ సభ్యులు షేక్ చోటు షేక్ సత్తార్ షేక్ షరీఫ్ షేక్ జానీ సయ్యద్ ముక్తియార్ తదితరులు పాల్గొన్నారు.

## జి.విట్ స్కూల్ లో నేషనల్ సైన్స్ డే కార్యక్రమలు ప్రారంభించిన ప్రత్తిపాటి




**చిలకలూరిపేట ఫిబ్రవరి 28( అఖండ భూమి న్యూస్):** నేషనల్ సైన్స్ డే సందర్భంగా పట్టణంలోని, జి.విట్ స్కూల్ నందు స్కిల్ టెక్ కార్నివల్ ఢ సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ఎక్స్పో ను మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు మెగా సైన్స్ ఎక్స్పో లో పెట్టిన వివిధ రకాల రోబోలు, ఎలక్ట్రిక్ పరికరాలు పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ముఖ్యంగా శరీరంలోని వివిధ భాగల పనీతిరు వివరించే సైన్స్ ఎగ్జిబిషన్ బాగా ఆకట్టుకుంటుంది అని ప్రత్తిపాటి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ ఉదయ్ కుమార్, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు బత్తినేని శ్రీనివాసరావు, అమరా రమాదేవి, టీడీపీ నాయకులు తుబాటి శ్రీహరి, మద్దిబోయిన శివ, ముల్లా కరీముల్లా, మురకొండ మల్లిబాబు, బేరింగ్ మౌలాలి, అధ్యాపకులు, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాతవరంలో టైలర్స్ డే ఘనంగా నిర్వహించిన ప్రెసిడెంట్ కొమ్మన శివ నాగేశ్వరరావు




**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామంలో జాతీయ టైలర్స్ డే సందర్భంగా శ్రీ దుర్గా కోటమ్మ తల్లి సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు కొమ్మన శివ నాగేశ్వరరావు శివ టైలర్ ఆధ్వర్యంలో శనివారం టైలర్స్ డే ఘనంగా నిర్వహించారు ముందుగా సంఘ సభ్యులతో నాతవరం గ్రామపంచాయతీ నుండి ర్యాలీగా బయలుదేరి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చేరుకొని హాస్పటల్ డాక్టర్లు మరియు వైద్య సిబ్బంది కలిసి పేషెంట్లకు వృద్ధులకు పాలు పండ్లు రొట్టెలు పంపిణీ చేసి అంతర్జాతీయ టైలర్స్ డే శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం శివ టైలర్ మాట్లాడుతూ మా యూనియన్ గత 50 ఏళ్ల నుండి ఉందని దీనిపైనే ఆధారపడి జీవిస్తున్నామని కార్మికులకు మమ్మల్ని గుర్తించి 50 ఏళ్లకే పింఛన్ మంజూరు చేయాలని అర్హులైన ప్రతి ఒక్కరికి ఎండ్ల స్థలములు మంజూరు చేయాలని స్కిల్ డెవలప్మెంట్ ఆదరణ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి కుట్టు మిషన్లు పెట్టుబడిన ఆర్థిక సాయం అందించాలని ఆయన అన్నారు 1996వ సంవత్సరంలో అప్పటి రాష్ట్ర ఉమ్మడి మంత్రివర్యులు చింతకాయలపాత్రుడు నాతవరం గ్రామానికి 35 మిషన్లు మంజూరు చేశారని మరల నాతవరం గ్రామంలో గల అర్హులైన దర్జీ పనివారిని గుర్తించి కుట్టు మిషన్ లో ఆర్థిక సహాయం అందించాలని ఆయనకు రుణపడి ఉంటామని గత పాలకులు ప్రభుత్వ నాయకులు ఎటువంటి అర్హత లేని టైలర్ గుర్తించి టైలర్లకు పదివేల రూపాయలు ఇచ్చారని అర్హులైన వారిని ప్రక్కన పెట్టారని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో కాలిపు బాబ్జి ఆశపు చిన్నబ్బాయి తంగేటి సత్యనారాయణ మేడిది సత్యనారాయణ కనితి సత్తిబాబు కొమ్మన అప్పారావు పొమ్మన మల్లిబాబు గీడుతూరి వరహాల బాబు అంకం రెడ్డి పెదబాబు నారాయణమూర్తి కొండ్రాపు రాజి రామోజీ కోటేశ్వరరావు కొమ్మూరి సత్యలింగం మేడిది సత్యనారాయణ టైలర్స్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## జోగంపేటలో 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ

-స్పాజ్ పింఛన్ అందజేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు



**గొలుగొండ ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలంలోని జోగంపేట గ్రామంలో శనివారం 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన నీలం వరహాలమ్మకు మంజూరైన వితంతు పింఛన్‌ను అధికారులు, ప్రజాప్రతినిధులు స్వయంగా ఆమె ఇంటికే వెళ్లి అందజేశారు. వరహాలమ్మ భర్త గంగరాజు ఇటీవల మరణించడంతో ప్రభుత్వం నెలకు రూ.4,000 పింఛన్ మంజూరు చేయగా, శనివారం ఆ నగదును ఆమెకు బట్వాడా చేశారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ ఎంపీడీఓ శ్రీనివాసరావు, అనకాపల్లి జిల్లా పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జోగంపేట సర్పంచ్ జువ్వల లక్ష్మి దేవుడు, మాజీ సర్పంచ్ సుర్ల బాబ్జి, ఇతర నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిగర్ల అప్పలనాయుడు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు కొండంత అండగా నిలుస్తున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. భర్తను కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వరహాలమ్మకు ఈ పింఛన్ ఎంతో ఉపశమనమని తెలిపారు. తమ వద్దకే వచ్చి పింఛన్ అందించడంపై లబ్ధిదారురాలు హర్షం వ్యక్తం చేశారు.

## చనిపోయిన కార్యకర్త (కేవీ) ప్రసాద్ కుటుంబానికి ఆర్థిక సాయం



**పుల్లల చెరువు ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్ర శేఖర్ ఆదేశాల మేరకు ఇటీవల చనిపోయిన పుల్లల చెరువు వైస్సార్సీపీ కార్యకర్త కేవీ ప్రసాద్ పెద్దకర్మ సందర్భంగా ఈరోజు వాళ్ళ కుటుంబానికి అండగా వారికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది.సహాయం చేసిన వారు పుల్లల చెరువు మండల వైయస్సార్సీపి కన్వీనర్ దోమకాల వెంకశ్వర్లు 10,000 వేల రూపాయలు, ప్రకాశం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్లకుంట జానకి రఘు 10,000 వేల రూపాయలు చాపలమడుగు సర్పంచ్ తమ్మినేని సత్యనారాయణ రెడ్డి (సత్తి రెడ్డి) 10,000 వేల రూపాయలు యువ నాయకుడు కంచర్ల దినేష్ 5000వేల రూపాయలు మొత్తం 35,000 ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాగే వైఎస్ఆర్సిపి నాయకులు ప్రతి కుటుంబానికి ఎమ్మెల్యే తాటిపత్రి చంద్రశేఖర్ ఆదేశాలతోవైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అండగా ఉంటారని ఈ సందర్భంగా తెలియజేశారు. వైఎస్ఆర్సిపి పార్టీని నమ్ముకున్న నాయకులను పట్టు విడవకుండా కాపాడుకుంటామని పార్టీకి బలం కార్యకర్తలని అభిమానులని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో,యర్రగొండపాలెం మండల కన్వీనర్ ముసలారెడ్డి ,మల్లపాలెం సర్పంచ్ ఆవుల రమణారెడ్డి వ్యక్తిగత సహాయకులు సవలం కోటేశ్వరరావు గ్రామ నాయకులు వెంకటేశ్వర్లు,కంచర్ల ఏడుకొండలు,దినేష్, ఓ.అంజి,ఆనంద రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన సర్పంచ్ శివపార్వతి



**మాచవరం ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం సింగ రుట్ల లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ వేడుకలు సందర్భంగా పిల్లుట్ల గ్రామ సర్పంచ్ లగవరపు శివ పార్వతి సాంబశివరావులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు ఈ సందర్భంగా ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు నిర్వహించి కొండపై నుంచి కళ్యాణ మండపానికి తోడుకొని వచ్చారు అనంతరం అంగరంగ వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కర్పూరపు ఫౌండేషన్ అధ్యక్షులు కర్పూరపు వెంకటేష్ దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# తంటికొండ దేవస్థానం పునర్నిర్మాణానికి రూ.6 కోట్లు కోరిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




**గోకవరం, ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గానికి చెందిన ప్రముఖ ఆలయ అభివృద్ధి అంశం తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సమావేశంలో ప్రాధాన్యత సంతరించుకుంది. తూర్పుగోదావరి ప్రాంతంలోని ప్రాచీన ఆలయాల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలనే దిశగా కీలక నిర్ణయాలపై చర్చలు జరిగాయి.

**టీటీడీ పాలకమండలి సమావేశం ప్రారంభం**

తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సమావేశం నేడు నిర్వహించబడింది. సమావేశానికి చైర్మన్ బి ఆర్ నాయుడు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ అంచనాలను పరిశీలించి ఆమోదించే దిశగా సమావేశం కొనసాగింది.

**అధికారుల పాల్గొనడం**

సమావేశంలో టీటీడీ కార్యనిర్వహణాధికారి ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈఓ సీహెచ్ వెంకయ్య చౌదరితో పాటు ఇతర బోర్డు సభ్యులు పాల్గొన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలు, దేవస్థానాల నిర్వహణ, భక్తులకు మెరుగైన సౌకర్యాలపై చర్చించారు.

**తంటికొండ దేవస్థానం అంశంపై ప్రస్తావన**

ఈ సందర్భంగా జగ్గంపేట శాసనసభ్యుడు, టీటీడీ పాలకమండలి సభ్యుడు జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రాచీన ఆలయం తంటికొండ దేవస్థానం ప్రస్తుతం శిధిలావస్థకు చేరుకుందని పేర్కొన్నారు. భక్తుల విశ్వాసానికి కేంద్రబిందువైన ఈ ఆలయాన్ని పునర్నిర్మించడం అత్యవసరమని తెలిపారు.

**రూ.6 కోట్ల నిధుల కోసం విజ్ఞప్తి**

ఆలయ పునర్నిర్మాణానికి టీటీడీ నుంచి రూ.6 కోట్లు కేటాయించాలని చైర్మన్ బి ఆర్ నాయుడు మరియు పాలకవర్గ సభ్యులను కోరారు. ఆలయ అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదలకు సంబంధించి అంచనా నివేదికను కూడా బోర్డుకు సమర్పించారు. ఈ చర్యల ద్వారా ఆలయానికి పూర్వ వైభవం తీసుకురావాలని అభిలషించారు.

**పంచాంగ క్యాలెండర్ ఆవిష్కరణ**

సమావేశం అనంతరం టీటీడీ పంచాంగం, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో చైర్మన్ బి ఆర్ నాయుడు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మరియు ఇతర పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు. భక్తులకు పంచాంగం అందుబాటులో ఉంచే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

**ప్రాంతీయ ఆలయాల అభివృద్ధిపై దృష్టి**

ఈ సమావేశం ద్వారా ప్రాంతీయ దేవాలయాల అభివృద్ధి, భక్తుల సౌకర్యాల పెంపు, సాంప్రదాయాల పరిరక్షణకు టీటీడీ కట్టుబడి ఉందని స్పష్టమైంది. తంటికొండ దేవస్థానం పునర్నిర్మాణానికి నిధులు మంజూరైతే ఆ ప్రాంతానికి ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాధాన్యత మరింత పెరుగుతుందని భావిస్తున్నారు.

## రూ.8.40 కోట్లతో చేపట్టిన రోడ్ల మరమ్మతులకు శంకుస్థాపన చేసిన ప్రత్తిపాటి

నియోజకవర్గంలోని రోడ్ల సమస్యని అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాను

ప్రాధాన్యతాక్రమంలో ప్రభుత్వం రోడ్ల సమస్యను పరిష్కరిస్తుంది




**చిలకలూరిపేట ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గంలోని అన్నిప్రధాన, ఇతర ఆర్ ఢ బీ రోడ్ల నిర్మాణం, విస్తరణ, మరమ్మతులు, అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని, అసెంబ్లీలో సమస్యను ప్రస్తావించానని, ప్రాధాన్యతాక్రమంలో ప్రభుత్వం త్వరలోనే రోడ్లసమస్యను పరిష్కరిస్తుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు.రూరల్ మండలం కట్టుబడివారిపాలెం, నాదెండ్ల మండలంలో సాతులూరు గ్రామలలో రూ.8.40 కోట్లతో చేపట్టిన రోడ్ల మరమ్మత్తుల పనులకు శంకుస్థాపన చేశారు. యూటీ నుంచి కట్టుబడివారి పాలెం (కమ్మవారి పాలెం మీదుగా), వేలూరు -- గణపవరం రోడ్డుకు 4కోట్ల రూపాయల నిధులతో అలానే సాతులూరు గ్రామం నుండి దింతెనపాడు గ్రామం వరకు 4.40 కోట్ల రూపాయల నిధులతో రోడ్ల మరమ్మతులకు శనివారం ప్రత్తిపాటి కూటమినాయకులతో పనులు ప్రారంభించారు.. అనంతరం ఆయన గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు.

**రోడ్ల నిర్మాణంపై ప్రభుత్వం ఎప్పుడూ సానుకూలమే..**

నియోజకవర్గంలోని రోడ్ల సమస్యను మొన్ననే అసెంబ్లీ ద్వారా ప్రభుత్వానికి తెలియచేశానని, రోడ్ల నిర్మాణంపై ప్రభుత్వం ఎప్పుడూ సానుకూలంగానే ఉంటుందని ప్రత్తిపాటి చెప్పారు. చిలకలూరిపేట నుంచి కోటప్పకొండకు వెళ్లే అన్నిరోడ్లను అభివృద్ధి చేయాలని కోరానన్నారు. నరసరావుపేట రోడ్డు విస్తరణ అంశం కూడా ప్రభుత్వ దృష్టిలో ఉందన్నారు. యూటీ నుంచి చిలకలూరిపేట ఆర్ ఢ బీ రోడ్డు మరమ్మతు పనుల్ని రూ.4కోట్లతో చేపట్టామని, ఈ రోడ్డు పూర్తయితే రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ప్రత్తిపాటి తెలిపారు. ఈ రోడ్డును 3 నెలల్లో పూర్తిచేయాలని గుత్తేదారులకు స్పష్టంగా చెప్పామని ప్రత్తిపాటి చెప్పారు. రోడ్లు బాగుపడితే భూముల ధరలు కూడా పెరుగుతాయన్నారు. ప్రజల జీవితాల్లో మంచి మార్పులు తీసుకురావాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ ల సంకల్పమని, కూటమిప్రభుత్వం 15 ఏళ్లు అధికారంలో ఉంటే అన్నివర్గాలకు తప్పకుండా మేలు జరుగుతుందన్నారు.కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి జాకోబు రాజు, గ్రామ నాయకులు చెంగంశెట్టి సాంబశివరావు, ముత్యాల రామారావు, ముత్యాల వీరాంజనేయులు, చెన్నంశెట్టి నాగంజనేయులు, వజ్జ సింగయ్య, దగ్గుమల్లి వెంకటేశ్వర్లు, గుర్రం స్వాములు, వేముల నాగేశ్వరరావు, నాతని రాఘవయ్య, సాతులూరు గ్రామ నాయకులు, ఆర్ఢబి డి.ఈ వి నరేంద్ర రెడ్డి, అధికారులు, గ్రామ నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జోగంపేట హై స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

-ఆకట్టుకున్న విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రాజెక్టులు



**గొలుగొండ ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం జోగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు వి. నాగ భూషణం ఆధ్వర్యంలో ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా ఆయన సర్ సి.వి. రామన్ గారి పరిశోధనలు, రామన్ ఎఫెక్ట్ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. సైన్స్ ఉపాధ్యాయులు ప్రసాద్, సుబ్బారావు, ఎ. సత్యనారాయణ, వెంకట రమణ, నారాయణ రావు సైన్స్ దినోత్సవ ప్రాధాన్యతను తెలియజేశారు. ప్రత్యేక ఉపాధ్యాయులు తమ్మిల మాణిక్యం దివ్యాంగ విద్యార్థుల చేత మానవ విసర్జక వ్యవస్థ వర్కింగ్ మోడల్, చార్ట్స్ తయారు చేయించి ప్రదర్శింపజేయగా, అవి అందరి మన్ననలు పొందాయి. విద్యార్థులు సోలార్ సిస్టమ్, ఫోటోసింథసిస్ మోడల్ వంటి ఆకర్షణీయమైన ప్రాజెక్టులను రూపొందించి ప్రదర్శించారు. మండల విద్యాశాఖాధికారి-2 జి. కృష్ణ ప్రసాద్ కార్యక్రమాన్ని సందర్శించి ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థులను ప్రశ్నించి ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో పీఈటీలు, ఇతర ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు. చివరగా ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు దివ్యాంగ విద్యార్థులకు, పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు మరియు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు.

## శ్రీరామ నవమి ఉత్సవ కమిటీ ఎన్నిక.



**జి.మాడుగుల, ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగులలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాలను ఈ నెల 25 నుంచి మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త, మాజీమంత్రి ఎం.బాలరాజు తెలిపారు. ఉత్సవ కమిటీ గౌరవ గౌరావాధ్యక్షులుగా. శ్రీ సీతారామ ఆలయ ధర్మకర్త మాజీ మంత్రి మత్స్యరాస బాలరాజు, గిరిజన సంక్షేమ శాఖ మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి ఎన్నుకోన్నారు. ఆలయ ధర్మకర్త బాలరాజు గ్రామ పెద్దలు వర్తక సంఘ సభ్యులు ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా మత్స్యరాస మత్స్య రాజు, ఉపాధ్యక్షులుగా ఎం. సింహాచలం రాజు, ప్రధాన కార్యదర్శిగా యం.వి.జి రాజు(బుజ్జి), సహాయ కార్యదర్శులుగా కిముదు వెంకటరమణ, ఎం లక్ష్మీపతి రాజు, కూడా విజయ్, ఎస్ నాగబ్బాయి, కోశాధికారిగా దళాయి రాము, సహాయ కోశాధికారిగా గసాడి రెడ్డి బాబు మరి కొంతమందినీ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం ఈ ఏడాది 100వ కళ్యాణ మహోత్సవంగా సీతారాముల వారికి కళ్యాణం భద్రాచలం శ్రీ రాముల వారి చెంతన జరిగే సాంప్రదాయాలతో, విశాఖపట్నం వేదపండితులు గోపాల శాస్త్రి మంత్రోచరణతో ఆగమ శాస్త్ర పద్ధతిలో కళ్యాణం జరుపబడని తెలిపారు. ఈ ఉత్సవాలకు విజయవంతంగా చేసేందుకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ ఉత్సవాలను మొత్తం ఆర్గనైజింగ్ మత్స్యరాస రామరాజు పర్యవేక్షణలో జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ మత్స్య మాడుగులమ్మ తల్లి వర్తక సంఘం అధ్యక్షులు వడ్డాది శ్రీనివాసరావు, కొమ్మోజీ సత్తిబాబు, వెంకట సత్తి, బాలాజీ, ఎల్.రామకృష్ణ, టిడిపి నాయకులు వరప్రసాద్, కొత్తందొర వరహాలదొర, కోటేశ్వరరావు, తలారి మచ్చయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏ పి ఆర్ కళాశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు



**జి మాడుగుల, ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక ఏపీ ఆర్ కళాశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ గౌరీప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల ఆసక్తి కలిగి ఉండాలని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు వెళ్లాలని విద్యార్థులకు తెలియజేశారు. ఏకలవ్య మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చౌహన్ మాట్లాడుతూ 2026 సైన్స్ దినోత్సవ వేడుకల నినాదమైన వికసితభారత్- మహిళ శాస్త్రవేత్తల ప్రాధాన్యత కు అనుగుణంగా విద్యార్థులు భావి భారత నిర్మాణంలో పాల్గోవాలని కోరారు. జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి యండమూరి పారయ్య మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, మూఢనమ్మకాలు విడనాడాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రయోగ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పలు పాఠశాలల మరియు కళాశాలల సైన్సు ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోటనందూరు బూత్ కమిటీల బలోపేతంపై తుని ఎమ్మెల్యే యనమల దివ్యతో చర్చించిన బూత్ కమిటీల ఇన్చార్జ్, రాష్ట్ర డైరెక్టర్ కొత్త కొండబాబు



**కాకినాడ జిల్లా జగ్గంపేట తుని ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట కు చెందిన రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) తుని నియోజకవర్గం కోటనందూరు బూత్ కమిటీల ఇన్చార్జిగా పనిచేస్తూ బూత్ కమిటీల సమగ్ర సమాచారాన్ని తేటగుంటలోని ఎమ్మెల్యే కార్యాలయంలో తుని ఎమ్మెల్యే యనమల దివ్యతో సుదీర్ఘంగా చర్చించి రిపోర్ట్ ను అందజేశారు. అనంతరం కోటనందూరు గ్రామంలోనూ మండలంలోని అల్లిపూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుల తోను బూత్ కమిటీల ఇన్చార్జిలతో సమావేశమై రాబోయే ఎన్నికలకు బూత్ కమిటీలను పటిష్టం చేసుకోవడానికి అందరూ కృషి చేయాలని బూత్ కమిటీలను సమర్థవంతంగా పనిచేసే విధంగా నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించి రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయకేతనం ఎగరవేయడానికి కృషి చేయాలని అన్నారు.కోటనందూరు గ్రామంలో ఉన్న తెలుగుదేశం నాయకులు కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సూరిబాబు, సీనియర్ నాయకులు ఏ బుల్లి బాబు, తలుపులమ్మ తల్లి మాజీ చైర్మన్ గాడి రాజబాబు, మాజీఎంపిటిసి శ్రీను, బూత్ కన్వీనర్ కే కళ్యాణ్ కో కన్వీనర్ ఎం సత్యనారాయణ, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు

## వేట్లపాలెం అగ్ని ప్రమాద స్థలాన్ని పరిశీలించి క్షతగాత్రులను పరామర్శించిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లా: ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** వేట్లపాలెం అగ్ని ప్రమాదంలో 18 మంది మృతి చెందారు. కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలోని సూర్య శ్రీ ఫైర్‌వర్క్స్ బాణసంచా తయారీ కేంద్రంలో శనివారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం సంభవించింది. ఘటనా స్థలానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఎస్పీ బిందు మాధవ్ తో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంత్రి నారా లోకేశ్ కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, మృతుల కుటుంబాలకు సహాయం చేస్తామని భరోసా ఇచ్చారు.

# బాణాసంచా పేలుడు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ.1 కోటి పరిహారం ఇవ్వాలి

క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలతో పాటు రూ.50 లక్షలు పరిహారం అందించాలి యాజమాన్యంపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి బహుజన్ సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అడ్వైజర్ మరియు జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ జుత్తుక నాగేశ్వరరావు డిమాండ్ కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెం--మేడపాడు గ్రామాల మధ్య పంట పొలాల్లో అడబాల నాని ఏర్పాటు చేసిన "సూర్య శ్రీ ఫైర్ వర్క్స్"లో శనివారం మధ్యాహ్నం జరిగిన విషాదకర పేలుడు ప్రమాదంలో అమాయక కార్మికులు ప్రాణాలు కోల్పోవడం తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. ఈ ప్రమాదంలో మరణించిన ప్రతి కుటుంబానికి తక్షణమే రూ.1 కోటి పరిహారం ప్రకటించి, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే తీవ్ర గాయాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్య సేవలు ఉచితంగా అందించి, ప్రతి బాధితుడికి రూ.50 లక్షలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే 18 మంది



మృతదేహాలు చల్లా చెదిరి ముక్క ముక్కలుగా గాల్లో తేలియాడాయి పూర్తిగా ఇంకా ఎంతమంది ఉన్నారో అంచనాకి రాలేకపోతున్నారు

అనుమతులు, భద్రతా ప్రమాణాలు, అగ్ని ప్రమాద నియంత్రణ చర్యలు ఏమాత్రం పాటించకుండా పంట పొలాల మధ్య ఇలాంటి ప్రమాదకర ఫైర్ వర్క్స్ యూనిట్లు నడపడం ఘోర నిర్లక్ష్యం అని ఆయన మండిపడ్డారు. ఇది కేవలం నిర్లక్ష్యం మాత్రమే కాకుండా, కార్మికుల ప్రాణాలను పణంగా పెట్టిన చర్యగా భావించాల్సి వస్తుందని పేర్కొన్నారు. అందువల్ల ఈ ఘటనకు బాధ్యులైన యాజమాన్యంపై కేవలం నిర్లక్ష్యానికి సంబంధించిన కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా అనధికార, భద్రతా ప్రమాణాలు లేని ఫైర్ వర్క్స్ యూనిట్లను పూర్తిగా రద్దు చేసి, రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని కోరారు. ఈ ఘటనపై ఉన్నత స్థాయి దర్యాప్తు కమిటీ నియమించి, భవిష్యత్తులో ఇలాంటి విషాదాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అడ్వైజర్ మరియు జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ జుత్తుక నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

# చెముడులంక అప్రోచ్ రోడ్డు పనులను పరిశీలించిన ఎంపీడీవో

చెత్తను పూర్తిగా తొలగించాలని ఆదేశం.

**ఆలమూరు, ఫిబ్రవరి 28(అఖండ భూమి న్యూస్):** ముప్పై లక్షల రూపాయలతో చేపట్టే ఆలమూరు మండలం చెముడులంకలంక అప్రోచ్ రోడ్డు పనుల్లో అవకతకులు జరుగుతున్నాయని బడుగువానిలంక గ్రామానికి చెందిన కూటమి నాయకులు పిర్యాదు చేయడంతో ఎంపీడీవో ఎ. రాజు ఆ పనులను పరిశీలించారు. ఏటిగట్టు ర్యాంపు వద్దకు చెత్తతో కూడిన మట్టిని తరలించడంపై పలు విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే.దీనిపై కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సీరియస్ అయ్యారు.అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఆయన ఆదేశాలు మేరకు ఎంపీడీవో ఈ పనులు పరిశీలించి అక్కడ వేసిన చెత్తను పూర్తిగా తొలగించాలని కాంట్రాక్టర్ కు ఆదేశించారు. వరదలు వచ్చే ప్రాంతంలో పనులు మరింత పటిష్ఠంగా చేయాల్సి ఉందన్నారు. ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకంగా పనులు చేపట్టాలని ఎంపీడీవో సూచించారు.అలాగే మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈదల సత్తిబాబు, సలాది నాగేశ్వరావు లు కూడా అక్కడ జరిగే పనులు పై ప్రత్యేక దృష్టి పెట్టారు.కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే విధంగా ప్రవర్తించవద్దని సూచించారు. ప్రభుత్వ నిధులతో చేపట్టే పనులపై అడిగే హక్కు అందరికీ ఉంటుందని కాంట్రాక్టర్ సమన్వయంతో సమాధానం చెప్పాలి తప్ప ఎదురు దాడికి దిగకూడదన్నారు. కొత్తపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో కోట్లాది రూపాయలతో చురుగ్గా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.ఈ పనుల్లో నాణ్యత లోపిస్తే ఎమ్మెల్యే తీవ్రంగా పరిగణిస్తున్నారన్నారు.కూటమి నాయకులు కూడా ఈ పనులను పరివేక్షిస్తూ నాణ్యత గల రోడ్లు,డ్రైన్లు,భవనాలు వంటి నిర్మాణాలు జరగడానికి భాగస్వాములు కావాలని వారు సూచించారు.అదే విధంగా బడుగువానిలంక కల్వర్టును రూ.15 లక్షలతో విస్తరిస్తున్నందున రాకపోకలకు అంతరాయం కలుగుతుందని ఆ గ్రామస్థులు ఈ నాయకుల దృష్టికి తీసుకెళ్లడంతో తాత్కాలికంగా ప్రత్యామ్నాయ గ్రావెల్ రోడ్డును అక్కడ ఏర్పాటు చేసారు.



# గిరిజన ఆశ్రమ పాఠశాలలపై ఆకస్మిక తనిఖీలు రూ.10 లక్షల గ్రాంట్ మంజూరు







**రంపచోడవరంనియోజకవర్గం, ఫిబ్రవరి 28;(అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా, అడ్డతీగల మండలంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల అభివృద్ధి దిశగా కీలక చర్యలు ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆకస్మిక తనిఖీలు పాఠశాలల నిర్వహణపై మరింత దృష్టిని ఆకర్షించాయి. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ తనిఖీలు చేపట్టడం స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

### డి. భీమవరం పాఠశాలలో తనిఖీలు

తన పర్యటనను మొదటగా డి. భీమవరం గ్రామంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల నుంచి ప్రారంభించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించారు. మెనూ వివరాలను అడిగి తెలుసుకుని, అందిస్తున్న భోజన పదార్థాల నాణ్యతను స్వయంగా పరిశీలించారు. స్టోర్‌రూమ్‌లో నిల్వ ఉంచిన పాలు, గుడ్లు, నూనె, బెల్లం తదితర సరుకులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోషకాహారం అందించే విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులను హెచ్చరించారు.

### పాఠశాల సదుపాయాల పరిశీలన

పాఠశాలలోని బాత్‌రూమ్ డోర్లు పాడైపోయి ఉండటం గమనించిన ఆయన వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే డ్రైనేజీ సమస్యలను పరిష్కరించి శుభ్రతను కాపాడాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు శుభ్రమైన వాతావరణం అవసరమని స్పష్టం చేశారు.

### అడ్డతీగల బాలికల ఆశ్రమ పాఠశాలలో తనిఖీలు

తర్వాత అడ్డతీగల గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో సమగ్ర తనిఖీలు నిర్వహించారు. పాఠశాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ మొత్తం మూడు సార్లు తనిఖీలు చేశారు. పాఠశాల పరిస్థితులను సమీక్షించి అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ.10 లక్షల గ్రాంట్ మంజూరు చేయించారు. ఇది విద్యార్థుల వసతి, భోజనం, మౌలిక సదుపాయాల మెరుగుదలకు వినియోగించనున్నట్లు తెలిపారు.

### వృథా వనరుల వినియోగంపై ఆదేశాలు

పాఠశాలలో నిరుపయోగంగా పడి ఉన్న పడక మంచాలు, ఉపయోగం లేని గదులను పరిశీలించారు. పాఠ్యపుస్తకాలు, దోమతెరలు, బకెట్లు, డస్ట్‌బిన్లు వంటి అవసరమైన వస్తువులు వాడకుండా ఉండటం గమనించి, వాటిని తప్పనిసరిగా వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సమర్థంగా వినియోగిస్తేనే విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.

### ఉపాధ్యాయులు, విద్యార్థుల స్పందన

పాఠశాల అభివృద్ధి కోసం చేపడుతున్న చర్యలపై ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలి. పాఠశాలల అభివృద్ధికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుంది" అని పేర్కొన్నారు.

### ప్రజల సమస్యల స్వీకరణ

తనిఖీలు అనంతరం తన నివాసంలో స్థానిక ప్రజలను కలుసుకుని వారి సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ తనిఖీలు గిరిజన ప్రాంతాల్లో విద్యా వసతుల మెరుగుదలకు దోహదపడతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఉగాది ఉత్సవాలను పటిష్టంగా నిర్వహించాలి

భక్తులకు పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించాలి

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల, శ్రీశైలం అఖండ భూమి న్యూస్ ,ఫిబ్రవరి 28:** శ్రీశైలంలో మార్చి 16 నుంచి 20 వరకు నిర్వహించనున్న ఉగాది ఉత్సవాలను ఘనంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆమె ఉత్సవ ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు.జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉగాది పర్వదినం సందర్భంగా శ్రీశైలం క్షేత్రానికి ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా భారీగా భక్తులు తరలివస్తారని తెలిపారు. గత సంవత్సరం సుమారు 7 లక్షల మంది భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారని, ఈ సంవత్సరం కూడా అదే స్థాయిలో రద్దీ ఉండే అవకాశమున్నందున ముందస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. మార్చి 2వ తేదీ నుంచి పాదయాత్ర భక్తులకు అనుమతి ఉంటుందని వెల్లడించారు.

### త్రాగునీరు,వైద్య సదుపాయాలు

భక్తులకు సమృద్ధిగా త్రాగునీరు అందించేందుకు రోజుకు 4 నుంచి 5 లక్షల నీటి బాటిళ్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. నీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించాలని ఆదేశించారు. మార్చి 8వ తేదీ నుంచి ప్రధాన ప్రదేశాలు, పార్కింగ్ స్థలాలు, పాదయాత్ర మార్గాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి రొటేషన్ పద్ధతిలో వైద్యులను అందుబాటులో ఉంచాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు. బయో మెడికల్ వ్యర్థాలను ప్రత్యేకంగా రెడ్ కలర్ డస్ట్‌బిన్లలో సేకరించి తక్షణం నిర్వహించాలని సూచించారు.

### పారిశుద్ధ్యం,,మౌలిక వసతులు

ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీ రాజ్ శాఖలు సమన్వయంతో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించాలని పేర్కొన్నారు. భక్తులు వినియోగించిన ప్లాస్టిక్ బాటిళ్లు, ఇతర వ్యర్థాలను నిర్దిష్ట ప్రదేశాల్లో సేకరించేలా చర్యలు తీసుకోవాలని ఆలయ ఈఓను ఆదేశించారు. గాలివానలు వచ్చినా షెడ్లు, తాత్కాలిక నిర్మాణాలు దృఢంగా ఉండేలా ఆర్ అండ్ బి శాఖ తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. విద్యుత్ తీగలు వేలాడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

### పార్కింగ్ ట్రాఫిక్ నిర్వహణ

పార్కింగ్ ప్రదేశాల్లో తగినంత వెలుతురు, త్రాగునీటి సదుపాయం కల్పించడంతో పాటు వాహనాలు మొరాయించినపుడు తరలించేందుకు క్రేన్లు, టోయింగ్ వాహనాలు మెకానిక్స్‌తో సహా సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. లింగాలగట్టు, పాతాళగంగా ప్రాంతాల్లో ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని మత్స్య శాఖకు సూచించారు.

### భక్తుల సౌకర్యం,భాషా సేవలు

తెలుగు, కన్నడ భక్తుల కోసం 'మే ఐ హెల్ప్ యూ' డెస్కులను పెంచాలని, ముఖ్యంగా కన్నడ భక్తులు అధికంగా వచ్చే ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని తెలిపారు. పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా కన్నడలోనూ ప్రకటనలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిత్యావసర వస్తువులు అధిక ధరలకు విక్రయించకుండా పర్యవేక్షణ చేయాలని, భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.

### దర్శన ఏర్పాట్లు

రోజుకు 8,000 నుంచి 10,000 మందికి స్లాట్ విధానంలో దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. ఒక్కో స్లాట్ రెండు గంటల పాటు ఉండగా, మొత్తం ఎనిమిది గంటలు స్లాట్ దర్శనం నిర్వహిస్తారు. మిగిలిన సమయంలో ఉచిత దర్శనం కొనసాగుతుంది. స్పర్శ దర్శనం ప్రారంభానికి గంటన్నర ముందే ఉచిత దర్శనం క్యూ లైన్లను ఖాళీ చేసేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దర్శన సమయాల వివరాలు డిస్ప్లే బోర్డులపై స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. పార్కింగ్ నిర్వహణ, విద్యుత్





భద్రత, టోల్ మినహాయింపు (మార్చి 16--19 వరకు), పాతాళగంగా బోటు సేవలలో భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. భక్తుల రద్దీని బట్టి 6వ తేదీ నుంచి వాలంటీర్లను నియమించే అంశంపై చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కర్ణాటక, అనంతపురం ప్రాంతాల నుంచి వాలంటీర్లను సమీకరించనున్నట్లు చెప్పారు. కన్నడ భాష తెలిసిన పోలీసు సిబ్బందిని కర్నూలు జిల్లా నుంచి రప్పించేందుకు ఇప్పటికే లేఖ రాసినట్లు వెల్లడించారు. ఆత్మకూరు అటవీ శాఖ డిడి విఘ్నేష్ అపూర్వ మాట్లాడుతూ అటవీ ప్రాంతాల గుండా వచ్చే పాదయాత్ర మార్గాల్లో ఫైర్ వాచర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రధాన పాయింట్ల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అంతకుముందు దేవస్థాన ఈఓ శ్రీనివాసులు ఉగాది ఉత్సవాల ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రామునాయక్, ఆర్డీఓలు, డిఎస్పీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్న రు

# ఉత్తమ సేవా అవార్డు గ్రహీత ముండ్ల వెంకట సుబ్బయ్య కు ఘనంగా సన్మానం



**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** శనివారం నాడు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు బీసీ సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన్న శంకర్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఉత్తమ అవార్డు పొందిన మండ్ల వెంకటసుబ్బయ్యకు రాష్ట్ర అధ్యక్షులు కేశం శంకర్రావు శాలువాలు పూలదండలతో ఘనంగా ఒసత్కరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగుల శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షులు యాపర్తి వీరయ్య సమన్వయ కమిటీ చైర్మన్ బీసీ నాయకులు జిడ్డు వెంకటేశ్వర్లు,నియోజకవర్గం జనరల్ సెక్రెటరీ బట్ట పోతుల వెంకటేశ్వర్లు,జిల్లా ఉపాధ్యక్షులు ఎడవల్లి రామయ్య,అధికార ప్రతినిధి ముటుకూరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు వెంకటయ్య గౌడ్,బాదరయ్య గౌడ్,బీసీ నాయకులు ధనుంజయ,ఆర్ల గోపాలకృష్ణ,బలిజేపల్లి వెంకటేశ్వర్లు,నక్కా యోగేశ్వరరావు,వికలాంగుల అధ్యక్షులు గుమ్మా రాజయ్య,ఆవుల బాలకృష్ణ,బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ పంపిణీ చేసిన మండల టిడిపి అధ్యక్షులు చిట్యాల వెంగల్ రెడ్డి, కార్యదర్శి రామారావు నాయక్



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** పేదల సేవలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ యర్రగొండపాలెం మండలం అమాని గుడిపాడు గ్రామంలో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాలతో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ లను పంపిణి చేసిన యర్రగొండపాలెం మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి ,కార్యదర్శి రామారావు నాయక్

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన టిడిపి నాయకులు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నాతవరం గ్రామంలో ఒక్కరోజు ముందే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన టిడిపి నాయకులు ఈ సందర్భంగా నాతవరం కోఆపరేటివ్ బ్యాంక్ సొసైటీ అధ్యక్షులు అప్పిరెడ్డి మాణిక్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పింఛన్లను ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు అందజేయడం ఎంతో ఆనందదాయకం గా ఉందని శతశాతం పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని స్పీకర్ అయ్యన్న చొరవతో భర్త మరణించిన నెల రోజుల్లోనే ఆ కుటుంబానికి పెన్షన్లు అందించడం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నాతవరం గ్రామంలో చెక్కులు ఇవ్వడం జరిగిందని గ్రామంలో సిమెంట్ రోడ్లు డ్రైన్లు వేయడం జరిగిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఎర్ర కాశీ విశ్వేశ్వరరావు మాజీ ఎంపిటిసి బంగారు సూరిబాబు ఇట్టం శెట్టి సీతారామమూర్తి గొల్లు లావ సామర్ల రామారావు వీఆర్వో బాబు తదితరులు పాల్గొన్నారు

# యర్రగొండపాలెంలో ఘనంగా టైలర్స్ డే.



**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలో శనివారం నాడు టైలర్స్ అసోసియేషన్ కార్యాలయంలో టైలర్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టైలర్ సోదర సోదరీమణులు పాల్గొని టైలర్ల జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం టైలర్ సోదరులు మాట్లాడుతూ టైలర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని,టైలర్ల సంక్షేమానికి అండగా నిలబడాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో రాష్ట్ర టైలర్స్ సంక్షేమ సంఘ నాయకులు షేక్ మస్తాన్ వలి (మ్యాక్స్)ప్రకాశం జిల్లా అధ్యక్షులు పోకూరి సుబ్రహ్మణ్యం,టౌన్ అధ్యక్షులు గుంటూరి వెంకటాచారి,గౌరవ అధ్యక్షులు షేక్ మహమ్మద్ సాహెబ్,సెక్రెటరీ షేక్ ఇస్మాయిల్,వైస్ ప్రెసిడెంట్ షేక్,మస్తాన్ వలి,షేక్ ఖాసిం, మాజీ అధ్యక్షులు ఓర్సు వెంకటేశ్వర్లు,లక్ష్మయ్య, మహిళా నాయకురాలు షేక్ నాసర్ బి,అంజలి,నాగలక్ష్మి,శంకరమ్మ,షేక్ సుభాని,సుబ్రహ్మణ్యం,షేక్ ఇస్మాయిల్,ఆర్ రామకృష్ణ,ఆర్ రమణ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం గూడూరి ఎరిక్షన్ బాబు





**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గం లోని దోర్నాల మండలం చింతల అగ్రహారం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం మరియు 10 లక్షల నిధులతో సిసి రోడ్డు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొని శంకుస్థాపన పూజలు నిర్వహించారు.అనంతరం పేదల సేవలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేసి అనంతరం సిసి రోడ్డు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ లక్ష్మీ ప్రసన్న దేవి,పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ రాజ్ అధికారులు,మండల అధ్యక్షులు షేక్ మాబు మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ పథకానికి భక్తుల విరాళం



**శ్రీశైలం ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ పథకానికి ఏ సారిక వి లక్ష్మి , హైదరాబాద్ వారు ఈపథకానికి విరాళం రూ. 10,1116/-లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె.అయ్యన్నకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

# నారాయణరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన జగ్గంపేట వైసీపీ ఇంచార్జి తోట నరసింహం



**గండేపల్లి,(అఖండభూమి న్యూస్ ఫిబ్రవరి 28):** కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం,గండేపల్లి మండలం బొర్రంపాలెం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో యర్రంశెట్టి నారాయణరావు మృతి చెందారు.ఈ సందర్భంగా నారాయణరావు కుమారుడు,గండేపల్లి మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి చంద్రరావు (బాబ్జి)ను జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాజీ మంత్రి తోట నరసింహం పరామర్శించారు.ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి,శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో గండేపల్లి ఎంపీపీ చలగళ్ల దొరబాబు,కాకినాడ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రామకుర్తి రామచంద్రమూర్తి,గండేపల్లి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మద్దిపట్ల రామకృష్ణ చౌదరి,పోకల తాతారావు,ఓలేటి రాజేశ్వరరావు,గొన్నాల కృష్ణార్జున,తదితర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.

## గిరిజన అంగన్వాడీలకు వెలుగులు విదేశీ దాతల సహకారంతో ఎల్ఈడి లైట్ల పంపిణీ 156 కేంద్రాలకు లబ్ధి




**రంపచోడవరం, ఫిబ్రవరి 28:(అఖండ భూమి న్యూస్)** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలోని గిరిజన ప్రాంతాల్లోని చిన్నారుల విద్యాభ్యాసం, ఆరోగ్య సేవలకు అనుకూల వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో అంగన్వాడీ కేంద్రాలకు ఎల్ఈడి ట్యూబ్‌లైట్లు, బల్బులు పంపిణీ చేశారు. విదేశాల్లో నివసిస్తున్న భారతీయ దాతల ఆర్థిక సహకారంతో చేపట్టిన ఈ సేవా కార్యక్రమం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది.

**156 కేంద్రాలకు వెలుగు**

రంపచోడవరం మరియు దేవుపట్నం మండలాల పరిధిలోని మొత్తం 156 అంగన్వాడీ కేంద్రాలకు ఎల్ఈడి ట్యూబ్‌లైట్లు, బల్బులు అందజేశారు. గిరిజన ప్రాంతాల్లో తగినంత వెలుతురు లేకపోవడంతో చిన్నారుల అభ్యాసం, కార్యకలాపాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యుత్ వినియోగం తక్కువగా ఉండే ఎల్ఈడి లైట్లు కేంద్రాలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగిస్తాయని అధికారులు తెలిపారు.

**విదేశీ దాతల ఆర్థిక సహకారం**

ఆస్ట్రేలియాలో నివసిస్తున్న ఏ. నాగమణి, అమెరికాలో నివసిస్తున్న నిహారిక, మధులిఖల ఆర్థిక సహకారంతో రూ.30 వేల విలువైన 100 ఎల్ఈడి ట్యూబ్‌లైట్లు, 100 ఎల్ఈడి బల్బులు సమకూర్చారు. చిన్నారుల భవిష్యత్తు కోసం విదేశాల్లో ఉన్న భారతీయులు చూపుతున్న చొరవకు గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

**అధికారుల ఆధ్వర్యంలో పంపిణీ**

సీడీపీఓ ఉమా ఆధ్వర్యంలో ఈ సామగ్రిని అంగన్వాడీ కార్యకర్తలకు అందజేశారు. ప్రతి కేంద్రంలో వీటిని సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. రాత్రి వేళల్లో కూడా సురక్షిత వాతావరణం కల్పించడంలో ఈ లైట్లు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

**సేవా కార్యక్రమాలు కొనసాగింపు**

ఈ సందర్భంగా కె.ఎస్. మూర్తి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టే దిశగా కృషి కొనసాగుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి, పిల్లల ఆరోగ్యం, విద్యాభివృద్ధి కోసం దాతల సహకారం నిరంతరం ఉంటుందని స్పష్టం చేశారు. పాల్గొన్నవారు ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్లు కే. బాపిరాజు, కే. కృష్ణ, అంగన్వాడీ సూపర్వైజర్లు సిహెచ్. వీరరాఘవ, జయలక్ష్మి, జీకే. కుసుమకుమారి, వెంకటలక్ష్మి, అమ్మాజీ, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. సీడీపీఓ కార్యాలయ సిబ్బంది కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

## ప్రజల దీర్ఘకాలిక కోరికను నెరవేర్చిన సర్పంచ్



**తుర్కపల్లి ఫిబ్రవరి 28. (అఖండభూమి న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారం కోసం పట్టుదలతో కృషి చేస్తూ, ముందుకు సాగితే ఫలితం ఎలా ఉంటుందో కూర్చోవాని తండా సర్పంచ్ గుగులో దూప్ సింగ్ నాయక్ నిరూపించారు. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని వేల్పుపల్లి గ్రామం నుండి గుజ్జవాని కుంట, జంగారెడ్డి కుంట తండాల వరకు బిటి రోడ్డు నిర్మాణం అనేది దశాబ్దాలుగా ప్రజలకు తీరని కలగా ఉండేది. ఈ సమస్యను ఒక సవాలుగా తీసుకున్న సర్పంచ్ దూప్ సింగ్ నాయక్ పట్టు వదలను విక్రమార్కుడిలా శ్రమించి, ఎట్టకేలకు విజయం సాధించారు. గత కొన్ని నెలలుగా సర్పంచ్ దూప్ సింగ్ నాయక్ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఉన్నత అధికారుల చుట్టూ తిరుగుతూ రోడ్డు ఆవశ్యకతను వివరించారు. నిరంతరం వినతి పత్రాలను అందజేస్తూ, నిధుల మంజూరు కోసం తనదైన శైలిలో వత్తిని తీసుకువచ్చారు. అలుపు ఎరగని కృషితో జంగారెడ్డి కుంట తండాకు బీటి రోడ్డు పనులను ప్రారంభించారు. వేల్పుపల్లి గ్రామం నుండి అడ్డబాట వరకు ఉన్న బీటి రోడ్డు పనులు పూర్తికాక మధ్యలో ఉంచుకోవడం సర్పంచ్ కు మరో సవాలుగా మారింది. అసంపూర్తి పనులను సైతం పూర్తి చేయించేందుకు గత 15 రోజులుగా ఆయన అధికారులను కలిసి విజ్ఞప్తి చేయడంతో, నిలిచిపోయిన పనులు సైతం ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా సర్పంచ్ చేసిన కృషిని ఆయా గ్రామాల ప్రజలు కొనియాడారు. సమస్య పరిష్కారం కోసం పనిచేయాలని తపన ఉంటే సాధ్యం కానిది ఏమీ లేదని అన్నారు....

## బెల్లంపల్లిలోఘనంగా టైలర్స్ డే వేడుకలు




**బెల్లంపల్లి ఫిబ్రవరి 28(అఖండ భూమి న్యూస్):** బెల్లంపల్లి పట్టణంలో టైలర్స్ డే సందర్భంగా శనివారం హనుమాన్ ఆలయంలో టైలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడు గెల్లి రాజలింగు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ.. టైలర్లు సమాజానికి అవసరమైన సేవలను అందిస్తూ అనేక కుటుంబాల ఆర్థికాభివృద్ధికి ముఖ్య పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. యజమానులు -- కార్మికులు పరస్పర సహకారం,ఐక్యత మరియు విశ్వాసంతో పనిచేస్తేనే వృత్తి అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. అమెరికన్ పౌరుడు మరియు కుట్లు యంత్రాల ఆవిష్కర్త అయిన విలియమ్స్ ఇలియాస్ హోవ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న ప్రపంచవ్యాప్తంగా టైలర్స్ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు.టైలర్ వృత్తి అభివృద్ధికి శ్రీకారం చుట్టిన మహనీయుల సేవలను స్మరించుకుంటూ ఈ వేడుకలను నిర్వహించడం ఆనవాయితీగా మారిందన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు.టైలర్ వృత్తి గౌరవాన్ని కాపాడుతూ సభ్యుల సంక్షేమం కోసం సంఘం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టైలర్ యాజమాన్యులు ముంబై టైలర్ రాములు,నాగయ్య,అజంతా టైలర్ సుధాకర్,కార్మిక సంఘం నాయకులు కీర్తి లక్ష్మణ్,రామగిరి శ్రీను,బద్రి శ్రీను,చెర్మాస్ టైలర్ దత్త శంకరయ్య,టైలర్ వర్కర్స్ మహిళా నాయకులు జయ లక్ష్మి, లావణ్య, మాధురి, సోనీ టైలర్ ఆమెన్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.సంఘ సభ్యులు,యజమానులు,కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.టైలర్స్ సంఘం ఐక్యతతో ముందుకు సాగి,సభ్యుల హక్కులు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అధ్యక్షుడు గెల్లి రాజలింగు గారు హామీ ఇచ్చారు...

## కాంగ్రెస్ ప్రభుత్వంతో సంక్షేమం మరియు అభివృద్ధి వేగం పెరిగింది

డీసీసీ అధ్యక్షులకు శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పనుల్లో పాల్గొన్న ఆత్రం సుగుణక్క



**అనంతగిరి ఫిబ్రవరి 28(అఖండ భూమి న్యూస్):** ఇంచార్జి బ్యూరో విఖరాబాద్ జిల్లా లోని అనంతగిరి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల్లో వేగం పెరిగిందని, దాంతో అన్ని వర్గాల ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం మరింత బలపడిందని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కుమురం భీం ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులకు వికారాబాద్ జిల్లా అనంతగిరిలో నిర్వహిస్తున్న పది రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉపాధి హామీ పనుల ప్రదేశాలను సుగుణక్క సందర్శించారు. పలువురు డీసీసీ అధ్యక్షులతో కలిసి కూలీలతో మమేకమై పనుల్లో పాల్గొన్నారు. పనుల అమలు విధానం, కార్మికులకు కల్పిస్తున్న సౌకర్యాలు, చెల్లింపులపై కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ.. గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమం, పేదల ఆర్థిక భద్రతపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి, ఆదాయం కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని చెప్పారు.గ్రామీణ పేదల జీవనాధారంగా మారిన ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నాలు చేస్తోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. నిధుల కోతలు, పనిదినాల తగ్గింపు వంటి చర్యలు పేద కుటుంబాల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు.పేదలు, కూలీల హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అండగా నిలుస్తుందని సుగుణక్క స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల డీసీసీ అధ్యక్షులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన అంగన్వాడీలకు వెలుగులు

విదేశీ దాతల సహకారంతో ఎల్ఈడి లైట్ల పంపిణీ – – 156 కేంద్రాలకు లబ్ధి




**రంపచోడవరం, ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలోని గిరిజన ప్రాంతాల్లోని చిన్నారుల విద్యాభ్యాసం, ఆరోగ్య సేవలకు అనుకూల వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో అంగన్వాడీ కేంద్రాలకు ఎల్ఈడి ట్యూబ్‌లైట్లు, బల్బులు పంపిణీ చేశారు. విదేశాల్లో నివసిస్తున్న భారతీయ దాతల ఆర్థిక సహకారంతో చేపట్టిన ఈ సేవా కార్యక్రమం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది.

**156 కేంద్రాలకు వెలుగు**

రంపచోడవరం మరియు దేవుపట్నం మండలాల పరిధిలోని మొత్తం 156 అంగన్వాడీ కేంద్రాలకు ఎల్ఈడి ట్యూబ్‌లైట్లు, బల్బులు అందజేశారు. గిరిజన ప్రాంతాల్లో తగినంత వెలుతురు లేకపోవడంతో చిన్నారుల అభ్యాసం, కార్యకలాపాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యుత్ వినియోగం తక్కువగా ఉండే ఎల్ఈడి లైట్లు కేంద్రాలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగిస్తాయని అధికారులు తెలిపారు.

**విదేశీ దాతల ఆర్థిక సహకారం**

ఆస్ట్రేలియాలో నివసిస్తున్న ఏ. నాగమణి, అమెరికాలో నివసిస్తున్న నిహారిక, మధులిఖల ఆర్థిక సహకారంతో రూ.30 వేల విలువైన 100 ఎల్ఈడి ట్యూబ్‌లైట్లు, 100 ఎల్ఈడి బల్బులు సమకూర్చారు. చిన్నారుల భవిష్యత్తు కోసం విదేశాల్లో ఉన్న భారతీయులు చూపుతున్న చొరవకు గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

**అధికారుల ఆధ్వర్యంలో పంపిణీ**

సీడీపీఓ ఉమా ఆధ్వర్యంలో ఈ సామగ్రిని అంగన్వాడీ కార్యకర్తలకు అందజేశారు. ప్రతి కేంద్రంలో వీటిని సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. రాత్రి వేళల్లో కూడా సురక్షిత వాతావరణం కల్పించడంలో ఈ లైట్లు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

**సేవా కార్యక్రమాలు కొనసాగింపు**

ఈ సందర్భంగా కె.ఎస్. మూర్తి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టే దిశగా కృషి కొనసాగుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి, పిల్లల ఆరోగ్యం, విద్యాభివృద్ధి కోసం దాతల సహకారం నిరంతరం ఉంటుందని స్పష్టం చేశారు. పాల్గొన్నవారు ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్లు కే. బాపిరాజు, కే. కృష్ణ, అంగన్వాడీ సూపర్వైజర్లు సిహెచ్. వీరరాఘవ, జయలక్ష్మి, జీకే. కుసుమకుమారి, వెంకటలక్ష్మి, అమ్మాజీ, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. సీడీపీఓ కార్యాలయ సిబ్బంది కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

## పింఛన్ల పంపిణీలో చంద్రబాబుకు సాటి మరొకరు లేరు : ప్రత్తిపాటి

మధ్యాహ్నం 12 లోపే రాష్ట్రంలో నూటికి నూరుశాతం పింఛన్ల పంపిణీ

66 లక్షల మందికి సామాజిక పింఛన్లు అందిస్తున్న ఏకైక నాయకుడు దేశంలో చంద్రబాబు ఒక్కరే

ప్రజలు కూడా తమకు నష్టంచేసే ప్రభుత్వాన్ని వద్దనుకుంటున్నారు

పెట్టుబడుల రాక.. రాష్ట్ర ఆదాయ వృద్ధి..సంపద పేదలకు పంచాలన్నదే చంద్రబాబు, మంత్రి లోకేశ్ ల జీవితాశయం

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ప్రత్తిపాటి.

పలువార్డులు, గ్రామాల్లో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందించిన మాజీమంత్రి.




పెట్టుబడుల ఆకర్షణతో రాష్ట్రాభివృద్ధే చంద్రబాబు లక్ష్యం

**చిలకలూరిపేట ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** అభివృద్ధి, సంక్షేమమే తన రెండుకళ్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రప్రగతి, ప్రజల సంతోషం కోసం శ్రమిస్తున్నారని, మరే ముఖ్యమంత్రికి సాధ్యం కాని విధంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల అందచేయడంలో చంద్రబాబు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. శనివారం ఆయన కూటమినాయకులతో కలిసి నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. తొలుత చిలకలూరిపేట పట్టణంలోని 6, 7 వార్డుల్లో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నాయకులతో కలిసి పింఛన్లు అందచేసిన ప్రత్తిపాటి, కట్టుబడివారిపాలెం, సాతులూరు గ్రామాల్లో జరిగిన పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు.

సెలవుని దృష్టిలో పెట్టుకొని ముందురోజు పేదలకు పింఛన్లు పంపిణీ చేయాలన్న ఆలోచన చంద్రబాబుదేనని, మధ్యాహ్నం 12 లోపే నూటికి నూరుశాతం రాష్ట్రవ్యాప్తంగా పింఛన్లు అందచేస్తున్న ఘనత ముఖ్యమంత్రిదేనని ప్రత్తిపాటి కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ లో 66 లక్షల మందికి సామాజిక పింఛన్లు అందిస్తున్న ఏకైక నాయకుడు దేశంలో చంద్రబాబు ఒక్కరేనన్నారు. జగన్ రాష్ట్రంపై అప్పులభారం వేసినా.. ప్రతికుటుంబానికి పెద్దకొడుకుగా ఉంటానన్న హామీని చంద్రబాబు నిలబెట్టుకున్నారని ప్రత్తిపాటి చెప్పారు. రాష్ట్రంలో సుపరిపాలన నడవడానికి, ప్రజలకు సకాలంలో సంక్షేమం.. అభివృద్ధికి అవసరమైన పెట్టుబడల సాధనలో చంద్రబాబుకు సాటి మరెవరూ లేరని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ప్రజలు కూడా తమకు నష్టం చేసే, తమను ఇబ్బంది పెట్టే ప్రభుత్వం వద్దని బలంగా కోరుకుంటున్నారన్నారు. ప్రజల అభిమానంతో లక్షలకోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న చంద్రబాబు సంకల్పం తప్పకుండా నెరవేరుతుందన్నారు. పెట్టుబడులు రావాలి.. రాష్ట్ర ఆదాయం పెరగాలి.. అది పేదలకు అందించాలన్నదే చంద్రబాబు, మంత్రి లోకేశ్ ల జీవితాశయమని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.కార్యక్రమంలో చైర్మన్ వడ్రాణం హరిబాబు, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు బత్తినేని శ్రీనివాసరావు, అమరా రమాదేవి, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, ముల్లా కరీముల్లా, మురకొండ మల్లిబాబు, మున్సిపల్ కౌన్సిలర్లు గోల్డ్ శ్రీను, బేరింగ్ మౌలాలి, చెమిటిగంటి పార్వతీ, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, అధికారులు, కూటమి నాయకులు, గ్రామ, వార్డు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల్ని ఆదుకోవడంలో.. చంద్రబాబు తర్వాతే ఏ ముఖ్యమంత్రైనా : ప్రత్తిపాటి

వ్యవసాయంలో ఏఐ పరిజ్ఞానంతో రైతుల్ని రాజుల్ని చేయాలన్నదే ఆయన ఆలోచన

శనగలకు బయట గిట్టుబాటు ధర లేనందునే ప్రభుత్వం కొనుగోళ్లకు సిద్ధమైంది

బహిరంగ మార్కెట్లో క్వింటాల్ కు రూ.5,100 ఇస్తున్నారు

జీడీసీఎమ్ఎస్ఎస్సీలు, సొసైటీల ఆధ్వర్యంలో రూ.5,875 కి కొంటారు

పాత మార్కెట్ యార్డ్ లో మార్క్ ఫెడ్ శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేట ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** ఆరుగాలం శ్రమించే అన్నదాతలను ఆదుకోవడంలో, వారి కష్టమొచ్చినప్పుడు తోడుగా నిలవడంలో రైతు పక్షపాతి అయిన చంద్రబాబు తర్వాతే ఏ ముఖ్యమంత్రైనా నిలుస్తారని ప్రత్తిపాటి తెలిపారు. శనివారం స్థానిక పాత మార్కెట్ యార్డ్ లో ప్రభుత్వ నిర్వహణలో జీడీసీఎమ్ఎస్ఎస్సీ, మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో పాత మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రత్తిపాటి, జీడీసీఎమ్ఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబునాయుడు, కూటమినాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం రైతులతో మాట్లాడిన ప్రత్తిపాటి. వారి అభిప్రాయాలు, ఆలోచనలను మార్క్ ఫెడ్ అధికారులకు తెలియచేశారు. శనగల కొనుగోళ్లు పారదర్శకంగా చేపట్టాలని దిగుబడి తక్కువగా ఉన్నందున ప్రతిరైతుకు న్యాయం చేయాలని ప్రత్తిపాటి అధికారులకు సూచించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు.

**చంద్రబాబు కూటమిప్రభుత్వంలో మిర్చి, పొగాకు, మామిడి రైతులను ఆదుకున్నారు.**

కష్టకాలంలో రైతులకు అండగా నిలవడంలో చంద్రబాబు తర్వాతే ఏ ముఖ్యమంత్రైనా ఉంటారని, ఇదే వాస్తవమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. గతంలో 2014-19 మధ్య కూడా పలు పంటలకు సరైన మద్దతు ధర లేనప్పుడు చంద్రబాబు రైతాంగాన్ని ఆదుకున్నారన్నారు. పొగాకుకు క్వింటాలుకు అదనంగా రూ.2వేలు, మిర్చికి రూ.1500లు చెల్లించి రైతులకు అండగా నిలిచారన్నారు. కూటమిప్రభుత్వం వచ్చాక మిర్చి రూ.11వేలకు కొనేలా చేశారని, మామిడి, పొగాకు రైతుల్ని ఆదుకున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ఏఐ పరిజ్ఞానాన్ని వ్యవసాయానికి జోడించి, రైతుల్ని రాజులుగా మార్చాలన్న గొప్ప ఆలోచనలోచంద్రబాబు ఉన్నారని, ఆ దిశగానే ఇటీవల రాష్ట్రానికి విచ్చేసిన బిల్ గేట్స్ తో సంప్రదింపులు జరిపారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. బహిరంగ మార్కెట్లో రూ.5 వేల నుంచి రూ.5,100 మాత్రమే చెల్లిస్తున్నందున కూటమిప్రభుత్వం శనగల కొనుగోళ్లకు సిద్ధమైందని ప్రత్తిపాటి చెప్పారు. జీడీసీఎమ్ఎస్ఎస్సీలు, సొసైటీల ద్వారా క్వింటాలుకు రూ.5,875లు శనగరైతులకు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. శనగ రైతులు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. మార్క్ ఫెడ్ అధికారులు, సిబ్బంది శనగల కొనుగోళ్లలో పారదర్శకంగా వ్యవహరించాలని, శనగల్లో తేమశాతం పెద్దగా ఉండదు కాబట్టి, రైతులకు ప్రభుత్వం నిర్దేశించిన ధర దక్కేలా చూడాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్,




మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, సొసైటీ చైర్మన్ కోడె హనుమంతరావు, మహిమార్కెట్ యార్డ్ చైర్మన్ బత్తినేని శ్రీనివాసరావు, రైతు నాయకులు గుర్రం నాగపూర్ణ చంద్రరావు, అంబటి సోంబాబు, మార్క్ ఫెడ్ డీఎం నరసింహారెడ్డి, బిజినెస్ మేనేజర్ హరిగోపాల్, డిఏవో జగ్గారావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కోడిగుడ్డుపై ఈకలు పి కడమే హరీష్ రావు పని

హరీష్ రావు పై విరుచుకుపడ్డ ఎంపీ చామల....

**హైదరాబాద్ ఫిబ్రవరి 28. (అఖండభూమి న్యూస్):** రాష్ట్రంలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి సలహాలు ఇవ్వకుండా, నిరంతరం ప్రజా ప్రభుత్వం పై ఆరోపణలు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్న మాజీ మంత్రి హరీష్ రావు (కోడిగుడ్డుపై ఈకలు పీకడమే పనిగా పెట్టుకున్నారని) భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. శనివారం నాడు హైదరాబాదులోని నాంపల్లి లో గల గాంధీ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హరీష్ రావు ఆరు అడుగులు పెరిగారు కానీ, కాసంత నైతిక విలువలు లేవని అన్నారు. విశాఖ శారదాపీఠంకు నియో పోలీసుల ఒక రూపాయికి ఎకరం చొప్పున రెండు ఎకరాలు కేటాయించారని చెప్పారు. శారదా పీఠం కు ఇదే రెండు ఎకరాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. శారదాపీఠం వారితో అధికారులు చర్చలు జరిపారని గుర్తు చేశారు. శారదా పీఠం ఒప్పుకున్నాకే భూమి తీసుకునేందుకు నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. శారదా పీఠం ఉన్న భూమిని హైదరాబాద్ వాటర్ వర్క్స్ కోసం కేటాయించాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. హైదరాబాద్ మహా నగరానికి తాగునీటి అవసరం కోసం నియో పోలీసుల రిజర్వాయర్ అవసరాన్ని గుర్తు చేశారు. మేడారం జాతరను ప్రపంచం గర్వించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం చేసిందని కొనియాడారు. రాబోయే గోదావరి పుష్కరాలను అదే తరహాలో నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.




అభివృద్ధిని అడ్డుకోవడమే హరీష్ రావు ఎజెండాగా పెట్టుకున్నారని ఆరోపించారు. సబర్మతి నది ప్రక్షాళనలో ఎంతోమందిని అక్కడి నుంచి తరలించారో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుకు తెలియదా అని ఈ సందర్భంగా నిలదీశారు. బిజెపి పాలిత రాష్ట్రాలు అభివృద్ధి కావాలి కానీ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కావద్దా అని ప్రశ్నించారు. నేడు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడిన మాటలనే బిజెపి నాయకులు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమ పథకాలను మరింత క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు ప్రతిపక్షాలు కలసి రావాలని పిలుపునిచ్చారు.....



## పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డే జాతీయ విజ్ఞాన దినోత్సవం

**బెల్లంపల్లి ఫిబ్రవరి 28(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ బాలికల కళాశాలలో శనివారం మహనీయుల విగ్రహాల దగ్గర నేషనల్ సైన్స్ డే.జాతీయ విజ్ఞాన దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక అధ్యక్షులు గొడిసెల శ్రీహరి మాట్లాడుతూ..దినదినం సైన్స్ అభివృద్ధి చెందుతు శాస్త్ర సాంకేతిక రంగంలో ప్రపంచంలోని ఇతరదేశాలు ప్రగతి సాధిస్తుంటే మన దేశంలో మాత్రం మూఢనమ్మకాలతో వెనుకకు పోతుందని,చదువు లేని వారికాంటే చదువుకున్న వారిలోనే మూఢనమ్మకాలు రోజురోజుకు పెరుగుతున్నాయని,దీనికి కారణం విద్యాలయాల్లో శాస్త్రీయ విద్య లేకపోవడమే అని ఉపాధ్యాయులు విద్యార్థులకు శాస్త్రీయ ఆలోచనాలు పెరిగే జ్ఞానన్ని అందించాలని అన్నారు. నిత్యాజీవితంలో అనుభవించేది సైన్స్ అని తెలియక పోవడమే సైన్సు నేర్చుకోవడం కష్టమే కానీ అనువార్తనాల వలెనే మనం సుఖంగా జీవిస్తున్నామన్నారు.ఇందులో రంగ ప్రశాంత్ ప్రధాన కార్యదర్శి డా: శ్రీధర్ కోశాధికారి,గొడిసెల సామి వర్కింగ్ ప్రసిడెంట్,దుబాసి రవి ఉపాధ్యక్షులు, గొడిసెల చంద్రమౌళి కార్యదర్శి,ఉంద్రాల రవి సంయుక్త కార్యదర్శి,జంజర్ల రవిరాజ్ ప్రచార కార్యదర్శి,అక్కు కృష్ణ కార్యదర్శి.రసకొండ ప్రసాద్ ప్రచార కార్యదర్శి,రసకొండ మంజుల పాల్గోని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# పేరు మారిస్తే పేదల బ్రతుకులు మారవు

నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలను మార్చుకోవాలి....

ప్రభుత్వ విప్ బీర్ల డిమాండ్....

**ఆలేరు ఫిబ్రవరి 28. (అఖండభూమి న్యూస్):** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చి, వికసిత భారత్ జీ రాంజీ పథకంగా పేరు మార్చినంత మాత్రాన పేదల బ్రతుకులు మారవని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య అన్నారు. వికారాబాద్ లో నిర్వహిస్తున్న ఉమ్మడి తెలుగు రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమావేశాలలో భాగంగా శనివారం ఉదయం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనులలో ఆరు పాల్గొన్నారు. వికారాబాద్ లో నిర్వహిస్తున్న సమావేశాలు 8వ రోజుకు చేరుకున్న సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు స్వయంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో పనిచేస్తూ, వారి సమస్యలను, స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పని అంటేనే మహాత్మా గాంధీ గుర్తుకు వస్తారని కూలీలు చెప్పారు. అంతటి మహోన్నతమైన పథకం నుండి గాంధీ పేరును తొలగించడం సరికాదని కూలీలు అన్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ నాటి యూపీఏ ప్రభుత్వానికి చైర్పర్సన్ గా సోనియాగాంధీ, ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ ను పనిచేస్తున్న సమయంలో గ్రామాలలో కరువు ద్వారా కూలీలకు ఉపాధి అవకాశాలు దూరం అవ్వకూడదు, వలసలు లేకుండా ఉండేందుకు దూర దృష్టితో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఉపాధి హామీ పథకంతో కరువు ప్రభావిత గ్రామాలలో సైతం ఉపాధి హామీ పనులు వేగవంతం చేసి, గ్రామీణ పేదలకు, ప్రజలకు తక్షణ ఉపాధి





కల్పించారని చెప్పారు. నీటి సంరక్షణ, చెక్ డ్యాములు, కాలువల పునరుద్ధరణ వంటి పనుల ద్వారా భవిష్యత్తు కరువు నివారణ కోసం దోహదపడ్డాయని కొనియాడారు. రైతులు, కూలీలకు ఉపాధి కల్పించడం మాత్రమే కాకుండా గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి సైతం ఈ పథకం ద్వారా సాధ్యం అయ్యిందని చెప్పారు. అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకాన్ని వినియోగించుకొని అభివృద్ధి చెందిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేయడంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కీలక పాత్ర పోషించిందని కొనియాడారు. ఇంతటి మహోన్నతమైన పథకం నుండి మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తొలగించాలని చూడడం దురదృష్టకరమని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తొలగించి విబిజీ రాంజీ పదకంగా మారుస్తే భారత దేశ ప్రజలు నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. మహాత్మా గాంధీ పేరును తొలగించినంత మాత్రాన బిజెపి నాయకులు గొప్పవాళ్లు కారని స్పష్టం చేశారు. పేరు మారిస్తే పేదల బతుకులు మారమని, మార్చేది పేరు కాదు పేదవాడి బతుకులు అని ఈ సందర్భంగా చెప్పారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఎంతోమంది పేదలు లబ్ధి పొందుతుంటే జీర్ణించుకోలేని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆదాని, అంబానీల మెప్పుకోసం ఉపాధి హామీ పథకం నుండి పేదలను దూరం చేస్తూ, అర్థాకలితో అలమటించేందుకు కుట్రలు చేయడం దురదృష్టకరమని అన్నారు. దేశంలోని ప్రజల ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతేనే దేశం అన్ని రంగాలలో ముందుకు వెళుతుందని ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తొలగించేందుకు చేస్తున్న కుట్రలను ఇప్పటికే అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండిస్తుంటే, దేశ ప్రజల ఓట్లతో ఎన్నికైన ఎంపీలు స్పందించకపోవడం దురదృష్టకరమని చెప్పారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకునేందుకు దేశంలోని అన్ని పార్టీలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఇప్పటికే ప్రారంభించామని గుర్తు చేశారు. ఈ పోరాటాన్ని భవిష్యత్తులో మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఈ పోరాటంలో అన్ని వర్గాల ప్రజలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ జిల్లాల అధ్యక్షులు, ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు....

# బడాబాబులు ఆక్రమించుకున్న భూములు ప్రభుత్వానికి అగుపించవా

పేదల ఇండ్లు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా.....

ఇండ్లు కోల్పోయిన నిర్వాహసితులందరికీ న్యాయం చేయాలి....

సిపిఎం డిమాండ్....

**మోత్కూర్ ఫిబ్రవరి 28. (అఖండభూమి న్యూస్):** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని వెలుగుమట్ల ప్రాంతంలో ఉన్న భూదాన్ భూములలో 10 సంవత్సరాలనుండి పట్టాలు పొంది, 600 మంది నిరుపేదలు ఇండ్లు నిర్మించుకుంటే ఓర్వలేని ప్రభుత్వం వారి నివాసాలను కూల్చడం అత్యంత దుర్మార్గమైన చర్యగా సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు అభివర్ణించారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ పట్టణ కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో బడాబాబులు ఆక్రమించుకున్న భూములు ప్రభుత్వానికి కనిపించవా అని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నిత్యం ఇందిరమ్మ రాజ్యం అని జపించే అధికార పార్టీ పేదల నివాసాలను కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా అని నిలదీశారు. ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులందరికీ ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. భూదాన్ ఇండ్ల కూల్చివేత సందర్భంలో నిర్వాహశతులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, వారి నిత్యవసర సమానులను





సైతం తీసుకెళ్లకుండా, నిరుపేదల ఇళ్లను కూల్చి, వారిని గంటి వేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పేదల ఇండ్లను కూచివేయడంతో వారు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు ప్రస్తుతం జరుగుతున్న పరీక్షలకు సైతం హాజరు కాలేని పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. 2014 నుండి బడా బాబుల భూములను క్రమబద్ధీకరణ చేస్తున్న ప్రభుత్వం, పేదల ఇండ్లను ఎందుకు క్రమబద్ధీకరించలేదని ప్రశ్నించారు. ఖమ్మం వెలుగుబట్ల భూదాన్ భూములలో మొత్తం 62 ఎకరాలకు గాను 32 ఎకరాలలో ఇల్లు లేని నిరుపేదలు నిర్మించుకున్న ఇండ్లను కూల్చి, 250 కోట్ల ఆస్తిని స్వాధీనం చేసుకున్నామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం మిగతా 30 ఎకరాల భూమి ఏమైందో చెప్పాలని డిమాండ్ చేశారు. వెలుగుమట్ల భూధాన్ భూములలో అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. నిరుపేదల ఇంధను కూర్చోమని చెప్తున్న ప్రభుత్వం, మిగతా వారిపై చర్యలు ఎందుకు తీసుకోలేదు చెప్పాలని డిమాండ్ చేశారు. నిరుపేదలు ఆక్రమణదారులు కాదని, కూలి పనులు చేసుకుని, అప్పులు తెచ్చి, నిలువ నీడ కోసం నిర్మించుకున్న వారి ఇండ్లను కూచివేసి, ప్రభుత్వ ఆస్తిని కాపాడమని గొప్పలు చెప్పడం సరైన పద్ధతి కాదని అన్నారు. ప్రభుత్వ నిర్వాహకం వల్ల నిర్వాసితులైన పేదలు సర్వం కోల్పోయి, తినడానికి తిండి లేక, దొరకక అల్లరిల్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వాహతులకు ప్రభుత్వం తక్షణమే లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించడంతోపాటు ఇండ్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలంతో పాటు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.....

## బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన కామారెడ్డి లో బిజెపి శాసనసభ పక్ష సమావేశం





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి ఎమ్మెల్యే, బిజెపి శాసనసభాపక్ష ఉపనేత శ్రీ కాటిపల్లి వెంకటరమణారెడ్డి నివాసంలో తెలంగాణ లు రానున్న బడ్జెట్ సమావేశాల్లో అనుసరించే వ్యూహాలపై శనివారం నిర్వహించారు. బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రభుత్వ వైఫల్యాలు, ఇతర విషయాలపై లేవనెత్తే అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏమ్మెల్సీ సీ.అంజిరెడ్డి బిజెపి శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ,శాసనసభాపక్ష ఉపనేత, అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారు, సిర్పూర్ ఎమ్మెల్యే శ్రీ పాల్వాయి హరీష్ బాబు ,ముధోల్ ఎమ్మెల్యే , రామారావు పవార్ నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్, సూర్యానారాయణ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం

ముున్సిపల్ చైర్మన్ బీజని బాలమణి....





**ఆలేరు ఫిబ్రవరి 28. (అఖండభూమి న్యూస్):** మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజని బాలమణి భాస్కర్ అన్నారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీలలో మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లతో కలిసి ఆమె పర్యటించి, ప్రజలను నేరుగా కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో అనేక కాలనీలలో మురుగు కాలువల సమస్య తీవ్రంగా ఉందని అన్నారు. మురుగు కాలువలను మరమ్మతు చేస్తామని హామీ ఇచ్చారు, దోమల రహిత ఆలేరుగా తీర్చిదిద్దేందుకు ప్రజలు మున్సిపల్ పాలకవర్గానికి సహకరించాలని కోరారు. వివిధ కాలనీలలో విద్యుత్తు వీధి దీపాలను మరమ్మత్తు చేయించారు. పట్టణంలోని ప్రజల ఇబ్బందులను నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, కౌన్సిలర్ జూకంటి సంపత్, జేట్ట సిద్దులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బీజరి భాస్కర్, ఎంఎ ఏజాజ్, ముదిగొండ శ్రీకాంత్, ఎండి సలీం, తాళ్లపల్లి మహేష్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న మంత్రి కోమటిరెడ్డి





**ఆలేరు ఫిబ్రవరి 28. (అఖండభూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ శ్రీ కనకదుర్గ అమ్మవారిని తెలంగాణ రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శనివారం వేకువజామున దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు ఆలయ సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను వెంకటరెడ్డికి అందజేశారు. ఆలయ అధికారులు, పాలకమండలి సభ్యులు అమ్మవారి జ్ఞాపికను అందజేసి, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా అమ్మవారి దర్శనానికి వచ్చిన పలువురు తెలుగు రాష్ట్రాల భక్తులు మంత్రి వెంకటరెడ్డి తో కలిసి సెల్ఫీలు, ఫోటోలు దిగేందుకు ఆసక్తి కనబరిచారు. మంత్రి వారికి అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అనంతరం మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. తాను నిత్యం అమ్మవారిని అత్యంత ఆరాధ్య దైవంగా పూజిస్తానని చెప్పారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దోమకొండ జిపి పాలకవర్గం ప్రమాణ స్వీకారం కు లక్ష 38 వేల రూపాయల ఖర్చుపై గ్రామ సభలో రభస

ప్రమాణ స్వీకారానికి అధిక నిధులు వాడడం పై గ్రామ సభలో అభ్యంతరాలు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో శనివారం దోమకొండ గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన పంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారానికి అధిక ఖర్చుల పై రెండు వర్గాల మధ్య కొద్దిసేపు రభస చోటు చేసుకుంది. దోమకొండ నూతన పంచాయతీ పాలకవర్గం ప్రతిసారి గ్రామపంచాయతీలోనే ప్రమాణస్వీకారం చేసేవారని, గ్రామపంచాయతీలో కాకుండా ఫంక్షన్ హాల్లో నిర్వహించి జిపి పాలకవర్గం అత్యధిక ఖర్చులు చేయడంపై సర్పంచి ఐరేని నరసయ్యను దోమకొండ గ్రామానికి చెందిన మద్దూరి భూపాల్ రెడ్డి, తిప్పపురం రవిలు దేవనెత్తారు. మాట మాట పెరిగి చిన్నపాటి వివాదం చోటుచేసుకుంది. గ్రామ అభివృద్ధి కోసం ఖర్చు చేసే నిధులను ప్రమాణ స్వీకారానికి అత్యధికంగా పాలకవర్గం ఖర్చు చేయడం ఏంటని సర్పంచ్ తో పాటు పంచాయతీ కార్యదర్శి యాదగిరిని ప్రశ్నించారు. ఈ మొత్తం నిధులు ప్రమాణ స్వీకారానికి కాకుండా ఊర పండగ సమయంలో కొన్ని వీధిలైట్లు అమర్చినట్లు తెలిపారు. దీనిపై పూర్తిస్థాయిలో ప్రమాణ స్వీకారానికి, ఇతర పనులకు ఎన్ని డబ్బులు ఖర్చు చేశారో పూర్తిస్థాయిలో వివరాలు వెల్లడించాలని పట్టుపట్టారు. దీంతో సభలో ఇరువర్గాల మధ్య మాటలు జరిగాయి. దోమకొండకు ఎన్ని నిధులు కామారెడ్డి ఎమ్మెల్యే ఏం అభివృద్ధి చేశారని సర్పంచ్ నరసయ్య అనడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో గ్రామస్తులు ఇరువర్గాలను సముదాయించి భవిష్యత్తులో గ్రామ అభివృద్ధికి అందరు సహకారంతో నూతన పాలకవర్గం మార్గదర్శకంగా నిలిచి అభివృద్ధిలో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూతన జిపి పాలక వర్గంతో పాటు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన భక్తులు



**ఆలేరు ఫిబ్రవరి 28.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో గల అభయ ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం నాడు భక్తులు స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహిమగల ఆంజనేయస్వామి కరుణాకటాక్షంతో అడ్డంకులు తొలగిపోయి విజయం ప్రాప్తిస్తుందని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, స్వామి వారి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.....

## మహమ్మదాబాద్ మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం

బొలెరో ఢీకొని యువకుడికి చేయి విరుగు... భార్యకు గాయాలు

108 సిబ్బంది అప్రమత్తతతో ఆసుపత్రికి తరలింపు



**మహమ్మదాబాద్. ఫిబ్రవరి 28. అఖండ భూమి న్యూస్ :** మహమ్మదాబాద్ అటవీ కార్యాలయం సమీపంలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడగా, మరొకరికి స్వల్ప గాయాలు అయ్యాయి. ఇప్పాయపల్లి గ్రామానికి చెందిన మహిపాల్ (30) తన భార్య సుజాతతో కలిసి ద్విచక్ర వాహనంపై మహబూబ్‌నగర్ వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల వివరాల ప్రకారం, ఎదురుగా వేగంగా వచ్చిన గుర్తుతెలియని బొలెరో వాహనం అదుపు తప్పి వారి వాహనాన్ని ఢీకొట్టింది. ఢీకొట్టిన ప్రభావంతో మహిపాల్ రహదారిపై పడిపోవడంతో అతనికి కుడి చేయి విరిగింది. తీవ్ర నొప్పితో అక్కడికక్కడే విలవిలలాడగా, పక్కనే ఉన్న భార్య సుజాతకూ కుడి చేయికి గాయాలు అయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి 108 అత్యవసర సేవలకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈఎంటీ జానమ్మ, పైలట్ అక్బర్ గాయపడిన వారికి అంబులెన్స్‌లోనే ప్రాథమిక చికిత్స అందించి, అనంతరం మెరుగైన వైద్యం కోసం మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన బొలెరో వాహనం ఘటన అనంతరం అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వాహన వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగానే ప్రమాదం జరిగి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. అటవీ కార్యాలయం సమీపంలోని ఈ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేగ నియంత్రణ చర్యలు చేపట్టి, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని వారు అధికారులను కోరుతున్నారు.

## దోపిడి రహిత సమాజమే అమరవీరులకు అందించే నిజమైన నివాళులు

సిపిఎం నాయకులు నర్సారెడ్డి....



**బూర్గంపాడు ఫిబ్రవరి 28. (అఖండభూమి న్యూస్):** దోపిడి రహిత సమసమాజా నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేస్తూ, పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రజలను చైతన్యవంతం చేస్తూ, ప్రజా పోరాటాలలో అమరులు అయిన అమరవీరుల ఆశయాల సాధన కోసం పార్టీ శ్రేణులు పునరంకితమై ముందుకు సాగాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బండారు వెంకటేశ్వర్లు ఐదవ వర్ధంతి కార్యక్రమం మండలంలోని నాకీర్పేట గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరణ చేశారు. మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు బండారు వెంకటేశ్వర్లు స్మారక స్థూపం వద్ద, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం శాఖ కార్యదర్శి లింగ స్వామి అధ్యక్షత వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బండారు చేసిన ప్రజా ఉద్యమాలు, ప్రజా పోరాటాలు సిపిఎం పార్టీ అభివృద్ధి కోసం ఎంతగానో దోహదపడ్డాయని కొనియాడారు. ఆయన దేశంలో దోపిడి రహిత సమ సమాజ నిర్మాణమే లక్ష్యంగా, తన యావత్ జీవితాన్ని ఎర్ర జెండాకు అంకితం చేసి, ప్రజా పోరాటాలలో ముందు బాగాన ఉండేవారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం పార్టీ నాయకులు ప్రజా ఉద్యమాలను నిర్మించి, పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాండవుల రామనాథం, గుంటుక కృష్ణ, సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి, శ్యామల అజయ్ కుమార్, బుర్ర వెంకన్న, శాఖా కార్యదర్శులు బోళ్ళ శ్రీశైలం, కందుకూరు నాగేశ్వరరావు, బండారు రాకేష్, పుల్లారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు బండారు లక్ష్మీనారాయణ, సిపిఐఎంఎల్ పార్టీ నాయకులు జక్కుల రాంబాబు, పాండవుల ఉపేందర్, ప్రభాకర్, బండారు వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## దోపిడి రహిత సమాజమే అమరవీరులకు అందించే నిజమైన నివాళులు

సిపిఎం నాయకులు నర్సారెడ్డి....



**బూర్గంపాడు ఫిబ్రవరి 28. (అఖండభూమి న్యూస్):** దోపిడి రహిత సమసమాజా నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేస్తూ, పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రజలను చైతన్యవంతం చేస్తూ, ప్రజా పోరాటాలలో అమరులు అయిన అమరవీరుల ఆశయాల సాధన కోసం పార్టీ శ్రేణులు పునరంకితమై ముందుకు సాగాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బండారు వెంకటేశ్వర్లు ఐదవ వర్ధంతి కార్యక్రమం మండలంలోని నాకీర్పేట గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరణ చేశారు. మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు బండారు వెంకటేశ్వర్లు స్మారక స్థూపం వద్ద, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం శాఖ కార్యదర్శి లింగ స్వామి అధ్యక్షత వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బండారు చేసిన ప్రజా ఉద్యమాలు, ప్రజా పోరాటాలు సిపిఎం పార్టీ అభివృద్ధి కోసం ఎంతగానో దోహదపడ్డాయని కొనియాడారు. ఆయన దేశంలో దోపిడి రహిత సమ సమాజ నిర్మాణమే లక్ష్యంగా, తన యావత్ జీవితాన్ని ఎర్ర జెండాకు అంకితం చేసి, ప్రజా పోరాటాలలో ముందు బాగాన ఉండేవారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం పార్టీ నాయకులు ప్రజా ఉద్యమాలను నిర్మించి, పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాండవుల రామనాథం, గుంటుక కృష్ణ, సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి, శ్యామల అజయ్ కుమార్, బుర్ర వెంకన్న, శాఖా కార్యదర్శులు బోళ్ళ శ్రీశైలం, కందుకూరు నాగేశ్వరరావు, బండారు రాకేష్, పుల్లారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు బండారు లక్ష్మీనారాయణ, సిపిఐఎంఎల్ పార్టీ నాయకులు జక్కుల రాంబాబు, పాండవుల ఉపేందర్, ప్రభాకర్, బండారు వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు



**ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 28. (అఖండభూమి న్యూస్):** గ్రామ పంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనను హర్షిస్తూ, శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, కార్యదర్శి నాతి బిక్షపతి గౌడ్ లు మాట్లాడుతూ దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న కృషిని కొనియాడారు. ప్రజల ఆకాంక్షలకు అనుకూలంగా పనిచేస్తూ దేశంలోనే అన్ని రాష్ట్రాలలో బిజెపి ప్రభుత్వాలు ఏర్పాటు కావడానికి కృషి అవుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ, ఆత్మకూర్ యం ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు పైల ప్రశాంత్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మేడి సాగర్, ఆత్మకూర్ యం బూత్ అధ్యక్షులు లోడీ వెంకన్న గౌడ్, పరకాల రాంబాబు గౌడ్, బబ్బూరి వీరస్వామి గౌడ్, కోరే లక్ష్మణ్, బబ్బూరి లింగం గౌడ్, బోడ స్వామి, బండారు సాయి, ఎలిమినేటి రమేష్, తదితరులు పాల్గొన్నారు....

## క్యామ ను కలిసిన ఆలేరు నేతలు....



**ఆలేరు ఫిబ్రవరి 28. (అఖండభూమి న్యూస్):** భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి క్యామ మల్లేశంను శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని బైపాస్ రోడ్డులో ఆలేరు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో పార్టీ నాయకుల పనితీరును వివరించారు. ఈ కార్యక్రమంలో జింకల రామకృష్ణ యాదవ్, మోర్తాల రమణారెడ్డి, ఎండి జమాల్, తదితరులు పాల్గొన్నారు....

## చెత్త కుప్పలను తొలగించిన మున్సిపల్ కౌన్సిలర్



**ఆలేరు ఫిబ్రవరి 28.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ లో గల కో ఆపరేటివ్ బ్యాంకు కార్యాలయం దగ్గర గత కొంతకాలంగా ఉన్న చెత్తకుప్పలను శనివారం నాడు మున్సిపల్ కౌన్సిలర్ బీజని కళ్యాణి మధు మున్సిపల్ సిబ్బందితో కలిసి తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. వార్డు ప్రజలు పారిశుద్ధ్య సిబ్బందికి సహకరించి, చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ పడవేయవద్దని సూచించారు. మురుగు కాలువలను శుభ్రం చేయించి, దోమల రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు....

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

# పాలమూరులో నూతన మేయర్, డిప్యూటీ మేయర్‌లకు ఘన సన్మానం

గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సత్కారం పట్టణాభివృద్ధికి సమన్వయమే మార్గం : మరేపల్లి సురేందర్ రెడ్డి





**మహబూబ్‌నగర్. ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్ ):** నూతనంగా ఎన్నికైన మేయర్, డిప్యూటీ మేయర్‌లకు పాలమూరులో ఘన సన్మానం జరిగింది. మహబూబ్ నగర్ శ్రీ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సత్కార కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. మేయర్, డిప్యూటీ మేయర్‌తో పాటు కార్పొరేటర్లను శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి గౌరవించారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ డిప్యూటీ మేయర్ మరేపల్లి సురేందర్ రెడ్డి (ఎంఎస్ఆర్) మాట్లాడుతూ, పాలమూరు పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, యువత, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పట్టణాభివృద్ధి ఒక్కరితో సాధ్యంకాదని, సమిష్టి కృషి ద్వారానే శాశ్వత మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తమపై గణేష్ ఉత్సవ సమితి సభ్యులు చూపిన గౌరవానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ధర్మం, సంస్కృతి, సమాజ శ్రేయస్సు, ఐక్యత, సాంస్కృతిక విలువల పరిరక్షణలో సమితి ముందుండాలని ఆకాంక్షించారు. సేవా కార్యక్రమాల నిర్వహణలోనూ సమితి చురుకుగా పాల్గొని పట్టణాభివృద్ధికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు మద్ది యాదిరెడ్డి, కార్యదర్శి బాలయ్య, మనోహర్ రెడ్డి, గోపాల్ యాదవ్, రాములు, అంజయ్య, మోహన్ యాదవ్, వసంతపు వెంకటేష్, లక్ష్మణ్, నాగరాజు, రెబ్బ విగ్నేష్, నల్లమద్ది సురేందర్ రెడ్డి, జనార్ధన్, మాల్యాద్రి రెడ్డి, బీచని శ్రీధర్, బుచ్చా రెడ్డి, నరేందర్, నలిగేసి లక్ష్మీనారాయణ, సానేమ్ నిరంజన్, శ్రీశైలం, దయనంద్, మఠం మయుర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక సాధికారతకు బాటలు ప్రశాంతంగా నైపుణ్య శిక్షణ ఫైనల్ పరీక్షలు





**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 28. అఖండ భూమి న్యూస్ :** మహిళల స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారత లక్ష్యంగా నిర్వహిస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాల ఫైనల్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. మహబూబ్‌నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్వంత నిధులతో నిర్వహిస్తున్న ఈ శిక్షణా కార్యక్రమాలకు నియోజకవర్గానికి చెందిన మహిళలు ఉత్సాహంగా హాజరయ్యారు. కంప్యూటర్, మగ్గం పనితనం, బ్యూటీషన్, ఫ్యాషన్ డిజైనింగ్ వంటి విభిన్న కోర్సుల్లో శిక్షణ పొందిన అభ్యర్థుల కోసం నిర్వహించిన తుది పరీక్షలు మహబూబ్‌నగర్ ఫస్ట్ శిక్షణా కేంద్రంలో క్రమశిక్షణతో జరిగాయి. పరీక్షల నిర్వహణను సెట్విన్ సంస్థ చేపట్టిందని పర్యవేక్షకులు తెలిపారు. మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ మాట్లాడుతూ, మహిళలకు ఉపాధి అవకాశాలు విస్తరించే దిశగా ఈ శిక్షణా కార్యక్రమం కీలకంగా మారిందన్నారు. పరీక్షలు పూర్తిగా పారదర్శకంగా, ఎటువంటి అవాంతరాలు లేకుండా నిర్వహించామని స్పష్టం చేశారు. కార్యక్రమాన్ని ఇంచార్జీ నిజలింగప్ప, సెట్విన్ ఇంచార్జీ విజయ్‌కుమార్ సమర్థంగా పర్యవేక్షించినట్లు వెల్లడించారు. శిక్షణ పొందిన మహిళలు తమ నైపుణ్యాలను వినియోగించి స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకునే దిశగా అడుగులు వేస్తున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు. కుటుంబ ఆర్థిక స్థితిగతులు మెరుగుపడటానికి ఈ శిక్షణలు తోడ్పడతాయని, భవిష్యత్తులో మరిన్ని కోర్సులను ప్రవేశపెట్టే ఆలోచన ఉందని తెలిపారు. మొత్తం మీద మహిళలలో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే కాకుండా, ఉపాధి మార్గాలను సుస్థిరం చేసే దిశగా ఈ కార్యక్రమం ముందడుగుగా నిలుస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** పేదలకు అండగా ఉండేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షల రూపాయలను అందిస్తుందని దోమకొండ మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల గౌడ్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామిలు అన్నారు. మండలంలోని చింతమాన్ పల్లి గ్రామంలో నీల లక్ష్మీ -నవీన్ కు చెందిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ పేదల పక్షాన ఉంటుందన్నారు. ఇల్లు లేని నిరుపేదలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ ఆదేశానుసారం తాము ఈ గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ముత్యంపేట సర్పంచ్ అక్షర శ్రీనివాస్. డైరెక్టర్ గోపాల్ రెడ్డి, సీతారాశీ మధు. శంకర్ రెడ్డి, సంజీవరెడ్డి,శేఖర్, లావణ్య, బాలమణి, షమ్మీ బాల్ నర్సు సాల్రా రాజు.తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడైన నీల లక్ష్మీ నవీన్ కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు బట్టలు పెట్టి గౌరవించారు.

# శ్రీ భాషితలో ఘనంగా జాతీయ సైన్స్ డే

-శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకే సైన్స్ ఫెయిర్ కార్యక్రమాలు..

-కరస్పాండెంట్ పోలపల్లి సుందర్..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణంలోని శ్రీ భాషిత పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ డే ను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ భారత శాస్త్రవేత్త సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి సైన్స్ డే ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం, దేశ అభివృద్ధికి ఎంత అవసరమో వారు వివరించారు, శాస్త్ర విజ్ఞానాన్ని జీవన విధానంగా స్వీకరించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు స్వయంగా తయారు చేసిన సైన్స్ మోడల్స్, ప్రయోగాలు, చార్టులు, ప్రాజెక్టులు ప్రదర్శించారు. సౌర శక్తి (సోలార్) వినియోగం, నీటి శుద్ధి విధానాలు, రోబోటిక్స్, పర్యావరణ పరిరక్షణ, సాంకేతిక విజ్ఞానం అంశాలపై మోడల్స్ అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పోల్లపల్లి సుందర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు ఇలాంటి సైన్స్ ఫెయిర్ కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. పుస్తక జ్ఞానం మాత్రమే కాకుండా ప్రాక్టికల్ పరిజ్ఞానం కూడా విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతకు కీలకమన్నారు. విద్యార్థులు తయారుచేసిన వివిధ శాస్త్రీయ నమూనాలను చూస్తుంటే వారు భవిష్యత్తులో మంచి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని చెప్పారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాహుల్, ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ రఘుపతి విద్యార్థులు తయారుచేసిన మోడల్స్, ప్రాజెక్టులను చూసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శాస్త్ర దినోత్సవం ఘనంగా నిర్వహణ

భారత మహా శాస్త్రవేత్తకు నివాళులు -- శాస్త్రీయ దృక్పథమే విజయానికి దారి



**గండీడ్. ఫిబ్రవరి 28. అఖండ భూమి న్యూస్ :** మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని పీఎం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత దేశానికి కీర్తి తెచ్చిన మహా శాస్త్రవేత్త చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన పెంపొందించాలనే లక్ష్యంతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజేత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, శాస్త్ర విజ్ఞానం మన జీవితానికి పునాది వంటిదని పేర్కొన్నారు. విద్యార్థులు పాఠశాల దశ నుంచే ప్రతి విషయాన్ని విచారించి, పరిశీలించి, తర్కబద్ధంగా ఆలోచించే అలవాటు అలవర్చుకోవాలని సూచించారు. చదువులో క్రమశిక్షణతో ముందుకు సాగితేనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. లక్ష్యసాధన కోసం నిరంతర కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండల విద్యాధికారి రుద్రారం జనార్ధన్ మాట్లాడుతూ, శాస్త్రవేత్తల స్ఫూర్తి యువతకు మార్గదర్శకమని అన్నారు. గ్రామ సర్పంచ్ ర్యాగారి భగవంతు రెడ్డి గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా పట్టుదలతో కృషి చేస్తే ఉన్నత స్థానాలను సాధించగలరని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వి. జనార్ధన్, గంట శ్రీనివాస్, మోహన్ రెడ్డి, కృష్ణారెడ్డి, తిరుపతయ్య, వార్డు సభ్యులు చంద్రయ్య, సునీల్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగి విద్యార్థుల్లో శాస్త్రీయ చైతన్యాన్ని రగిలించింది.

# శాస్త్ర జ్యోతి వెలిగించిన విద్యార్థులు

ఏవిఆర్ గ్లోబల్ స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా

రామన్ ప్రభావానికి నివాళి... శాస్త్రీయ దృక్పథమే అభివృద్ధికి బాట -- ప్రిన్సిపాల్ ఆంజనేయులు గౌడ్

**గండీడ్, ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్ ):** మండల కేంద్రంలోని ఏవిఆర్ గ్లోబల్ స్కూల్‌లో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణ శాస్త్రీయ స్ఫూర్తితో కళకళలాడగా, విద్యార్థుల ఉత్సాహం ప్రతి మూలన కనిపించింది. శాస్త్ర విజ్ఞానంపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో పలు కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సైన్స్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన శాస్త్రీయ నమూనాలు, ప్రయోగాలు, సాంకేతిక ఆవిష్కరణలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. పర్యావరణ పరిరక్షణ, విద్యుత్ ఉత్పత్తి, అంతరిక్ష పరిశోధనలు, ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై రూపొందించిన మోడళ్లు విశేషంగా ప్రశంసలు పొందాయి. చిన్నారులు తమ ప్రయోగాల వెనుక ఉన్న శాస్త్రీయ సూత్రాలను స్పష్టంగా వివరిస్తూ ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శించారు. విద్యార్థి--విద్యార్థినులు శాస్త్రవేత్తల జీవిత విశేషాలపై ఉపన్యాసాలు ఇచ్చి శ్రోతలను ఆకట్టుకున్నారు. ప్రశ్నోత్తర పోటీలు, సదస్సులు, ప్రత్యక్ష ప్రయోగాల ద్వారా శాస్త్రంపై ఆసక్తి పెంపొందించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ, భారత ఖ్యాతి గడించిన శాస్త్రవేత్త సి.వి. రామన్ 1928 ఫిబ్రవరి 28న 'రామన్ ప్రభావం'ను కనుగొన్నారని తెలిపారు. కాంతి వికిరణంపై చేసిన ఆ మహత్తర ఆవిష్కరణ భారతదేశానికి అంతర్జాతీయ ఖ్యాతిని తెచ్చిపెట్టిందన్నారు. ఆ కృషికి గాను ఆయనకు 1930లో నోబెల్ బహుమతి, 1954లో భారతరత్న పురస్కారం లభించాయని పేర్కొన్నారు. శాస్త్రరంగంలో ఆయన సుమారు 400కు పైగా పరిశోధన పత్రాలు, అనేక గ్రంథాలు రచించి చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. శాస్త్రం అనేది కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాదని, అది మన దైనందిన జీవితంలో ప్రతి అడుగులోనూ అవసరమని వివరించారు. విద్యార్థులు ప్రశ్నించే స్వభావాన్ని అలవరుచుకుని పరిశోధనాత్మక దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. శాస్త్రీయ ఆలోచనతోనే సమాజాభివృద్ధి సాధ్యమని, దేశ పురోగతికి యువత శాస్త్రజ్ఞానాన్ని ఆయుధంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శాస్త్ర ప్రయోగాల ప్రాముఖ్యతను వివరించగా, విద్యార్థుల ప్రతిభను అభినందించారు. తల్లిదండ్రులు కూడా పాల్గొని చిన్నారుల సృజనాత్మకతను ప్రశంసించారు. శాస్త్రవిజ్ఞానంపై ఆసక్తి పెంపొందించడంలో ఈ కార్యక్రమం కీలకంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.





# కళాశాల లేక విద్యార్థుల ఇబ్బందులు....

బిసి వసతి గృహం రాజపేటకు వచ్చేనా....

**రాజపేట ఫిబ్రవరి 28.(అఖండభూమి న్యూస్):** ఉన్నత చదువుతో పాటు ఆర్థికంగా మెరుగైన సమాజంతో మేలు ఉపయోగపడుతుంది కానీ నేటి ఉన్నత చదువులు ఉపయోగపడుతుంది కానీ నేటి ఉన్నత చదువులకు చదివేందుకు కళాశాలలేని మండలంగా ఉన్నదని ప్రజలు అనుకుంటున్నారు. రాజులు ఏలిన రాజపేటగా చరిత్ర కలిగి, నేటికీ కోట చరిత్ర ఘనంగా ఉన్నప్పటికీ అభివృద్ధిలో మాత్రం ఆమడ దూరంలో ఉంది అని ప్రజలు అనుకుంటున్నారు హాలో, రాష్ట్రంలో మారుమూల మండలాల్లో సైతం జూనియర్, డిగ్రీ , పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాలలో ఉన్నప్పటికీ రాజపేట మండల కేంద్రం ఎందుకో వెనుకబడ్డదని ప్రజలు చర్చించుకుంటున్నారు. రాజకీయంగా మండల కేంద్రంలో అభివృద్ధి కోసం ప్రశ్నించేవారు లేఖనా, మండలంలో చదువు పట్ల చిత్తశుద్ధి విషయంలో ఐక్యమత్యం లేఖన ఇంటర్, డిగ్రీ కళాశాలలు లేకపోవడమే ఎందుకు నిదర్శనమా అనేది ప్రజలలో విస్తృతంగా చర్చ జరుగుతుంది. గత ప్రభుత్వంలో రాజపేటలో మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వసతి గృహం మంజూరు అయినప్పటికీ భవనం లేదని సాగుతో నియోజకవర్గ కేంద్రంలోని ఆలేరులో కొనసాగిస్తున్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి రాజపేటలో బీసీ వసతి గృహం ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే ఐలయ్య రాజపేటలో బీసీ వసతిగృహం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ అమలుకు నోచుకోవడం లేదని ప్రజలు అనుకుంటున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోలేక మధ్యలోనే విద్యను మానేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉన్నత విద్యలు నేర్పిద్దామని కోరికలు ఉన్నప్పటికీ, విద్యాలయాలు అందుబాటులో లేకపోవడం వలన, ఇతర ప్రాంతాలకు పంపించే స్తోమత లేకపోవడం వలన తమ పిల్లలను చదువుకు దూరం చేస్తున్నామని బాధపడుతున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. రాజపేట మండలానికి ప్రభుత్వ జూనియర్, ఐటిఐ కళాశాలలు మంజూరు చేసి, రాజపేట మండలంలోని విద్యార్థులకు మేలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. విద్యార్థులు పక్క మండలాలకు చదువుకోవడానికి వెళ్లే సమయం మిగిలి, చదువు పట్ల మరింత శ్రద్ధ పెరిగి, తల్లిదండ్రుల ఖర్చులు సైతం మిగులుతాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. కళాశాలను సాధించే విషయంలో అఖిలపక్ష కమిటీ ఏర్పాటు చేసి, ప్రజా ప్రతినిధులందరూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. రాజపేట మండల కేంద్రంలో ఎస్సీ బాలికల వసతి గృహం, మండలంలోని పారుపల్లి గ్రామంలో బాలుర వసతి గృహం, రఘునాథపురం బాలుర వసతి గృహాలకు పక్క భవనాలు ఉన్నప్పటికీ విద్యార్థులు లేరని సాకుతో మూతపడినట్లు అధికారులు చెబుతున్నారు. ఉన్న భవనాలు వినియోగంలోకి లేకపోవడంతో శిథిలవస్థలోకి చేరుకుంటూ, ఆకతాయిలా అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. వెంటనే ఆ భవనాలను వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు....

# విజయ్, సంగీతల విడాకుల కేసులో ఏం జరిగింది



**ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** సినీ నటుడు విజయ్, సతీమణి సంగీత విడాకుల వ్యవహారం ఇప్పుడు కోలీవుడ్ తో పాటు రాజకీయ వర్గాలలో తీవ్ర సంచలనం రేపుతోంది. ఒకప్పుడు విజయ్ కి వీరాభిమానిగా పరిచయమై, అనంతరం ఒకరినొకరు ప్రేమించుకుని, ఇరు కుటుంబాల పెద్దలను ఒప్పించి, పెళ్లి చేసుకున్న సంగీత, ఇప్పుడు ఆయనకు దూరంగా ఉండడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. గత కోనేరుగా వీరిద్దరి మధ్య కనీసం మాటలు కూడా లేవని సమాచారం. సంగీత ఇప్పటికే అమెరికా వెళ్ళిపోయి ఒంటరిగా ఉంటున్నారని తెలుస్తోంది. ఒక ఆదర్శ జంటగా పేరు తెచ్చుకున్న వీళ్ళు, ప్రస్తుతం ఏకంగా విడాకుల దాకా వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. ఈ విడాకులకు ప్రధాన కారణం విజయ్ కి ఉన్న వివాహేతర సంబంధాలే అని సంగీత వర్గం బలంగా వాదిస్తోందని సమాచారం. తమిళ సినీ పరిశ్రమలో ఎప్పటినుంచో విజయ్ కి ఒకరిద్దరు హీరోయిన్లతో సంబంధం ఉందనేది పలువురి ఊహాగానాలు. ముఖ్యంగా ఆయనతో కలిసి నటించిన ఒక స్టార్ హీరోయిన్, పూర్తయిన తర్వాత ఏకంగా విజయ్ ఉంటున్న ఏరియాలోనే ఇల్లు కొనుక్కోవడం ఈ అనుమానాలకు మరింత బలం చేకూర్చిందనేది సినీ వర్గాల ఊహాగానం. ఈ విషయం వేరే వాళ్ళ ద్వారా తెలుసుకున్న సంగీత తీవ్ర మనస్థాపానికి గురై అప్పట్లోనే ఆయనతో విడిపోయి అమెరికా వెళ్ళిపోయారు అనేది సమాచారం. ప్రస్తుతం రాజకీయాల్లో బిజీగా ఉన్న విజయ్ గత కొన్నేరుగా ఓ హీరోయిన్ తో సహజీవనం చేస్తున్నారనే ప్రచారం కూడా జోరుగా జరుగుతుంది. విజయ్ కేవలం స్టార్ హీరోగా ఉన్నంతకాలం ఈ వ్యవహారాలపై బలంగా మాట్లాడే ధైర్యం ఎవరూ చేయలేదు. ఆయన పూర్తిస్థాయి రాజకీయాల్లోకి రావడంతో అప్పటినుండి ఈ విషయంపై పక్క పార్టీల నేతలు టార్గెట్గా చేయడం మొదలుపెట్టారు. ఇవాళ ఒక బీజేపీ ఎంపీ ఏకంగా స్టార్ హీరోయిన్ త్రిషతో విజయకు లింకు పెడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారంపై వెంటనే స్పందించిన త్రిష తనను రాజకీయ వివాదాలతో ముడి పెట్టొద్దంటూ బహిరంగంగా వివరణ ఇచ్చింది. ఇప్పుడు సంగీత విడాకులు కోరడంతో ఇన్నాళ్లు వినిపించిన పుకార్లన్నీ నిజమేనని వాదనలు ప్రజల్లో, రాజకీయ వర్గాలలో బలంగా నాటుకు పోతున్నాయి. పైగా ఎన్నికలకు కొన్ని రోజుల ముందు సంగీత ఇలా ఓపెన్ అయిపోవడం విజయ్ పర్సనల్ ఇమేజ్ను బాగా దెబ్బతీసేలా కనిపిస్తోందనేది రాజకీయ వర్గాల అంచనా. ఈ పర్సనల్ దెబ్బ రాజకీయాలపై కూడా పడుతుందా, ఆయన పార్టీ గెలుపోటములను దెబ్బతీస్తుందా అనేది వేచి చూడాల్సిందే. ఐదేళ్లుగా నరకం చూస్తున్నానని చెప్పిన సంగీత, సరిగ్గా ఎన్నికలకు ముందే ఇలా బయటకి రావడం, విడాకులకు దరఖాస్తు చేసుకోవడం వెనక ఏదైనా రాజకీయ కుట్ర దాగుందా అనే అనుమానాలు సైతం వినిపిస్తున్నాయి. విజయ్ కుటుంబ పరంగా ఎదుర్కొంటున్న మరో షాక్ ఆయన కొడుకు జాసన్ సంజయ్ గత కొంతకాలంగా తండ్రి విజయంతో ఏమాత్రం టచ్ లో లేదని సమాచారం. విజయ్తో సంజయ్ పూర్తిగా అంతిమొచ్చినట్టుగానే ఉంటున్నాడనే పుకార్ల సైతం వస్తున్నాయి. విజయ్ లాంటి సూపర్ స్టార్ కొడుకు అయ్యుండి కూడా తండ్రి పేరు వాడుకోకుండా, ఆయన సపోర్టు లేకుండా తనకంటూ సొంత గుర్తింపు తెచ్చుకునే ప్రయత్నంలో సంజయ్ ఉన్నాడు. తండ్రి లాగా హీరో అవ్వకుండా మెగా ఫోన్ పట్టి దర్శకుడుగా మారాడు. ప్రస్తుతం టాలీవుడ్ హీరో సందీప్ కిషన్ తోను డైరెక్ట్ చేస్తూ తన పని తాను చేసుకుపోతున్నాడు. కొడుకు దూరంగా ఉండడం కూడా విజయ్ ఇంట్లో ఉన్న కలహాలను స్పష్టం చేస్తోందనేది సమాచారం. ఒకవైపు రాజకీయాల్లో తనకంటూ ఒక బలమైన స్థానాన్ని ఏర్పరచుకోవాలని ప్రయత్నిస్తున్న విజయ్ కు సొంత కుటుంబంలో జరుగుతున్న పరిణామాలు పెద్ద అడ్డుకట్ట వేసేలా కనిపిస్తున్నాయి. ఇన్నాళ్లు తన స్టార్ డం చాటున దాగి ఉన్న పర్సనల్ లైఫ్ వివాదాలు, ఎఫైర్ రూమర్స్ అన్ని ఇప్పుడు రాజకీయంగా ఆయన ఇమేజ్ను డామేజ్ చేస్తున్నాయి. ముఖ్యంగా భార్య విడాకులు కోరడం, కొడుకు దూరంగా ఉండడం లాంటివి రాజకీయ ప్రత్యర్థులకు పదునైన అస్త్రంగా మారాయి అనడంలో సందేహం లేదు. ఏదేమైనా విజయ్ రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత వరుసగా దెబ్బలు అయితే తగులుతూనే ఉన్నాయి. 2025 సెప్టెంబర్ 27న తమిళనాడులోని కరూర్ లో జరిగిన తమిళగ వెట్రీ కలగం (టివికె) పార్టీ ర్యాలీలో భారీ తొక్కిసి రాట జరిగి ఏకంగా 48 మంది చనిపోయారు. అనంతరం ఆయన నటించిన జననాయగన్ అడ్డుకున్నారు. ఇప్పుడేమో భార్య విడాకులకు దరఖాస్తు చేసుకుంది. ఈ సంచల ఆరోపణలు, విడాకుల వార్తలపై దళపతి విజయ్ ఎలా స్పందిస్తారో, తన రాజకీయ జీవితాన్ని ఈ డాక్యుమెంట్ నుంచి ఎలా కాపాడుకుంటారో వేచి చూడాల్సిందే....

# లిల్లీపుట్ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణంలోని లిల్లీపుట్ పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారులు వివిధ రకాల మోడల్ సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించడమే కాకుండా, చక్కగా వివరించారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ సైన్స్ దినోత్సవాన్ని ఎందుకు ఇలా జరుపుకుంటాము విద్యార్థులకు క్లుప్తంగా వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దాసు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ పై వ్యతిరేఖ పవనాలు



**ములకలపల్లి, ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** అధికార కాంగ్రెస్ పార్టీ సొంత గూటిలో రాజుకున్న చిచ్చు...ముల్కలపల్లి నుంచి భద్రాచలం వరకు వందలాది మంది కాంగ్రెస్ కార్యకర్తల ర్యాలీ...నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలని ఇప్పటికైనా గుర్తించాలని రామయ్య కి వినతి పత్రం.అసలైన కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం చేస్తు వలస వాధులకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారనీ ఆవేదన...ములకలపల్లి మండల సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పాలకుర్తి రత్నభూషణం ఆధ్వర్యంలో కోనసాగుతున్న నిరసన ర్యాలీ. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో నిస్వార్ధంగా పనిచేసే పనిచేసే గుర్తింపు పొందని కార్యకర్తలు అందరు పాల్గొన్నారు.

# నిరుపేద ఒంటరి మహిళలకు మేవా కమిటీ ఆర్థికసాయం



**బూర్గం పహాడ్, ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామానికి చెందిన ముస్లిం ఎంపవర్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ (మేవా) వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బూర్గం పహాడ్ మండలం సారపాక పంచాయతీ పరిధిలోగల ఇద్దరు ఒంటరి మహిళలకు రంజాన్ సందర్భంగా 20వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. బసప్ప క్యాంపుకి చెందిన జాహేరా బేగం పెరాలసిస్ వ్యాధితో బాధపడుతున్నారు వారికి వైద్య ఖర్చులకోసం 10000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.అదేవిధంగా సారపాక చెందిన అమీనా కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు వెల్ఫేర్ సొసైటీ తరుపున రూ 10,000ల ఆర్దిక సహాయంను అందజేశారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ...మా కమిటీ తరపున రంజాన్ మాసంలో ఇప్పటికీ ఈ నెలలో ముగ్గురికి ఆర్థిక సహాయ సహకారాలు అందించామని కమిటీకి సహకరిస్తున్న కార్యవర్గ సభ్యులకు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తున్న సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మహమ్మద్ ముస్తఫా,జహీర్ పాషా,దావత్ మస్జిద్ కమిటీ అధ్యక్షులు మహబూబ్ ఖాన్ మేవా కమిటీ సభ్యులు సోహెల్ పాషా,అక్బర్,హఫీజ్, సైదుద్దీన్,గ్రామ పెద్దలు గుల్ మొహమ్మద్ మజీద్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

# కూలీలతో కలిసి మట్టి పార పట్టిన నల్గొండ డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత...!

వికారాబాద్ లో క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ పనుల పరిశీలన.. కార్మికుల కష్టాలను అడిగి తెలుసుకున్న పున్న కైలాష్ నేత



**వికారాబాద్/నల్లగొండ ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** సామాన్యుల సమస్యలే లక్ష్యంగా, క్షేత్రస్థాయిలో ప్రజల సాధకబాధకాలను తెలుసుకునేందుకు నల్గొండ డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత శనివారం వినూత్నంగా స్పందించారు..వికారాబాద్ మండలం మదనపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన స్వయంగా సందర్శించారు..కార్మికులతో కలిసి,శ్రమదానం: పనుల పరిశీలనలో భాగంగా కేవలం అధికారులతో మాట్లాడి వెళ్ళిపోకుండా, కైలాష్ నేత స్వయంగా క్షేత్రస్థాయిలోకి దిగి కార్మికులతో మమేకమయ్యారు. కూలీలతో కలిసి మట్టి పార పట్టి కాసేపు పని చేశారు. ఒక సాధారణ కార్యకర్తలా ఆయన శ్రమించిన తీరు అక్కడి కార్మికులను ఆశ్చర్యానికి, ఆనందానికి గురిచేసింది..సమస్యలపై ఆరా ఈ సందర్భంగా కూలీలతో కలిసి కూర్చుని వారి జీవన ప్రమాణాల గురించి చర్చించారు. ఉపాధి హామీ పనుల్లో ఎదురవుతున్న ఇబ్బందులు, వేతనాల చెల్లింపులు, క్షేత్రస్థాయిలో వారికి అందుతున్న వసతులపై ఆరా తీశారు. పేదవాడి కష్టాన్ని గుర్తించి, వారి గొంతుకగా నిలవడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు..

# గోవులను ట్యాగ్ ద్వారా గుర్తించి గోశాలకు తరలించాలి

-కోతులు, కుక్కల బెడదను నివారించాలి..

-మున్సిపల్ కమిషనర్ కు విశ్వహిందూ పరిషత్ వినతి..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణంలో గోవులు రోడ్లపై తిరగడం వల్ల వాటికి ప్రమాదాలు జరగడమే కాకుండా, వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని ట్యాగ్ ద్వారా గుర్తించి యజమానులకు అప్పచెప్పాలని, లేదంటే గోశాలకు తరలించాలని విశ్వహిందూ పరిషత్ ఆర్మూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వర్ రావు కు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో కుక్కలు, కోతుల బెడద కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అనేకసార్లు ప్రజలపై దాడులు చేసిన సందర్భాలు ఉన్నాయని తక్షణమే వాటిని నివారించాలని వారు డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో జిల్లా కార్యదర్శి గాజుల దయానంద్, విశేష సంపర్క ప్రమూక్ అల్జాపూర్ అక్షయ్, ప్రచార ప్రముఖ నిఖిల్, బజరంగ్ దళ్ సురక్ష ప్రముఖ కందూరు ప్రవీణ్, సహకార దర్శి మగ్గిడి అజయ్ లు ఉన్నారు.

# మోడీ ప్రభుత్వ తప్పుడు విధానాలే అమెరికా సామ్రాజ్యవాద విస్తరణకు దారులు ఏర్పడుతున్నాయి

సిపిఎం కేంద్ర నాయకులు వీరయ్య ఆరోపణ....

**భువనగిరి ఫిబ్రవరి 28. (అఖండభూమి న్యూస్):** కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన నాటి నుండి చేస్తున్న తప్పుడు విధానాల వల్లనే అమెరికా సామ్రాజ్యవాదం భారతదేశంలో మరింత బలపడుతోందని సిపిఎం కేంద్ర నాయకులు ఎస్ వీరయ్య అన్నారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు అధ్యక్షతన జరిగిన వర్క్ షాప్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన నాటినుండి ఆదాని, అంబానీ లాంటి సంస్థలకు రాయితీలను కల్పిస్తూ, దేశ ఆర్థిక వ్యవస్థను నీరుగార్చుతూ, నిరుద్యోగాన్ని పెంచుతూ, రైతాంగాన్ని దివాలా తీసే విధానాలతో పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. అమెరికా సామ్రాజ్యవాదం భారతదేశ పై అనేక విధాలుగా సుంకాల పేరుతో పన్నులు పెంచుతున్న కనీసం నోరు మెదపకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉండడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. రష్యా నుండి చమురు కొనుగోలు చేయకూడదని ఆంక్షలు విధిస్తున్న మోడీ ప్రభుత్వం ఎలాంటి ఖండన ఇవ్వకపోవడం దురదృష్టకరమని అన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో రోజురోజుకు ధరలు పెరుగుతూ, నిరుద్యోగం పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని నేరుగారిచే విధానాలను తీసుకువచ్చి వ్యవసాయ కూలీల పొట్ట గొట్టాలని మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. గ్రామాలలో 125 రోజులు పని కల్పిస్తున్నామని తప్పుడు ప్రచారాలు చేసుకుంటూ, ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని చెప్పారు. రానున్న కాలంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. విద్యుత్ సవరణ చట్టం తీసుకువచ్చి పేద ప్రజలపై విద్యుత్ భారాన్ని మరింత పెంచే విధంగా మోడీ ప్రభుత్వ విధానాలు ఉన్నాయని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఇవ్వని రాయితీలు, పెట్టుబడిదారులకు, కాంట్రాక్టులకు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. గతంలో నల్ల చట్టాలను తీసుకురావడం, రైతుల పోరాటంతో రైతాంగానికి మద్దతు ధరలు ఇస్తామని చెప్పి, నూతనంగా విత్తన చట్టాన్ని తీసుకురావాలనే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. నూతన విత్తన చట్టం ద్వారా దేశంలో వ్యవసాయ రంగం దివాలా తీసే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల పొట్టలు కొట్టే లేబర్ కోడ్లను తీసుకువచ్చి, కార్మిక వర్గం పై మరింత పని ఒత్తిడిని పెంచాలని బిజెపి ప్రభుత్వం చూస్తుందని అన్నారు. బీహార్ రాష్ట్రంలో ఓట్ల తొలగింపు చేసి అధికారంలోకి రావడం జరిగిందని ఆరోపించారు. ఇదే పనిని ఇతర రాష్ట్రాల్లో చేయాలనే ప్రయత్నం బిజెపి చేస్తుందని అనుమానం వ్యక్తం చేశారు. సిబిఐ, ఈడిలాంటి స్వయం ప్రతిపత్తి గల సంస్థలను తన గుప్పిట్లో పెట్టుకుని, రాష్ట్రాల హక్కులను హరిస్తూ, తప్పుడు ఆర్థిక విధానాలను అనుసరిస్తూ, మతోన్మాదాన్ని పెంచడం లాంటి పనులు




బిజెపి చేస్తుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో నాగర్ కర్నూలు జిల్లా తాండూర్ మండలంలోని కుమ్మెర గ్రామంలో జరిగిన మల్లన్న జాతరలో కుల విరహంకారానికి బలైన రెండు నెలల పదకొండు కుటుంబానికి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సహకారం చేయలేదని, దోషులను శిక్షించలేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్ల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా తొలగించిన ఇండ్లను వెంటనే నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పత్తి కొనుగోలు చివరిదశ చేరుకున్న సిసిఐ కేంద్రాలలో దళారు వ్యాపారులు అధికం అయ్యారు తప్ప రైతులకు జరిగిన లాభం ఏదీ లేదని అన్నారు. కపాస్ యాప్ తీసుకువచ్చిన రైతులకు యూరియా అంధక అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో యాదాద్రి భువనగిరి జిల్లాకు నిధుల కేటాయింపు విషయంలో తీరని అన్యాయం చేసిందని, ప్రస్తుతం ప్రవేశపెట్టబోయే వార్షిక బడ్జెట్లో జిల్లా అభివృద్ధికి సరిపడా నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జేల్లెల పెంటయ్య, బూరుగు కృష్ణారెడ్డి, గుంటూరు శ్రీనివాసచారి, జిల్లా నాయకులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, సిర్పంగి స్వామి, దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, బొల్లు యాదగిరి, మద్దెల రాజయ్య, ఎండి పాషా, బొడ్డుపల్లి వెంకటేష్, గుండు వెంకట నర్సు, గంగాదేవి సైదులు, మద్దెపురం రాజు, బోలగాని జయరాములు, ఎంఏ ఇక్బాల్, గడ్డం వెంకటేష్, రాగీరు కిష్టయ్య, బల్లూరి అంజయ్య, గోశిక కరుణాకర్, నాయకులు పల్లెర్ల అంజయ్య, దూపటి వెంకటేష్, ర్యాకల శ్రీశైలం, పోతరాజు జహంగీర్, లావుడియా రాజు, ఈర్లపల్లి ముత్యాలు, వడ్డెబోయిన వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు....

# స్వీయ రక్షణాత్మక వాహన నడపంతో సురక్షిత ప్రయాణం యువతకు జిల్లా పోలీసు అధికారి జానకి చైతన్యం





**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** రోడ్డు ప్రమాదాల నివారణలో యువత పాత్ర అత్యంత కీలకమని జిల్లా పోలీసు అధికారి డి. జానకి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో, రాష్ట్ర పోలీసు శాఖ ప్రధాన అధికారి శివధర్ రెడ్డి ఆరంభించిన రోడ్డు భద్రత చైతన్య కార్యక్రమం భాగంగా మహబూబ్‌నగర్ పట్టణంలోని వాసవి డిగ్రీ కళాశాలలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన జానకి, స్వీయ రక్షణాత్మకంగా వాహనం నడపడం అనేది ప్రమాదాలను ముందుగానే ఊహించి జాగ్రత్తలు పాటించడం అని వివరించారు. వాహనం నడుపుతున్నప్పుడు చుట్టూ ఉన్న పరిస్థితులను గమనించడం, ఇతరుల పొరపాట్లను ముందే అంచనా వేయడం, వేగాన్ని నియంత్రణలో ఉంచడం, తగిన దూరం పాటించడం వంటి అలవాట్లు ప్రాణాలను కాపాడతాయని తెలిపారు. చేతి దూరవాణి వినియోగం, అలసట లేదా నిద్రమత్తులో వాహనం నడపడం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు మరియు వెనుక కూర్చున్నవారు తప్పనిసరిగా రక్షణ టోపీ ధరించాలని, దాని పట్టీ బిగించి ఉంచాలని సూచించారు. నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే ప్రతి ఒక్కరూ భద్రతా పట్టీ ధరించడం ద్వారా ప్రమాద సమయంలో ప్రాణ రక్షణ పొందవచ్చని తెలిపారు. అధిక వేగం, ముగ్గురు కలిసి ఒకే ద్విచక్ర వాహనంపై ప్రయాణించడం, నిర్లక్ష్యంగా వాహనం నడపడం వంటి అలవాట్లు యువత ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం సేవించి వాహనం నడపడం చట్ట విరుద్ధమని, అది ప్రాణాలకు తీవ్రమైన ప్రమాదమని పేర్కొన్నారు. రవాణా సంకేతాలను కచ్చితంగా పాటించడం, ఆగాల్సిన గీత దాటకపోవడం, పాదచారులు దాటే ప్రదేశాల్లో వారికి ముందస్తు అవకాశం ఇవ్వడం ప్రతి వాహనదారుడి బాధ్యత అని స్పష్టం చేశారు. భారీ వాహనాల సమీపంలో ప్రయాణించేటప్పుడు కనిపించని ప్రదేశాలను గుర్తుంచుకోవాలని, ఎడమ వైపు నుంచి దాటకూడదని, అకస్మాత్తుగా ముందుకు చొరబడవద్దని సూచించారు. పాఠశాలలు, మార్కెట్లు, నివాస ప్రాంతాల్లో వేగం తగ్గించి పిల్లలు, వృద్ధులు రోడ్డు దాటేటప్పుడు సహాయం చేయడం ప్రతి పౌరుడి కర్తవ్యమని తెలిపారు. కార్యక్రమ ప్రారంభంలో కళాబృందం సభ్యులు రోడ్డు ప్రమాదాల తీవ్రతను నాటికల ద్వారా వివరించి చైతన్యం కల్పించారు. అనంతరం జిల్లా పోలీసు అధికారి దృశ్య ప్రదర్శన ద్వారా ఇటీవల జరిగిన ప్రమాదాలు, వాటి కారణాలు, వాహనం నడిపేటప్పుడు జరిగిన పొరపాట్లను విద్యార్థులకు వివరించారు. ఇకముందు అధిక వేగం, రవాణా నియమాల ఉల్లంఘనలు చేయకుండా రక్షణ టోపీ, భద్రతా పట్టీ వినియోగం మరియు స్వీయ రక్షణాత్మక వాహన నడపడం అలవాటు చేసుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. "మీ జాగ్రత్తే మీ కుటుంబానికి రక్షణ. యువత నియమాలు పాటిస్తే సమాజం మొత్తం సురక్షిత దిశగా ముందుకు సాగుతుంది" అని ఆమె సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసు ఉపాధికారి వెంకటేశ్వర్లు, పట్టణ ఇన్స్పెక్టర్ అజాజుద్దీన్, మహిళా పోలీసు స్థానం ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కళాశాల ప్రధానోపాధ్యాయుడు కొండా స్వామి, విద్యా నిర్వహణాధికారి రజినీకాంత్, వ్యవహారాల బాధ్యులు శ్రీనివాసయ్య తదితరులు పాల్గొన్నారు. సుమారు 400 మంది విద్యార్థులు హాజరై రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేశారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయుల ప్రతిష్టకు భంగం కలిగించే నివేదికలు ఉపసంహరించాలి

టీఎస్ యుటిఎఫ్ గండీడ్ మండల నాయకుల డిమాండ్

**గండీడ్. ఫిబ్రవరి 28. అఖండ భూమి న్యూస్ :** రాష్ట్ర విద్యా కమిషన్ తన పరిధికి చెందని అంశాలపై ప్రస్తావనలు చేయడం ద్వారా ప్రభుత్వ ఉపాధ్యాయుల ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నదని తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) గండీడ్ మండల అధ్యక్షుడు గంట శ్రీనివాస్, కార్యదర్శి పగిడ్యాల బోరు కృష్ణయ్య తీవ్రంగా విమర్శించారు. విద్యా కమిషన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికు సమర్పించిన నివేదికలో కమిషన్ పరిధిలో లేని ఉపాధ్యాయుల జీతాల అంశాన్ని ప్రస్తావించడం ఆశ్చర్యకరమని వారు పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు, పాఠశాలల వసతులు, ఖాళీ పోస్టులు, విద్యా నాణ్యత వంటి కీలక అంశాలపై స్పష్టమైన సూచనలు చేయకుండా జీతాల అంశాన్ని ప్రస్తావించడం సరైన విధానం కాదన్నారు. గత రెండు మూడు సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు సంబంధించిన పలు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటి చెల్లింపులపై ఎలాంటి చర్చ లేకపోవడం బాధాకరమని తెలిపారు. వేతనాల ఆలస్యం, ప్రమోషన్ల లోపం, సేవా నియమాలపై స్పష్టత లేకపోవడం వంటి అనేక సమస్యలు ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధ్యాయుల మనోభావాలను దెబ్బతీసేలా నివేదికలో వ్యాఖ్యానించడం తగదని మండిపడ్డారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి ఉపాధ్యాయులే ప్రధాన బలం అని, వారి ఆత్మగౌరవాన్ని కాపాడే విధంగా ప్రభుత్వము, కమిషన్ వ్యవహరించాలని కోరారు. తక్షణమే విద్యా కమిషన్ జీతాలపై చేసిన సిఫారసులను ఉపసంహరించుకుని, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని టీఎస్ యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.





# ఉగాది ఉత్సవాలను పటిష్టంగా నిర్వహించాలి

భక్తులకు పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించాలి

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల, ఫిబ్రవరి 28 (అఖండ భూమి) :** శ్రీశైలంలో మార్చి 16 నుంచి 20 వరకు నిర్వహించనున్న ఉగాది ఉత్సవాలను ఘనంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆమె ఉత్సవ ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు.జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షొరాణ్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉగాది పర్వదినం సందర్భంగా శ్రీశైలం క్షేత్రానికి ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా భారీగా భక్తులు తరలివస్తారని తెలిపారు. గత సంవత్సరం సుమారు 7 లక్షల మంది భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారని, ఈ సంవత్సరం కూడా అదే స్థాయిలో రద్దీ ఉండే అవకాశమున్నందున ముందస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. మార్చి 2వ తేదీ నుంచి పాదయాత్ర భక్తులకు అనుమతి ఉంటుందని వెల్లడించారు.

### త్రాగునీరు -- వైద్య సదుపాయాలు

భక్తులకు సమృద్ధిగా త్రాగునీరు అందించేందుకు రోజుకు 4 నుంచి 5 లక్షల నీటి బాటిళ్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. నీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించాలని ఆదేశించారు. మార్చి 8వ తేదీ నుంచి ప్రధాన ప్రదేశాలు, పార్కింగ్ స్థలాలు, పాదయాత్ర మార్గాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి రొటేషన్ పద్ధతిలో వైద్యులను అందుబాటులో ఉంచాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు. బయో మెడికల్ వ్యర్థాలను ప్రత్యేకంగా రెడ్ కలర్ డస్ట్‌బిన్లలో సేకరించి తక్షణం నిర్వహించాలని సూచించారు.

### పారిశుద్ధ్యం -- మౌలిక వసతులు

ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీ రాజ్ శాఖలు సమన్వయంతో






పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించాలని పేర్కొన్నారు. భక్తులు వినియోగించిన ప్లాస్టిక్ బాటిళ్లు, ఇతర వ్యర్థాలను నిర్దిష్ట ప్రదేశాల్లో సేకరించేలా చర్యలు తీసుకోవాలని ఆలయ ఈఓను ఆదేశించారు. గాలివానలు వచ్చినా షెడ్లు, తాత్కాలిక నిర్మాణాలు దృఢంగా ఉండేలా ఆర్ అండ్ బి శాఖ తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. విద్యుత్ తీగలు వేలాడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

### పార్కింగ్ – ట్రాఫిక్ నిర్వహణ

పార్కింగ్ ప్రదేశాల్లో తగినంత వెలుతురు, త్రాగునీటి సదుపాయం కల్పించడంతో పాటు వాహనాలు మొరాయించినపుడు తరలించేందుకు క్రేన్లు, టోయింగ్ వాహనాలు మెకానిక్స్‌తో సహా సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. లింగాలగట్టు, పాతాళగంగా ప్రాంతాల్లో ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని మత్స్య శాఖకు సూచించారు.

### భక్తుల సౌకర్యం – భాషా సేవలు

తెలుగు, కన్నడ భక్తుల కోసం 'మే ఐ హెల్ప్ యూ' డెస్క్‌లను పెంచాలని, ముఖ్యంగా కన్నడ భక్తులు అధికంగా వచ్చే ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని తెలిపారు. పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా కన్నడలోనూ ప్రకటనలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిత్యావసర వస్తువులు అధిక ధరలకు విక్రయించకుండా పర్యవేక్షణ చేయాలని, భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.

### దర్శన ఏర్పాట్లు

రోజుకు 8,000 నుంచి 10,000 మందికి స్లాట్ విధానంలో దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. ఒక్కో స్లాట్ రెండు గంటల పాటు ఉండగా, మొత్తం ఎనిమిది గంటలు స్లాట్ దర్శనం నిర్వహిస్తారు. మిగిలిన సమయంలో ఉచిత దర్శనం కొనసాగుతుంది. స్పర్శ దర్శనం ప్రారంభానికి గంటన్నర ముందే ఉచిత దర్శనం క్యూ లైన్లను ఖాళీ చేసేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ మాట్లాడుతూ భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దర్శన సమయాల వివరాలు డిస్ప్లే బోర్డులపై స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. పార్కింగ్ నిర్వహణ, విద్యుత్ భద్రత, టోల్ మినహాయింపు (మార్చి 16--19 వరకు), పాతాళగంగా బోటు సేవలలో భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. భక్తుల రద్దీని బట్టి 6వ తేదీ నుంచి వాలంటీర్లను నియమించే అంశంపై చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కర్ణాటక, అనంతపురం ప్రాంతాల నుంచి వాలంటీర్లను సమీకరించనున్నట్లు చెప్పారు. కన్నడ భాష తెలిసిన పోలీసు సిబ్బందిని కర్నూలు జిల్లా నుంచి రప్పించేందుకు ఇప్పటికే లేఖ రాసినట్లు వెల్లడించారు. ఆత్మకూరు అటవీ శాఖ డిడి విఘ్నేష్ అపూర్వ మాట్లాడుతూ అటవీ ప్రాంతాల గుండా వచ్చే పాదయాత్ర మార్గాల్లో ఫైర్ వాచర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రధాన పాయింట్ల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అంతకుముందు దేవస్థాన ఈఓ శ్రీనివాసులు ఉగాది ఉత్సవాల ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాముడునాయక్, ఆర్డీఓలు, డిఎస్పీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కుల దురహంకార నిందితులను కఠినంగా శిక్షించాలి



**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 28. (అఖండభూమి న్యూస్):** నాగర్ కర్నూలు జిల్లా తాండూర్ మండలంలోని కుమ్మెర గ్రామంలో జరిగిన మల్లన్న జాతరలో అగ్రకుల దురహంకారుల చేతిలో మరణించిన పసిపాప ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ శుక్రవారం రాత్రి యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని చిన్న కందుకూరు గ్రామంలో గ్రామ పుర ప్రముఖులు, యువకులు తెలంగాణ రైతాంగ వీరనారి చాకలి ఐలమ్మ మారక విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మౌనం పాటించి చిట్టితల్లి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజక ముద్దుబిడ్డ మౌనిక మరణానికి కారణమైన కుల దురహంకారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కుల దురంకారులను కఠినంగా శిక్షించడంతో భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరాగం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ సామాజిక వర్గాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# వైయస్ షర్మిల, విజయమ్మను మను కలిసిన బట్టి





**హైదరాబాద్ ఫిబ్రవరి 28. (అఖండభూమి న్యూస్):** మార్చి 5న హైదరాబాదులో జరగనున్న తన కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహ వేడుకలకు హాజరై, వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సతీమణి విజయమ్మను తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లు భట్టి విక్రమార్క శనివారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి, వివాహ ఆహ్వాన పత్రికలను అందజేశారు....

# నూతన తహసిల్దార్ను సన్మానించిన సర్పంచ్



**భువనగిరి ఫిబ్రవరి 28. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి నూతన తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన సి జగన్మోహన్ ప్రసాద్ ను భువనగిరి మండలంలోని బిఎన్ తిమ్మాపురం గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకటరెడ్డి గ్రామ ప్రజలతో కలిసి, శనివారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.....

# నారాయణ విద్యాసంస్థలు హయత్ నగర్ బ్రాంచ్ లో సైన్స్ ఎక్స్పో...!



**ప్రతినిధి కురుపాటి గణేష్ హయత్ నగర్ ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** హయత్ నగర్ నారాయణ పాఠశాలలో సైన్స్ ఎక్స్పో కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చాలామంది విద్యార్థులు తమ ప్రతిభను వివిధ రంగాలలో అనగా:- చంద్రయాన్ మోడల్ చాలామందిని ఆకట్టుకుంది. అదేవిధంగా రక్త పరీక్షలు, ఆధునిక వ్యవసాయం, ఆధునిక టెక్నాలజీతో ఫైర్ ఆర్పడము ,భూకంపం నుంచి ఎలా కాపాడుకోవాలో తెలియజేస్తూ ఇంకా చాలా నమూనాలతో పిల్లలు అందరిని ఆశ్చర్యపరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హయత్ నగర్ సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణ ,లక్ష్మీనారాయణలు పాల్గొని విద్యార్థుల ప్రతిభను చూసి మెచ్చుకున్నారు రాబోయే తరానికి బావి భారత పౌరులుగా మీరు మన భారతదేశానికి సేవలు అందించాలని వారికి సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని ప్రతిభను కనపర్చాలని సూచించారు,నారాయణ స్కూల్ విద్యాసంస్థలు పిల్లలకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి వారిని ప్రతిభను గుర్తిస్తున్నందుకు విద్య సంస్థల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో జిఎం గోపాల్ రెడ్డి ఏజీఎం రవీంద్రబాబు ప్రిన్సిపల్స్ లావణ్య మానస డీన్ శ్రీనివాస్ మంజుల తదితరులు పాల్గొన్నారు..

# జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

– జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (మార్చి 1వ తేది నుండి 31 వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# కల్తీ అల్లం, వెల్లుల్లి గుట్టురట్టు....



**హైదరాబాద్ ఫిబ్రవరి 28. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులో కల్తీ అల్లం, వెల్లుల్లి ముఠా గుట్టురట్టును కమిషనర్ టాస్కోర్స్ (ఖైరతాబాద్ జోన్) చేసింది. ఎమ్మెస్ ముక్త, రైల్వే గేట్ సమీపంలో బయటపడ్డ అక్రమ తయారీ కేంద్రం. 21 ఏళ్ల జసాని ఇలియాన్ అరెస్ట్. జై జై ఫుడ్స్ పేరుతో కల్తి ఫేస్ టు తయారుచేసి, విక్రయాలు చేసినట్లు నిర్ధారణ. జేజే ఫుడ్స్ పేరుతో కల్తీ వేస్తూ తయారుచేసి, దీక్షగా విక్రయాలు చేస్తున్నట్లు అధికారుల వెల్లడి. గడువు ముగిసిన ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సుతో వ్యాపారం. హోటల్లు, కిరాణా షాపులకు సరఫరా. నాలుగు వేల కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్టును అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం....

# ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు...!





**చండూరు మండలం ఫిబ్రవరి 28 (అఖండ భూమి న్యూస్):** జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మర్యానికి ఏడైనా పాఠశాలల స్థానిక మరియానికేతన్ పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా సిస్టర్ కల్పన గారు మాట్లాడుతూ సైన్స్ పట్ల విద్యార్థులందరూ అవగాహన కలిగి ఉండాలని సైన్స్ పై ఆసక్తిని కనపరచాలని మన నిజజీవితంలో జరిగే మూఢ నమ్మకాలను కాకుండా దాని వెనుకాల ఉండే సైన్స్ ను అర్థం చేసుకోవాలని వివరించడం జరిగింది,ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సిస్టర్ పద్మ లత గారు మరియు ప్రిన్సిపల్ సిస్టర్ కల్పన గారు సిస్టర్ ట్రీసా,సిస్టర్ సింధు, సైన్స్ ఉపాధ్యాయులు సిద్ది నాగరాజు మరియు సైదమ్మ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొని విజయవంతం చేయడం జరిగింది..

# సిద్ధిపేట రోడ్డు ప్రమాదంలో బెల్లంపల్లి సింగరేణి గని కార్మికుడు మృతి





**బెల్లంపల్లి ఫిబ్రవరి 28(అఖండ భూమి న్యూస్):** బెల్లంపల్లి 28వ వార్డ్ కు చెందిన సింగరేణి గని కార్మికుడు ఎం.డీ.రఫీ(48) సిద్ధిపేట సమీపంపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు.వివరాల్లోకి వెళితే హైదరాబాదులో చదువుకుంటున్న మృతుడి కుమారుడికి పేరెంట్స్ సమావేశం ఉండగా సమావేశం కోసం మృతుడు రఫీ తన భార్యతో కలిసి హైదరాబాద్ వెళ్ళాడు.సమావేశం ముగించుకొని బెల్లంపల్లికీ తిరిగి వస్తుండగా సిద్ధిపేట సమీపనికి రాగానే ట్రాలీ అతివేగంగా వచ్చి రఫీ ప్రయాణిస్తున్న కారును ఢీకొనడంతో రఫీ కారులు ఇరుక్కుని అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడి భార్యకు గాయాలుకగా ఆమెను అస్పత్రిలో చేర్పించారు.మృతుడు రఫీకి భార్య,ఇద్దరు కుమారులు ఒక్క కుమార్తె ఉన్నారు...